సాక్షి 24|7
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
శనివారం | 19-8-2017

పనులు చేయకుండానే రూ.కోట్లు స్వాహా

అక్రమార్కులకు 'ఉపాధి'

సీతారామపురంలో అంతులేని అవినీతి



పూత పూసి.. నిధులు మేశారు

సీతారామపురం మండలం దేవమ్మచెరువు గ్రామంలోని దాదిళ్లబోడు వంక వద్ద 2009-10 ఆర్థిక సంవత్సరంలో పెర్కొలేషన్ ట్యాంక్ (పీటీ) పేరిట ఉపాధి హామీ పథకం కింద నిర్మించిన కుంట ఇది. దీనికి అప్పట్లో రూ.2.40 లక్షలు వెచ్చించారు. ఇందులో సామగ్రి ఖర్చు (మెటీరియల్ కాంపొనెంట్) కింద రూ.1.20 లక్షలు డ్రా చేశారు. దీనినే ఇప్పుడు చెక్‌డ్యామ్ నిర్మించినట్టు చూపించి నిధులు బొక్కేశారు. 2016-17 ఆర్థిక సంవత్సరంలో దీని నిర్మాణానికి ప్రతిపాదించి, రూ.7.44 లక్షలు ఖర్చవుతుందని అంచనా వేశారు. ఆ మేరకు నిధులు మంజూరు కాగా.. పాత కుంటకు సిమెంట్ పూతవేసి రూ.6.81 లక్షలను స్వాహా చేశారు. ఉపాధి హామీ పనుల్లో వర్క్ ఐడీ నంబర్ 91240104006170183 కింద కొత్త చెక్ డ్యామ్ నిర్మించినట్టు రికార్డు చేసి సామగ్రి ఖర్చు కింద రూ.2.40 లక్షలు డ్రా చేశారు.



సీతారామపురం మండలం మారంరెడ్డిపల్లి గ్రామంలోని పిచ్చాయికుంట వంకకు వెళ్లే ఈ రహదారిని 2015లో జిల్లా పరిషత్ మంజూరు చేసిన రూ.5 లక్షల వ్యయంతో నిర్మించారు. ఇదే రోడ్డుకు 2016-17 ఆర్థిక సంవత్సరంలో వర్క్ ఐడీ నంబర్ 0912401040061 70132 పేరిట రూ.4.48 లక్షలు ఉపాధి హామీ పథకం మంజూరయ్యాయి. పాత రోడ్డునే కొత్తగా నిర్మించినట్టు చూపించి మొత్తం నిధులు దోచుకున్నారు. ఇందులో కేవలం మెటీరియల్ కాంపొనెంట్ కింద రూ.2.50 లక్షలు కాజేశారు. ఇవి కొన్ని ఉదాహరణలు మాత్రమే. దేవమ్మ చెరువులో వాటర్ షెడ్ పథకంలో చేపట్టిన ఆరు పనులను ఉపాధి హామీ పథకంలోనూ చూపించి సుమారు రూ.20 లక్షలు కాజేశారు. పనులు చేయకుండానే రూ.కోట్లను దిగమింగారు. ఇందులో రాజకీయ నేతలతోపాటు అధికారులూ ఉన్నారు.

2 లో

ఏపీఐఐసీకి ఎదురుదెబ్బ



రైతుల నుంచి సేకరించిన భూముల్లో ఏర్పాటు చేసిన ఏపీఐఐసీ బోర్డు

- భూముల్ని రైతుల అధీనంలోనే ఉంచాలంటూ స్టే ఇచ్చిన హైకోర్టు
- అక్కడే 300 ఎకరాలు కేటాయించాలని ప్రభుత్వానికి ఏపీఐఐసీ ప్రతిపాదన

సాక్షి ప్రతినిధి, నెల్లూరు :

జిల్లాలోని కొడవలూరు మండలం బొడ్డువారిపాళెం రెవెన్యూ పరిధిలోని చంద్రశేఖరపురంలో ఏపీ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (ఏపీఐఐసీ) సేకరించిన భూములను రైతుల అధీనంలోనే ఉంచాలని ఆదేశిస్తూ హైకోర్టు శుక్రవారం స్టే జారీ చేసింది. మార్కెట్ విలువలో 10 శాతం సొమ్మును మాత్రమే రైతులకు చెల్లించి భూముల్ని సొంతం చేసుకోవడానికి ఏపీఐఐసీ సాగించిన ప్రయత్నాలను హైకోర్టు

- మిగతా 6లో..



సర్వభూపాల వాహన సేవలో వెంకయ్యస్వామి

వెంకయ్యస్వామి ఆరాధనోత్సవాలు ప్రారంభం

9 లో

పూత పూసి.. నిధులు మేశారు

ఉదయగిరి : కార్మిక వలసల నివారణకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉపాధి హామీ పథకాన్ని తెలుగుదేశం పార్టీ నేతలు చెరబట్టారు. పనులు చేయకుండా.. కోట్లాది రూపాయలను దిగమింగారు. అధికారులు, ఉపాధి హామీ పథకం సిబ్బందిని తమ చెప్పుచేతల్లో పెట్టుకుని నిధుల దోపిడీకి తెగబడ్డారు. ఉదయగిరి మండలంలో ఉపాధి హామీ పథకం కింద 2016 మార్చి నుంచి 2017 జూన్ వరకు జిల్లాలోనే అత్యధికంగా రూ.16.67 కోట్ల విలువైన 4,991 పనులు చేశారు. వీటిలో పంట కాలువలు, మరుగుదొడ్లు, నీటికుంటలు, చెక్‌డ్యామ్‌లు, గ్రావెల్ రోడ్లు, ఫార్మ్‌పాండ్స్, భూమి అభివృద్ధి, ఉద్యాన పనులు, కొత్త చెక్‌డ్యామ్, అవెన్యూ ప్లాంటేషన్, బావుల్లో పూడికతీత, పాత చెక్‌డ్యామ్‌ల మరమ్మతులు, నాడెప్ వంటి 25 రకాల పనులున్నాయి. వీటిలో కొత్త చెక్‌డ్యామ్‌ల నిర్మాణం, పాత చెక్‌డ్యామ్‌ల మరమ్మతులకు సంబంధించి 131 పనులు ఉండగా.. దాదాపు 70 శాతం పనులు చేయకుండానే నిధులు కాజేశారు. బావుల్లో పూడికతీత పనుల్లోనూ అవినీతి చోటుచేసుకుంది. మరుగుదొడ్ల నిర్మాణంలో అంతులేని అవినీతి పారింది. నాడెప్ పనుల్లో నాణ్యత పూర్తిగా కరువైంది. గ్రావెల్ రోడ్లు వేయకుండానే నిధులు దిగమింగారు. అవెన్యూ ప్లాంటేషన్‌లో అవినీతి కట్టలు తెంచుకుంది. ఇలా ప్రతి పనిలోనూ అవినీతి సాగింది. మొత్తం నిధుల్లో రూ.7.013 కోట్లు మెటీరియల్ కాంపొనెంట్ కాగా.. ఇందులో రూ.4.50 కోట్లకు పైగా అవినీతి జరిగింది. మరోవైపు కూలీలచేత చేయించాల్సిన పనులను యంత్రాలతో చేయించి రూ.కోట్లు దిగమింగారు. ఉపాధి కూలీల చేత రూ.9.75 కోట్ల విలువైన పనులు చేసినట్టు రికార్డుల్లో నమోదుకాగా, రూ.కోటి విలువైన పనులు కూడా వారితో చేయించలేదు. యంత్రాలతో చేయించి.. బినామీ మస్తర్లు వేసి కూలీలకు కొంత ముట్టజెప్పి మిగతా సొమ్మును బొక్కేశారు.

చోద్యం చూసిన అధికారులు

మండలంలో 15 నెలలపాటు సాగిన ఉపాధి హామీ పనుల్లో పెద్దఎత్తున అవినీతి చోటుచేసుకున్నా అధికారులు కిమ్మనకపోవడం అనుమానాలకు తావిస్తోంది. క్షేత్ర సహాయకులు, టీఏలు, ఈసీలు, ఏపీఓ, ఎంపీడీఓలు కమీషన్లకు కక్కుర్తిపడి పనులు జరగకుండానే జరిగినట్టుగా రికార్డుల్లో నమోదు చేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారు. ఈ కాలంలో పనిచేసిన ఎంపీడీవోలు టి.గోపీనాథ్, కిరణ్‌కుమార్ మెటీరియల్ సామగ్రి పనుల్లో అవినీతి వేళ్లానుకున్నా క్షేత్రపరిశీలన చేయకుండానే ఎఫ్‌టీఓల్ని రూపొందించారు. దీంతో కోట్లాది రూపాయల మెటీరియల్ కాంపొనెంట్ సొమ్ము నేతల జేబుల్లోకి వెళ్లిపోయింది. పొరుగు మండలాల వ్యక్తుల బ్యాంక్ ఖాతాల్లోనూ రూ.లక్షలు జమ అయ్యాయి.



సీతారామపురం మండలంలో కుంట తవ్వుతున్న పొక్లెయిన్

విస్తుగొలిపిన నిజాలు

సీతారామపురం పంచాయతీలో చేపట్టిన ఉపాధి పనుల్లో భారీ అవినీతి వెలుగు చూసింది. ఇక్కడ కేవలం సామగ్రి పనుల కింద రూ.2 కోట్లకు పైగా నిధులు దుర్వినియోగం అయినట్టు తెలుస్తోంది. క్షేత్ర పరిశీలనకు వెళ్లిన సోషల్ ఆడిట్ బృందం ఇక్కడ సాగిన అవినీతిని చూసి బిత్తరపోయింది. పాత చెక్ డ్యామ్‌లకు సిమెంట్ పూతపూసి.. కొత్తగా నిర్మించినట్టు చూపించి నిధులు బొక్కేశారు. ఉపాధి హామీ పథకంలో గరిష్టంగా 15 మీటర్ల వరకు నిర్మించే చెక్‌డ్యామ్‌కు మాత్రమే ఎస్టిమేషన్ జనరేట్ అయ్యే అవకాశం ఉండగా, ఇక్కడ 30 మీటర్ల మేర కూడా చెక్‌డ్యామ్‌లు నిర్మించినట్టు నమోదు చేశారు. గతంలో నిర్మించిన వాటినే కొత్తగా నిర్మించినట్టు చూపించి బిల్లులు డ్రా చేశారు. చిన్నాగంపల్లి, దేవమ్మచెరువు, మారంరెడ్డిపల్లి, బాలాయపల్లి, బసినేనిపల్లి, అయ్యవారిపల్లి తదితర పంచాయతీల్లో భారీ ఎత్తున అవినీతి చోటుచేసుకున్నట్టు తేలింది. సోషల్ ఆడిట్ బృందాల ప్రాథమిక అంచనా ప్రకారం మండలంలో సుమారు రూ.7 కోట్లకు పైగా అవినీతి జరిగినట్టు సామాజిక తనిఖీలో వెల్లడైంది.

నిధులు తినేశారు



మా పంచాయతీలో రూ.50 లక్షల విలువైన పనులు జరిగాయి. వీటిలో సామగ్రి పనులు చేయకుండానే రూ.12 లక్షలకు పైగా తినేశారు. కూలీల చేత చేయించాల్సిన పనులను యంత్రాలతో చేయించి బినామీ మస్తర్ల ద్వారా సొమ్ములు కొల్లగొట్టారు. ఈ అవినీతిని ప్రశ్నిస్తే అధికారం చేతిలో ఉందన్న అహంకారంతో లెక్క చేయలేదు. ఈ విషయాల్ని పైఅధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందించలేదు.

– ఎన్.బ్రహ్మయ్య, దేవమ్మచెరువు

యంత్రాలతోనే పనులు



ఉపాధి హామీ పనులను యంత్రాలతో చేయించారు. కూలీల పేరుమీదే మస్తర్లు వేసి వారానికి రూ.300 చొప్పున ఇచ్చి మిగతా డబ్బంతా నాయకులు తిన్నారు. ఇదేమని అడిగితే కక్ష సాధింపు, వేధింపు చర్యలకు దిగుతుండటంతో నిస్సహాయ స్థితిలో ఉన్నాం. నిష్పక్షపాతంగా విచారణ జరిపితే అవినీతి బట్టబయలవుతుంది.

– ఎస్‌కే హుస్సేన్, బసినేనిపల్లి

భర్తే కాలయముడు

- భార్యను రోకలితో కొట్టి దారుణ హత్య
- అడ్డుపడిన తల్లి, మరో ఇద్దరు మహిళలపైనా దాడి



మృతదేహం వద్ద రోదిస్తున్న బంధువులు (ఇన్‌సెట్‌లో) భర్త రోకలితో దాడి చేయడంతో మృతి చెందిన రమణమ్మ



పాళెపు శేఖర్

కోనేటిరాజుపాళెం (నాయుడుపేట టౌన్): అనుమానం పెనుభూతంగా మారడంతో భార్య పాలిట కట్టుకున్న భర్తే కాలయముడయ్యాడు. రోకలితో కొట్టి దారుణంగా హత్య చేశాడు. ఈ విషాధ ఘటన కోనేటిరాజుపాళెం దళిత వాడలో గురువారం చోటు చేసుకుంది. మృతురాలి బంధువుల కథనం మేరకు.. కోట మండలం శ్యాంసుందర పురానికి చెందిన రమణమ్మ అలియాస్ లక్ష్మి(20)కు సమీప బంధువైన నాయుడుపేట మండలం కోనేటిరాజుపాళెం అరుంధతీయవాడకు చెందిన పాళెపు శేఖర్‌తో మూడేళ్ల క్రితం వివాహం జరిగింది. శేఖర్ గ్రామ సమీపంలోని గ్రీన్‌టెక్ పరిశ్రమలో రోజువారీ కూలీగా పనిచేస్తున్నాడు. భార్య రమణమ్మ అక్కడే ఉన్న అట్టల పరిశ్రమలో పనిచేస్తోంది. ఇటీవల పెళ్లి జరిగి మూడేళ్లు కావస్తున్న పిల్లలు పుట్టలేదని తరచూ శేఖర్ మద్యం సేవించి భార్యను అనుమానిస్తూ వేధించడం మొదలు పెట్టాడు. దీనికి తోడు రమణమ్మపై స్థానికులు కొందరు లేనిపోనివి కల్పించి చెప్పడంతో అనుమానం మరింతగా బలపడింది. గురువారం సాయంత్రం కాలనీవాసులు ఎక్కువ మంది సమీపంలోని అమ్మవారి ఆలయంలో జరుగుతున్న కొలుపు ఉత్సవాలకు వెళ్లారు. ఈ సమయంలో శేఖర్ అతిగా మద్యం సేవించి ఇంట్లో ఉన్న భార్య రమణమ్మ వద్దకు వెళ్లి ఘర్షణ పడ్డాడు. గమనించిన ఇంట్లో ఉన్న దివ్యాంగురాలైన శేఖర్ తల్లి రమణమ్మ, సమీపంలో నివాసం ఉంటున్న జీవిత, విజయమ్మ భార్యపై దాడి చేస్తున్న శేఖర్‌ను అడ్డుకునేందుకు ప్రయత్నించారు. వారిపైన శేఖర్ దాడి చేయడంతో భయాందోళనలకు గురై గ్రామంలోకి పరుగులు తీశారు. గ్రామస్తులను వెంటబెట్టుకుని వచ్చేసరికే రోకలితో తలపై కిరాతకంగా కొట్టడంతో రమణమ్మ కుప్పకూలిపోయి మృత్యువాత పడింది. దీంతో స్థానికులు శేఖర్‌ను పట్టుకుని పోలీసులకు అప్పగించారు. ఎస్సై రవినాయక్ హత్యకు దారితీసిన పరిస్థితులను అడిగి తెలుసుకుని కేసు నమోదు చేశారు. రమణమ్మ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్త నాయుడుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

పరారైన రిమాండ్ ఖైదీ పట్టివేత



రిమాండ్ ఖైదీ శ్రీనివాసులు

ముత్తుకూరు: మద్యం మత్తులో భార్య, కూతురిపై కత్తితో దాడి చేసిన కేసులో రిమాండ్‌లో ఉంటూ జైలు నుంచి పరారైన ఓ ఖైదీని ముత్తుకూరు పోలీసులు ఎట్టకేలకు శుక్రవారం పట్టుకున్నారు. వివరాలు..మండలంలోని పిడతాపోలూరు దళిత వాడకు చెందిన కంటేపల్లి శ్రీనివాసులు జూలై 26న మద్యంమత్తులో విచక్షణ మరిచిపోయి కత్తితో భార్య నాగరాజమ్మ, కూతురు త్రిషపై దాడి చేశాడు. దీంతో చుట్టుపక్కల వారు పట్టుకుని చెట్టుకు కట్టేసి ముత్తుకూరు పోలీసులకు అప్పగించారు. ఈ కేసులో న్యాయస్థానం నిందితుడికి రిమాండు విధించింది. అప్పట్నుంచి నెల్లూరులో జైలులో ఉంటున్న శ్రీనివాసులు గురువారం కడుపునొప్పిగా ఉందనడంతో పోలీసులు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ క్రమంలో పోలీసుల కళ్లు కప్పి ఆస్పత్రి నుంచి పరారయ్యాడు. దీంతో పోలీసు వర్గాల్లో ఆందోళన మొదలైంది. ఖైదీ కోసం నలువైపులా గాలింపు చేపట్టారు. పరారైన ఖైదీ పిడతాపోలూరు దళిత వాడకు చేరాడన్న పక్కా సమాచారంతో రహస్యంగా మాటు వేశారు. భార్య ఇంట్లో తలదాచుకున్న శ్రీనివాసులును ముత్తుకూరు పోలీసులు పట్టుకున్నారు. నెల్లూరు 5వ టౌన్ పోలీసుస్టేషన్‌కు తరలించారు. పరారైన ఖైదీ 24 గంటలకే పట్టుబడడంతో పోలీసులు ఊపిరిపీల్చుకున్నారు.

పిచ్చికుక్క దాడిలో పది మందికి గాయాలు

ఉదయగిరి: పిచ్చికుక్క దాడిలో పది మంది తీవ్రంగా గాయపడిన ఘటన ఉదయగిరిలో గురువారం రాత్రి చోటు చేసుకుంది. వివరాలు.. గొల్లపాళెంలోని ముగ్గురు వ్యక్తులపై పిచ్చికుక్క దాడి చేసి గాయపరిచింది. అనంతరం దిలార్ బావి వీధిలో ఖాసింబీని కరిచింది. అనంతరం ప్రభుత్వ వైద్యశాలకు వచ్చిన చింతల చంద్రకళ,కూతురిపైన దాడిచేసి గాయపరిచింది. వారు గట్టిగా కేకలు వేయడంతో ఆటోడ్రైవరు చెన్నారాయుడు తరిమేందుకు వెళ్లగా అతన్ని గాయపరిచింది. వీరితో పాటు పట్టణానికి చెందిన మరో ముగ్గురిపైనా దాడి చేసి గాయపరిచింది. స్థానికులు పిచ్చికుక్కను వెంటాడి ఎట్టకేలకు చంపేశారు.

పట్టుబడిన నకిలీ పోలీసు



నకిలీ పోలీసు

కలువాయి: పోలీస్ యూనిఫామ్ వేసుకుని వాహనాలను ఆపి మామూళ్లు వసూలు చేస్తున్న నకిలీ పోలీసును కలువాయి పోలీసులు శుక్రవారం అదుపులోకి తీసుకున్నారు. మండలంలోని రాజుపాళెం సమీపంలో పొదలకూరు–సోమశిల రోడ్డుపై ఓ వ్యక్తి పోలీసునని చెబుతూ వాహనాలను ఆపి వసూళ్లకు పాల్పడుతుండగా కొందరు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సదరు యువకుడిని అదుపులోకి తీసుకున్నారు. విచారణ నిమిత్తం పొదలకూరు సర్కిల్ కార్యాలయానికి తరలించారు. పోలీసుల విచారణలో సదరు యువకుడు తనపేరును కడప జిల్లా బద్దెవోలుకు చెందిన రామాంజనేయులుగా వెల్లడించినట్లు తెలిసింది.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడి మృతి



కొడవలూరు: రోడ్డు ప్రమాదంలో గాయపడిన నెల్లూరుకు చెందిన తెనాలి మనోజ్‌కుమార్(23) నెల్లూరులోని ఓ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. ఈ నెల 8న రాత్రి మనోజ్‌కుమార్ తన బావతో కలిసి కారులో గౌరవరం వెళ్లి తిరిగి వస్తుండగా, టపాతోపు వద్ద కారు అదుపు తప్పి పొలాల్లోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో మనోజ్ తీవ్రంగా గాయపడగా 108 వాహనంలో నెల్లూరులో ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. అప్పట్నుంచి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మనోజ్ శుక్రవారం పరిస్థితి విషమించడంతో మృతి చెందాడు. అవివాహితుడైన మనోజ్‌కుమార్ ఏరోనాటికల్ ఇంజనీరింగ్ పూర్తి చేసి జర్మనీకి వెళ్లేందుకు ప్రయత్నాలు చేస్తున్నాడు. ఈ క్రమంలోనే ప్రమాదానికి గురై మృతి చెందడంతో కుటుంబ సభ్యులు శోక సంద్రంలో మునిగిపోయారు. ఎస్సై అంజిరెడ్డి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పురుగుల మందు తాగి వృద్ధుడి ఆత్మహత్య



ఆదిరెడ్డి మృతదేహం

ఆత్మకూరురూరల్: మండల పరిధిలో బొగ్గేరు పొదల్లో పురుగుల మందు తాగి వృద్ధుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఆలస్యంగా శుక్రవారం వెలుగులోకి వచ్చింది. వివరాలు..మర్రిపాడు మండలం సన్నువారిపల్లికి చెందిన దద్దుగుంట ఆదిరెడ్డి (70) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఆధ్యాత్మిక చింతనతో ఆలయాలు, ఆశ్రమాల్లో గడుపుతూ నెలకోసారి ఇంటికి వస్తుండేవాడు. ఈ నేపథ్యంలో బొగ్గేరులోని పొదల్లో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. శుక్రవారం పశువుల కాపరులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఆత్మకూరు ఎస్సై ఖాజీబాబు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడి వద్దనున్న సంచిలోని ఆధారాలతో బంధువులకు సమాచారం అందించి పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆస్పత్రికి తరలించారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

సూదిమందు వికటించి వృద్ధురాలికి అస్వస్థత

కలువాయి: సూది మందు వికటించడంతో జ్వరంతో బాధపడుతున్న వృద్ధురాలు తీవ్ర అస్వస్థతకు గురైన ఘటన కేశమనేనిపల్లిలో శుక్రవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన దాసరి చెంచమ్మ జ్వరంతో బాధపడుతుండగా, స్థానికంగా వైద్యం చేసే ఓ యువకుడి వద్ద సూదిమందు వేయించారు. సూదిమందు వికటించడంతో కాళ్లపై బొబ్బలు, వాపు, ఎర్రమచ్చలు, తీవ్రమైన నొప్పులతో ఆమె నడవలేని స్థితికి వచ్చింది. దీంతో కుటుంబ సభ్యులు కలువాయి పీహెచ్‌సీకి తీసుకువచ్చారు. వైద్యులు ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం 108 వాహనంలో ఆత్మకూరుకు తరలించారు.

అదుపు తప్పి కారు బోల్తా -ఇద్దరు మృతి



బోల్తా పడిన కారు



మృతులు వేణుగోపాల్‌రెడ్డి, దాసరి బాబి

నలుగురికి తీవ్ర గాయాలు

మర్రిపాడు: కారు అదుపుతప్పి బోల్తా పడడంతో ఇద్దరు మృతి చెందగా, నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన మండలంలోని కదిరినాయుడుపల్లి సమీపంలో ముంబై రోడ్డుపై శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు..బుచ్చిరెడ్డిపాళెం మండలం పెనుబల్లి, బుచ్చిరెడ్డిపాళేనికు చెందిన ఆరుగురు కారులో కడపకు బయలుదేరారు. ఈ క్రమంలో కదిరినాయుడుపల్లి సమీపంలో రోడ్డు పనులు జరుగుతున్న ప్రాంతంలో గుంతను తప్పించబోయి కారు అదుపు తప్పి రోడ్డు మార్జిన్‌లో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో కారులోని బుచ్చిరెడ్డిపాళేనికి చెందిన వేణుగోపాల్‌రెడ్డి (38), పెనుబల్లికి చెందిన దాసరి బాబి (40) అక్కడిక్కడే మృతి చెందారు. పెనుబల్లి గ్రామానికి చెందిన కొండా నిఖిలేష్, కొండా వంశీకుమార్, బత్తల మస్తాన్‌బాబు, సత్యనారాయణ తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను 108 వాహన సిబ్బంది ఆత్మకూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మర్రిపాడు ఎస్సై అబ్దుల్ రజాక్ ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

పట్టపగలే ఇంట్లో చోరీ

3 సవర్ల బంగారం,
రూ.3వేల నగదు అపహరణ



దొంగలు పగులగొట్టిన బీరువా

కోవూరు: పట్టపగలు ఇంట్లో దొంగలు చోరీకి పాల్పడిన ఘటన కోవూరులోని ప్రమీల నగర్‌లో శుక్రవారం చోటు చేసుకుంది. వివరాలు.. ప్రమీలనగర్‌లో నివాసం ఉంటున్న రంగారెడ్డి సమీపంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. భార్య అంగన్‌వాడీ కార్యకర్తగా పనిచేస్తోంది. మధ్యాహ్నం సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి తలుపు తీసేందుకు ప్రయత్నించారు. తెరుచుకోకపోవడంతో కిటికీని కమ్ములను వంచి లోపలికి ప్రవేశించారు. బీరువాను గడ్డపారతో పగులగొట్టి అందులోని రూ.3వేలు నగదుతో పాటు మూడు సవర్ల బంగారు వస్తువులు అపహరించుకు వెళ్లారు. సాయంత్రం ఇంటికి చేరుకున్న రంగారెడ్డి చోరీ జరిగిన విషయాన్ని గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై వెంకట్రావు చోరీ జరిగిన తీరును పరిశీలించారు.

17 ఆటోలు సీజ్

దొరవారిసత్రం: మండల పరిధిలోని జాతీయ రహదారిపై స్పెషల్ స్క్వాడ్ అధికారులు శుక్రవారం వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ తనిఖీల్లో రికార్డులు సక్రమంగా లేకుండా, పరిమితికి మించి ప్రయాణికులతో తిరుగుతున్న 17 ఆటోలను పట్టుకున్నారు. ఆటోలను సీజ్ చేసి పోలీసులకు అప్పగించారు. స్పెషల్ స్క్వాడ్ అధికారి రామకృష్ణయ్య పాల్గొన్నారు.

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు | శనివారం | ఆగస్టు | 19 | 2017 సాక్షి

భవిష్యం

మేషం: కొత్త విషయాలు తెలుసుకుంటారు. ప్రతిభ వెలుగులోకి వస్తుంది. ఉద్యోగలాభం. కార్యసిద్ధి. ఇంటాబయటా అనుకూలం. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు నూతనోత్సాహం.

వృషభం: కొన్ని కార్యక్రమాలను వాయిదా వేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబ సమస్యలు. అనారోగ్యం. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో కొద్దిపాటి గందరగోళం.

మిథునం: చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. కార్యసిద్ధి. పలుకుబడి కలిగిన వారితో పరిచయాలు. వ్యాపారాలు మరింత పుంజుకుంటాయి. ఉద్యోగులకు హోదాలు.

కర్కాటకం: పనుల్లో జాప్యం. ఆర్థిక లావాదేవీలలో నిరుత్సాహం. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. బంధువులతో మాటపట్టింపులు. వ్యాపార, ఉద్యోగాలలో ఒడిదుడుకులు.

సింహం: కొత్త వ్యక్తుల పరిచయం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. కుటుంబంలో శుభకార్యాలు. ఆకస్మిక ధనలాభం. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు పదోన్నతి సూచనలు.

కన్య: ఉద్యోగ ప్రయత్నాలు అనుకూలిస్తాయి. ఆలయాలు సందర్శిస్తారు. సంఘంలో ఆదరణ. వ్యవహారాలలో పురోగతి. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూల పరిస్థితి.

తుల: ఆదాయానికి మించిన ఖర్చులు. బంధువులతో విభేదాలు. శ్రమాధిక్యం. పనుల్లో అవాంతరాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి.

వృశ్చికం: ప్రయాణాలు రద్దు. ఆర్థిక ఇబ్బందులు. అనారోగ్యం. కుటుంబసమస్యలు. ఇంటాబయటా ఒత్తిడులు. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరుత్సాహం.

ధనుస్సు: నూతన పరిచయాలు. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. బాకీలు వసూలవుతాయి. దైవదర్శనాలు. విందు వినోదాలు. వ్యాపార, ఉద్యోగాలలో గందరగోళం తొలగుతుంది.

మకరం: సోదరులు,సోదరీలతో సఖ్యత. విందువినోదాలు. యత్నకార్యసిద్ధి. చిన్ననాటి మిత్రుల కలయిక. కార్యసిద్ధి. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

కుంభం: పనుల్లో ఆటంకాలు. రాబడికి మించి ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. ఆలయాలు సందర్శిస్తారు. బంధువుల నుంచి ఒత్తిడులు. వ్యాపార, ఉద్యోగాలు మందగిస్తాయి.

మీనం: ఎంతగా కష్టపడ్డా ఆశించిన ఫలితం కనిపించదు. ఆస్తి వివాదాలు. ఆర్థిక లావాదేవీల్లో ఒడిదుడుకులు. సోదరులతో విభేదాలు. వ్యాపార, ఉద్యోగాలలో సమస్యలు.

– సింహంభట్ల సుబ్బారావు

ఎస్‌ఎస్‌ఏ పీఓగా విశ్వనాథ్ బాధ్యతల స్వీకరణ

నెల్లూరు (టౌన్) : సర్వశిక్ష అభియాన్ ప్రాజెక్ట్ అధికారిగా విడవలూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సీనియర్ అధ్యాపకుడిగా పనిచేస్తున్న ఈ విశ్వనాథ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఇన్‌చార్జి పీఓగా విధులు నిర్వహిస్తున్న ఎంవీ రమణ నుంచి బాధ్యతలు అందుకున్నారు. రమణ తెలుగుగంగ స్పెషల్ కలెక్టర్‌గా విధులు నిర్వహించనున్నారు.



బాధ్యతలు స్వీకరిస్తున్న విశ్వనాథ్

20న అక్షరాస్యత పరీక్ష

నెల్లూరు (టౌన్): జిల్లాలో ఈ నెల 20న సాక్షరభారత్ అక్షరాస్యత పరీక్ష నిర్వహించనున్నట్లు వయోజన విద్య ఉప సంచాలకులు వీసీ నారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఏడాది మార్చిలో జరిగిన 14వ విడత ఎన్‌ఐఓఎస్ పరీక్షకు హాజరుకాని వారు, సీ గ్రేడ్ వచ్చిన అభ్యాసకులకు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్ష జరుగుతుందని వివరించారు. జిల్లాలో మొత్తం 22,122 మంది పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. ఎంపీడీఓలు పరీక్షలను పర్యవేక్షించి విజయవంతం చేయాలని కోరారు.

న్యాయ పరిపాలనలో ఉచిత శిక్షణ

నెల్లూరు రూరల్ : 2017–18 విద్యా సంవత్సరానికి సంబంధించి న్యాయపరిపాలనలో అందించే మూడేళ్ల ఉచిత శిక్షణకు షెడ్యూల్డ్ కులాలకు(ఎస్సీ) చెందిన న్యాయ శాస్త్ర పట్టభద్రుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ మధుసూదన్‌రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నెల్లూరులోని కొండాయపాళెం గేటు సెంటర్‌లోని కార్యాలయంలో ఈ నెల 19 నుంచి 31వ తేదీ వరకు దరఖాస్తులను అందజేయనున్నట్లు తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు సెప్టెంబర్ 1వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.
ప్రభుత్వ గుర్తింపు పొందిన వర్సిటీ నుంచి న్యాయశాస్త్రంలో డిగ్రీ, పీజీ పట్టాలు, ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలు, బార్‌కౌన్సిల్ సభ్యత్వం, బ్యాంకు ఖాతా జెరాక్స్ కాప, పాస్‌ఫొటోలు దరఖాస్తుకు జత చేయాలని సూచించారు. దరఖాస్తులో మెయిల్ అడ్రస్సు ఖచ్చితంగా పొందుపరచాలని తెలిపారు. పూర్తి చేసిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా తమ కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

21 నుంచి ఉపాధ్యాయులకు వీడియో కాన్ఫరెన్స్

నెల్లూరు (టౌన్): ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు ఈనెల 21 నుంచి 23 వరకు అభ్యసన సామర్థ్య ఫలితాలకు సంబంధించిన వీడియో కాన్ఫరెన్స్‌ను నిర్వహించనున్నట్లు సర్వశిక్ష అభియాన్ ప్రాజెక్టు అధికారి విశ్వనాథ్ శుక్రవారం తెలిపారు. తెలుగు, గణితం, పరిసరాల విజ్ఞానంపై 21న ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు 50 శాతం, 22న మిగిలిన 50 శాతం ఉపాధ్యాయులకు వీడియో కాన్ఫరెన్స్ ఉంటుందన్నారు. అలాగే 23న ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు తెలుగు, గణితం, భౌతికశాస్త్రం, జీవశాస్త్రం, సాంఘికశాస్త్రం ఉపాధ్యాయులకు జరుగుతుందని చెప్పారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో అక్టోబర్‌లో జరిగే నేషనల్ అచీవ్‌మెంట్ సర్వేపై అవగాహన కల్పిస్తారన్నారు. పాఠశాలల హెచ్‌ఎంలు ఆర్వోటీలు పనిచేసే విధంగా చూసుకుని విడుదల చేసిన రూ.22 వేల గ్రాంటును ఖర్చు చేయాలని పేర్కొన్నారు.

21న ఆశా కార్యకర్తల చలో ఢిల్లీ

అల్లూరు: ఆశా కార్యకర్తల సమస్యల పరిష్కారానికి ఈ నెల 21న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే విజయలక్ష్మి తెలిపారు. స్థానిక సీపీఎం కార్యాలయంలో శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. పదేళ్లుగా గ్రామీణులకు ఆరోగ్య సేవలందిస్తున్న ఆశా కార్యకర్తలకు కనీసం నెలకు రూ.6వేలు గౌరవ వేతనం అందజేయాలని కోరుతూ సంతకాల సేకరణ చేపట్టినట్లు తెలిపారు. ఆశాల సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని ప్రధాన మంత్రికి అందజేయనున్నట్లు వివరించారు. ఆశా కార్యకర్తలు తరలిరావాలని కోరారు. ఆమె వెంట సీపీఎం నాయకులు మాలకొండయ్య, ఎస్కే అబ్దుల్ రషీద్, జీ చలపతి పాల్గొన్నారు.

నెల్లూరు వాతావరణం


గరిష్టం: 33.2°/ కనిష్టం: 26.6°

నేడు
ఓ మోస్తరు వర్షం కురిసే అవకాశం.
గాలులు వీచే అవకాశం.
ఉదయం వేడిగా ఉంటుంది.
గరిష్టం: 33 సీ, కనిష్టం: 25 సీ

ఆదివారం
బలమైన గాలులు వీచే అవకాశం.
ఉదయం వేడిగా ఉంటుంది.
ఆకాశం మేఘావృతమై ఉంటుంది.
గరిష్టం: 34 సీ, కనిష్టం: 27 సీ.

సోమవారం
గాలులు వీచే అవకాశం.
ఆకాశం మేఘావృతమై ఉంటుంది.
ఉదయం వేడిగా ఉంటుంది.
గరిష్టం: 32 సీ, కనిష్టం: 24 సీ

సోమశిలలో 6.601 టీఎంసీలు



సోమశిల: సోమశిల జలాశయంలో శుక్రవారం నాటికి 6.601 టీఎంసీల నీరు నిల్వ ఉంది. జలాశయంనుంచి పెన్నార్ డెల్టాకు 350 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. జలాశయంలో 81.509 మీటర్ల మట్టం నమోదైంది. జలాశయం ప్రాంతంలో 10.6 మీ.మీల వర్షపాతం నమోదైంది. సగటున 5 క్యూసెక్కుల నీరు ఆవిరి రూపంలో వృథావుతోంది.

కండలేరులో 3.744 టీఎంసీలు

రాపూరు: కండలేరు జలాశయంలో శుక్రవారం నాటికి 3.744 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు కండలేరు జలాశయం ఈఈ సురేష్ తెలిపారు. సత్యసాయిగంగ కాలువకు 280, లోలెవల్ స్లూయిస్‌కు 10 క్యూసెక్కుల వంతున విడుదల చేస్తున్నట్లు ఆయన వివరించారు.

ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

నెల్లూరు (టౌన్): ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలకు ఈ నెల 25లోగా దరఖాస్తు చేసుకోవాలని డీఈఓ మువ్వా రామలింగం శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. డిప్యూటీ డీఈఓ, ఎంఈఓల ధ్రువీకరించిన నిర్ణీత దరఖాస్తు ఫారాలను డీఈఓ కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

తిరుమల సమాచారం

తిరుమలలో శుక్రవారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	– ఖాళీ లేవు
రూ.50 గదులు	– ఖాళీ లేవు
రూ.100 గదులు	– ఖాళీ లేవు
రూ.500 గదులు	– ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ	– ఖాళీ లేవు
వసంతోత్సవం	– ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం	– ఖాళీ లేవు

నెల్లూరు బులియన్

24 క్యారెట్ల బంగారం ఒక గ్రామ్	రూ.3,028
22 క్యారెట్ల బంగారం ఒక గ్రామ్	రూ.2,804
వెండి కిలో	రూ.40,500
వెండి గ్రాము రిటైల్ ధర	రూ.42.50

(బులియన్ మార్కెట్ సమాచారం మేరకు)

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ చికెన్ ధరలు

బ్రాయిలర్	₹ 94
లేయర్	₹ 82
బ్రాయిలర్ చికెన్	₹154
స్కిన్‌లెస్ చికెన్	₹ 180
లేయర్ చికెన్	₹ 140

నిమ్మ ధరలు(బస్తా)

	సన్నవి	పెద్దవి	పండ్లు
వెంకటగిరి	500	1200	600
పొదలకూరు	1000	2500	600
గూడూరు	600–800	900–1400	300–600

వాతావరణం

రానున్న 24 గంటల్లో మహారాష్ట్ర, తెలంగాణ, పశ్చిమ తీరప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. కర్ణాటక, ఒడిశా ఛతీస్‌గఢ్, కేరళ, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో చిరుజల్లుల నుంచి ఓ మోస్తరు వర్షాలు కురవొచ్చు. గుజరాత్, రాజస్తాన్, పంజాబ్, హరియాణాల్లో పొడి వాతావరణం ఉంటుంది.

గుంటూరు వాతావరణం

గరిష్టం కనిష్టం
28.0°/24.8°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	37.8	29.0
కోల్‌కతా	31.8	29.0
బెంగళూరు	28.9	20.4
ముంబై	31.5	26.0
చెన్నై	34.1	22.2

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట
చిత్తూరు	34.2/24.5	తాడేపల్లిగూడెం	29.4/24.7
తిరుపతి	34.2/24.5	విశాఖపట్నం	28.6/25.8
కడప	33.3/24.5	ఖమ్మం	28.1/19.6
నెల్లూరు	33.2/26.6	కాకినాడ	28.0/26.0
అనంతపురం	32.3/25.1	గుంటూరు	28.0/24.8
నల్లగొండ	31.2/25.6	మెదక్	27.8/21.8
ఒంగోలు	31.1/25.8	విజయవాడ	27.7/25.4
కర్నూలు	30.9/25.9	వరంగల్	27.6/24.5
మహబూబ్‌నగర్	29.7/24.5	ఆదిలాబాద్	27.0/22.6
శ్రీకాకుళం	29.5/25.5	కరీంనగర్	26.6/24.4
విజయనగరం	29.5/25.5	నిజామాబాద్	26.3/24.4
ఏలూరు	29.4/24.7	హైదరాబాద్	26.1/23.9
రాజమండ్రి	29.4/24.7	రంగారెడ్డి	26.1/23.9

బుల్లితెర

www.sakshi.com

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 ఈట్ అవుట్
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 సరదాగా కాసేపు
రా.08.30 బతుకు చిత్రం
రా.09.00 న్యూస్ 360
రా.09.30 జ్యూక్ బాక్స్
రా.10.30 మూవీ మ్యాటర్స్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.09.30 రాముడు భీముడు
మ.12.00 హరే రామ్
మ.03.00 సుబ్బు
సా.06.00 మురారి
రా.09.00 నేరస్థుడు



మూవీస్ నౌ
ఉ.07.00 అండర్ సీజ్ 2
ఉ.10.55 అండర్‌డాగ్
మ.02.45 మోడరన్ టైమ్స్
సా.04.30 ఫస్ట్ బ్లడ్
రా.09.00 శాన్ ఆండ్రియాస్




హెచ్‌బీవో
ఉ.06.00 టార్క్
మ.01.28 10,000 బి.సి.
మ.03.27 ఆర్మర్ ఆఫ్ గాడ్
రా.07.12 ద టక్సెడో
రా.09.00 ద అకౌంటెంట్



స్టార్ మూవీస్
ఉ.07.37 మెన్ ఇన్ బ్లాక్ 2
మ.12.18 ద అవెంజర్స్
మ.03.09 ఐరన్ మ్యాన్ 3
సా.05.51 కెప్టెన్ అమెరికా
రా.09.00 అవతార్



మా మూవీస్
ఉ.07.00 జ్యోతిలక్ష్మి
ఉ.09.00 ఆవారా
మ.12.00 ఎదురులేని మనిషి
మ.03.00 తూనీగ తూనీగ
సా.05.00 రఘువరన్ బీటెక్



జీ సినిమా
ఉ.08.03 ఘాతక్: ద డెస్ట్రాయర్
ఉ.09.55 యోధ నం.1
ఉ.10.59 చోరీ చోరీ చుప్‌కే చుప్‌కే
మ.02.30 మర్ద్
రా.11.30 దేరింగ్‌బాజ్ 2

సాక్షి

నెల్లూరు సిటీ

5 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు | శనివారం | ఆగస్టు | 19 | 2017

రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు : సిటీ - 99492 63138 సెంట్రల్ - 80088 95007 పొగతోట - 94415 23048 స్టోన్‌హౌస్‌పేట- 93471 06165 బృందావనం - 90303 48021 క్రైమ్ - 94939 49370



భళా.. చిత్రం



నేడు ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం

ఛాయాచిత్రం.. వేయి భావాలకు ప్రతీక. వంద మాటల్లో చెప్పలేని విషయాన్ని ఓ చిత్రం కళ్లముందు ఆవిష్కరిస్తుంది. అలాంటి చిత్రాల్లో ఇదొకటి.

- ముత్యాల వెంకటరమణ/సాక్షి

మళ్లీ రావమ్మా.. శ్రావణలక్ష్మి

- ముగిసిన శ్రావణ శుక్రవారం
- అమ్మవారికి విశేష పూజలు, లక్షకుంకుమార్చనలు, పల్లకి సేవలు
- విశేషాలంకారాల్లో దర్శన మిచ్చిన అమ్మవారు

నెల్లూరు(బృందావనం): శ్రావణమాసం చివరి శుక్రవారం సందర్భంగా నగరంలోని అమ్మవారి ఆలయాల్లో విశేష పూజలు జరిగాయి. అమ్మవారికి వేదపండితులు, అర్చకులు శాస్త్రోక్తంగా అభిషేకాలు, లక్షకుంకుమార్చనలు, ఊంజల్, పల్లకి సేవలను విశేషంగా నిర్వహించారు. తల్లీ శ్రావణలక్ష్మి..మళ్లీ రావమ్మా అంటూ మహిళలు భక్తి శ్రద్ధలతో శుక్రగ్రహ దోషాలు, రాహుకాల పూజలు చేశారు.

మూలస్థానేశ్వరాలయంలో

మూలాపేటలోని భువనేశ్వరి సమేత మూలస్థానేశ్వరస్వామి ఆలయంలో స్వామివారికి అభిషేకాలు, అమ్మవారికి లక్ష కుంకుమార్చన, స్వామివారికి పల్లకీ, ఊంజల్ సేవలు నిర్వహించారు.

వేణుగోపాలస్వామి ఆలయంలో

మూలాపేటలోని రుక్మిణీ, సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయంలో మ హాలక్ష్మి అమ్మవారికి విశేష అభిషేకాలు, పల్లకిసేవ, పేట ఉత్సవం నిర్వహించారు.

మల్లేశ్వరస్వామి ఆలయంలో

నవాబుపేటలోని భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామివారికి విశేష పూజలు, అభిషేకాలు, క్షకుంకుమార్చన, రాహుకాల పూజలు, పల్లకీ సేవలు జరిగాయి.



రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో లక్షకుంకుమార్చన పూజలు చేస్తున్న మహిళలు

కోదండరామస్వామి ఆలయంలో

ఉస్మాన్‌సాహెబ్‌పేటలోని కోదండరామస్వామి ఆలయంలో మహాలక్ష్మి అమ్మవారికి అభిషేకాలు, కుంకుమపూజ, ఊంజల్ సేవలు నిర్వహించారు.



గాజుల అలంకారంలో మహాలక్ష్మి

కాశీవిశ్వనాథస్వామి ఆలయంలో

అమ్మవారికి పూలంగిసేవ జరిగింది. అర్చకులు విశ్వనాథగురుకుల్ ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించారు.



శాకంబరి అలంకరణలో అమ్మవారు

వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో

స్టోన్‌హౌస్‌పేటలోని వాసవికన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారు బాలాత్రిపుర సుందరి అలంకారంలో కొలువు దీరారు. విశేష పూజలు, అభిషేకాలు జరిగాయి. 108 మంది మహిళలకు పసుపు కుంకుమ, జాకెటు పంపిణీ చేశారు.

స్థానిక స్టోన్‌హౌస్‌పేట పప్పుల వీధిలోని సౌభాగ్య సరస్వతి అమ్మవారి ఆలయంలో కుర్తాళపీఠపాలిత గురుదత్తాత్రేయ మఠంలో అమ్మవారు ముత్యాల అలంకారంలో దర్శనమిచ్చారు. స్థానిక ఫత్తేఖాన్‌పేట అరిగెలవారివీధి లోని మహాలక్ష్మమ్మ గాజుల అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.

రాజరాజేశ్వరి ఆలయంలో

రాజరాజేశ్వరి ఆలయంలో శుక్రవారం అమ్మవారికి సామూహిక లక్ష కుంకుమార్చన జరిగింది. మూలవిరాట్‌ను ఎండు ఫలాలతో అలంకరించారు.

ఇరుకళల పరమేశ్వరి ఆలయంలో

మూలాపేటలోని సింహపురి గ్రామదేవత ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో శుక్రవారం అమ్మవారికి అభిషేకాలు లక్ష తులసి పూజ, సామూహిక లక్ష కుంకుమార్చన జరిగింది. అమ్మవారు చందన అలంకారంలో భక్తులకు దివ్యదర్శనమిచ్చారు. పల్లకిసేవ వేడుకగా జరిగింది.

28న అమిత్‌షాతో బీసీల ఆత్మీయ సమావేశం

నెల్లూరు (బారకాసు) : ఈ నెల 28న విజయవాడలో జరగనున్న అమిత్‌షాతో బీసీల ఆత్మీయ సమావేశానికి రాజకీయాల కతీతంగా జిల్లాలోని బీసీలంతా తరలిరావాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మిడతల రమేష్ శుక్రవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి బీజేపీలో ఇప్పటి వరకు చేరని సర్పంచ్లు, ఎంపీటీసీ, జెడ్పీటీసీ మాజీ సభ్యులు హాజరు కావాలని కోరారు. రాష్ట్ర జనాభాలో 52 శాతం పైగా ఉన్న బీసీలకు పెద్ద పీట వేయాలనే అమిత్ షా ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

నేడు పరమహంస యోగానంద జయంతి



కరపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట) : ఒక యోగి ఆత్మకథ రచయిత పరమ హంస యోగానంద 125వ జయంతి వేడుకలను శనివారం నిర్వహిస్తున్నట్లు క్రియా యోగ సెంట్రల్ లీడర్ తిరుమలశెట్టి కిరణ్‌కుమార్ తెలిపారు. స్థానిక బాలాజీనగర్ చిల్డ్రన్స్‌పార్క్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 19న సాయంత్రం 6 గంటలకు పురమందిరంలో క్రియాయోగా పరిచయ, సత్సంగ్, 20న ఉదయం 7.30 గంటలకు బాలాజీనగర్, పద్మావతినగర్‌లోని శ్రీసాయిదర్బార్ అద్దాల మందిరంలో క్రియోయోగ దీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కరపత్రాలను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో టీవీ ఆర్టిస్ట్ శింగంశెట్టి మురళీమోహన్‌రావు, పాముల రమణయ్య, తిరుమలశెట్టి సురేష్‌బాబు, పి.సారథి పాల్గొన్నారు.

ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించండి

నెల్లూరు (పొగతోట) : సమస్యలపై ప్రజలు సమర్పించిన వినతులను సత్వరమే పరిష్కరించేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని కార్పొరేషన్ కమిషనర్ ఢిల్లీరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కార్పొరేషన్ కార్యాలయంలోని తన చాంబర్‌లో వివిధ విభాగాల అధికారులతో నిర్వహించిన సమావేశంలో కమిషనర్ మాట్లాడారు. వివిధ సమస్యలతో పాటు జన్మభూమి సభల్లో ప్రజల నుంచి వచ్చే వినతులను పెండింగ్‌లో పెట్టకుండా త్వరగా పరిష్కరించాలన్నారు. మీ కోసం అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించి, వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. పురసేవలను వేగవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్ ఎన్. ప్రదీప్‌కుమార్, శానిటేషన్ ఆఫీసర్ శివనాగేశ్వరరావు వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

మూడో రోజు తపాలా ఉద్యోగుల సమ్మె



కళ్లకు గంతలు కట్టుకుని తపాలా ఉద్యోగుల నిరసన

నెల్లూరు (మినీబైపాస్) : తపాలా శాఖ ఏఐజీడీఎస్‌యూ ఆధ్వర్యంలో జరుగుతున్న ఉద్యోగుల సంఘం శుక్రవారం మూడో రోజు కూడా కొనసాగింది. శుక్రవారం సాయంత్రం ఏఐజీడీఎస్‌యూ ఉద్యోగులు కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా కళ్లకు గంతలు కట్టుకుని వీఆర్‌సీ సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఏఐజీడీఎస్‌యూ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం నెల్లూరు డివిజన్ కార్యదర్శి రమేష్‌బాబు మాట్లాడుతూ కమలేష్ చంద్ర కమిటీ సూచనలను వెంటనే అమలు పరచాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కారం చేసే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని, సమ్మెను ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. ఎండీ ఇస్మాయిల్ కార్యదర్శి, ఆర్.ప్రతాప్ కోశాధికారి, టి.వేమయ్య ఆర్గనైజింగ్ సెక్రటరీ, శివరామకృష్ణ, అరుణ్ యాదవ్, కృష్ణ మూర్తి, రమణయ్య పాల్గొన్నారు.

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు | శనివారం | ఆగస్టు | 19 | 2017 సాక్షి

షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధం

వాకాడు(గూడూరు): వాకాడు మండలంలోని దుగరాజపట్నం దళితవాడలో మీజూరు పెద మస్తానయ్య అనే వ్యక్తికి చెందిన పూరిల్లు గురువారం రాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో కాలిబూడిదైంది. గురువారం రాత్రి ఒక్కసారిగా వచ్చిన ఉరుములు, మెరుపులతో విద్యుత్ సరఫరా నిలిచిపోయి తిరిగి వచ్చిన క్రమంలో పూరింట్లో ఉన్న విద్యుత్ వైర్లు మండిపోయి ఇంటికి నిప్పంటుకుంది. ఆ సమయంలో కోట ఫైర్ స్టేషన్‌కు సమాచారమిచ్చేందుకు ఫోన్లు అందుబాటులో లేకపోవడంతో గ్రామస్తులే మంటలను అదుపు చేశారు. ప్రమాదంలో రూ.50 వేల విలువైన ఆస్తి నష్టం జరిగినట్టు అంచనా.



విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా దగ్ధమైన పూరిల్లు

కమ్మవారిపాళెంలో డెంగీ బాధితులు

చిల్లకూరు (గూడూరు): మండలంలోని కమ్మవారిపాళెంలో డెంగీ జ్వరాలు విజృంభించడంతో ప్రజలు ఆస్పత్రులకు పరుగులు తీస్తున్నారు. గ్రామంలోని దళితవాడలో వారం రోజుల నుంచి పలువురు డెంగీ జ్వరాల బారిన పడుతున్నారు. వీరిలో నక్కా సుహర్లత అనే మహిళకు ప్లేట్‌లెట్స్ తగ్గిపోవడంతో ఆమె నెల్లూరులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో వారం రోజులు చికిత్స పొందింది. శుక్రవారం గ్రామానికే చెందిన అల్లం వెంకటేష్ అనే యువకుడు డెంగీ బారిన పడటంతో చికిత్స నిమిత్తం నెల్లూరుకు తరలించినట్టు గ్రామస్తులు తెలిపారు. వైద్యారోగ్య శాఖ స్పందించి, గ్రామంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

అది ఆత్మహత్య కాదు.. హత్యే!

కోట (గూడూరు) : మండలంలోని చిట్టేడుకు చెందిన పారిచర్ల వెంకయ్య గురువారం చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలిసిందే. కాగా శుక్రవారం ఆయన కుటుంబ సభ్యులు, గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. వెంకయ్య ఆత్మహత్య చేసుకోలేదని, ఎవరో హత్య చేశారని ఆరోపించారు. దీనిపై పోలీసులు తగిన దర్యాప్తు జరిపి న్యాయం చేయాలని వారు కోరారు. మృతదేహానికి తమ సమక్షంలోనే పోస్టుమార్టం నిర్వహించి వాస్తవాలు వెల్లడించాలని పట్టుబట్టారు. దీనికి వైద్యుడు నిరాకరించడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. సమాచారం అందుకున్న చిల్లకూరు ఇన్‌చార్జ్ ఎస్సై అంకమ్మ ఘటనా స్థలానికి చేరకుని పరిస్థితిని చక్కదిద్దారు. వెంకయ్య మృతి కేసును పూర్తిస్థాయిలో దర్యాప్తు జరిపి, న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు, బంధువులు వెనుదిరిగారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

మనుబోలు (సర్వేపల్లి): రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందతున్న ఎస్కే కాలేషా (40) అనే వ్యక్తి శుక్రవారం మృతి చెందాడు. ఓజిలి మండలం రాచపాళెంకు చెందిన కాలేషా కూరగాయలు విక్రయిస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో కూరగాయలు తెచ్చుకునేందుకు ఈ నెల 13న ఆటోలో నెల్లూరుకు వెళ్తుండగా మనుబోలు మండలంలోని పొదలకూరు క్రాస్ రోడ్డు వద్ద ఇన్నోవా కారు ఢీకొంది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ కాలేషాను చికిత్స నిమిత్తం నెల్లూరుకు తరలిం చారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం తిరుపతిలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం వేకుజామున మరణించినట్టు ఏఎస్సై సుబ్బారావు తెలిపారు. కాలేషాకు భార్య ఇద్దరు పిల్లలు వున్నారు.



మృతి చెందిన కాలేషా

పాముకాటుకు గురై బాలిక మృతి

కలువాయి(వెంకటగిరి): కలువాయి మండలం పర్లకొండకు చెందిన వెంకట రమణయ్య, లక్ష్మమ్మ దంపతుల కుమార్తె మందా పూజిత(4) అనే బాలిక పాము కాటుకు గురై శుక్రవారం మృతి చెందింది. బాలిక ఇటీవల తన అమ్మమ్మ ఊరైన చేజర్ల మండలం పాడేరుకు వెళ్లింది. శుక్రవారం మధ్యాహ్నం పాడేరులో ఇంటిముందు ఆడుకుంటుండగా నాగుపాము కాటు వేసింది. కుటుంబ సభ్యులు బాలికను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందింది. పూజిత మృతితో పాడేరు, పర్లకొండలో విషాద ఛాయలు అలముకున్నాయి.

జీడీ పోలీసులపై గురి

- జిల్లాలో 45 మంది జనరల్ డ్యూటీ కానిస్టేబుల్స్
- వసూళ్లే ప్రధాన ఉద్యోగం
- షాడో సీఐలుగానూ చలామణి
- వారిని వీఆర్‌కు పంపేందుకు ఎస్పీ కసరత్తు

సాక్షి ప్రతినిధి, నెల్లూరు : 'అదిరేటి డ్రెస్సు.. పోలీస్ శాఖకు తానే బాసు' అన్నట్టుగా వ్యవహరిస్తున్న జనరల్ డ్యూటీ (జీడీ) పోలీస్ కానిస్టేబుల్స్‌పై ఎస్పీ పీహెచ్‌డీ రామకృష్ణ దృష్టి సారించారు. జీడీ విధుల పేరుతో ఖాకీ దుస్తులకు దూరంగా ఉంటూ.. పూర్తిగా వసూళ్ల పర్వానికే వీరిలో కొందరు పరిమితమయ్యారు. జిల్లాలో సింగిల్ నంబర్ లాటరీ మొదలుకొని.. మద్యం షాపుల వరకు మామూళ్ల వసూళ్లు జీడీల కనుసన్నల్లోనే సాగుతున్నాయి. కొన్ని స్టేషన్లలో జీడీలే షాడో సీఐలుగా వ్యవహరిస్తున్న ఘటనలు కూడా ఉన్నాయి. తాజాగా జిల్లాలో తీవ్ర సంచలనం రేకెత్తించిన క్రికెట్ బెట్టింగ్ వ్యవహారంలో జీడీల పాత్ర కీలకంగా ఉన్నట్టు నిర్ధారణ కావడంతో జీడీ వ్యవస్థ ప్రక్షాళనపై ఎస్పీ దృష్టి సారించారు. వారిలో కొందర్ని వీఆర్‌కు పంపే దిశగా కసరత్తు సాగుతోంది.

64 స్టేషన్లలో.. 45 మంది

జిల్లాలో మొత్తం 22 పోలీస్ సర్కిళ్ల పరిధిలో 64 పోలీస్ స్టేషన్లు ఉన్నాయి. వీటిలో మొత్తం 45 మంది జనరల్ డ్యూటీ కానిస్టేబుళ్లుగా విధులు నిర్వర్తిస్తున్నారు. అత్యధికంగా 15మంది నెల్లూరు నగరంలోనే పనిచేస్తున్నారు. నగరంలోని ఆరు లా అండ్ ఆర్డర్ స్టేషన్లలో 12 మంది, మహిళా పోలీస్ స్టేషన్‌లో ఒకరు, ట్రాఫిక్‌లో ఇద్దరు పనిచేస్తున్నారు. జిల్లాలో అక్రమ, అసాంఘిక వ్యవహారాలన్నీ మొట్టమొదటగా జీడీ పోలీసుల దృష్టికి వచ్చే స్థాయిలో వీరి పనితీరు ఉంటుంది. నిబంధనల ప్రకారం జనరల్ డ్యూటీలో పనిచేసే కానిస్టేబుల్ కూడా యూనిఫాం ధరించి విధులు నిర్వర్తించాలి. కీలక సందర్భాల్లో మినహా అన్ని వేళల్లో యూనిఫాం తప్పనిసరి. స్టేషన్ పరిధిలో జరిగే కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచి ఎప్పటికప్పుడు సీఐకు సమాచారం అందించడం, స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లు, ఇతర అసాంఘిక శక్తుల కదలికలపై నిఘా ఉంచడం వీరి ప్రధాన విధి. సీఐకి పూర్తి సహాయకారిగా ఉండాలి. కానీ ప్రస్తుతం జీడీలు సీఐలకు మామూళ్లు వసూలు చేసి ఇవ్వడం, వారి వ్యక్తిగత పనులు చూడటానికే పరిమితమయ్యారు. పనిలో పనిగా జీడీలు సీఐతో నిమిత్తం లేకుండా వ్యక్తిగత వసూళ్లకు సైతం పాల్పడుతున్నారు. జిల్లా ఎస్పీ పీహెచ్‌డీ రామకృష్ణ బాధ్యతలు స్వీకరించిన తర్వాత బెట్టింగ్ రాకెట్‌పై పూర్తిస్థాయిలో దృష్టి సారించారు. ఏకకాలంలో 120 మందిని అరెస్ట్ చేసి బెట్టింగ్ మూలాలను సమూలంగా రూపుమాపే పనిలో ఉన్నారు. ఈ క్రమంలోనే బెట్టింగ్ రాయుళ్లతోపాటు మామూళ్లు తీసుకున్నారన్న ఆరోపణలపై గూడూరు, నెల్లూరు నగర డీఎస్పీలను, ఇద్దరు సీఐలను వీఆర్‌కు పంపారు. ఈ వ్యవహారంలో నలుగురు జనరల్ డ్యూటీ కానిస్టేబుల్స్ పాత్ర కూడా పూర్తిస్థాయిలో ఉన్నట్టు నిర్ధారించారు. వారిని వీఆర్‌కు పంపే దిశగా కసరత్తు చేస్తున్నట్టు సమాచారం. ముఖ్యంగా నగరంలో బెట్టింగ్ స్థావరాలు, మద్యం దుకాణాలు, గుట్కా అక్రమ రవాణా, పేకాట స్థావరాలు, వ్యభిచార గృహాలు పోలీస్ శాఖలో కొందరి ప్రధాన ఆదాయ వనరుగా ఉన్నాయి. గతంలో డీఎస్పీ కార్యాలయంలో పనిచేసి ప్రస్తుతం సీసీఎస్‌లో పనిచేస్తున్న ఒక కానిస్టేబల్‌కు బెట్టింగ్ ముఠాతో లింకులు ఉన్నట్టు నిర్ధారించినట్టు సమాచారం. టూటౌన్ పరిధిలోని స్టోన్‌హౌస్‌పేటలో గుట్కా అక్రమ రవాణా, ఇతర సరుకుల అక్రమ రవాణాకు నిలయంగా ఉండటంతో అక్కడ జీడీలు భారీగా వసూళ్లకు పాల్పడుతున్నారు. త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో బంగారు తాకట్టు దుకాణాలు, బార్లు, సినిమాహాళ్లు, సింగిల్ నంబర్ లాటరీలను జీడీలు ఆదాయ వనరుగా మార్చుకున్నారు. ఫోర్త్ టౌన్‌లో వైన్ షాపులు, హోటళ్లు, ఫిఫ్త్ టౌన్‌లో భూ వివాదాలే ఆదాయ వనరుగా ఉన్నాయి.



ఎర్ర చందనానికి పైలెట్లుగానూ..

జిల్లాలో 20కిపైగా పోలీస్ స్టేషన్ల పరిధిలో జాతీయ రహదారులు ఉన్నాయి. గూడూరు డీఎస్పీగా బి.శ్రీనివాస్ ఉన్న సమయంలో సిలికా, ఇసుక అక్రమ రవాణాలో జీడీల పాత్ర కీలకంగా ఉండేది. గతంలో ఎర్రచందనం అక్రమ రవాణాకు రాత్రిపూట జీడీ పోలీసులే పైలట్‌గా వ్యవహరించే వారనే ఆరోపణలు సైతం ఉన్నాయి. జీడీలు బలమైన ఆర్థిక మూలాలు తెలిసిన వ్యక్తులు కావటంతో సీఐలు మారినా వారు మాత్రం కొనసాగుతూనే ఉన్నారు. వీరిని వీఆర్‌కు పంపినా.. పోస్టింగ్‌లు మార్చినా.. కొద్ది నెలల్లోనే మళ్లీ అదే స్థానంలో పోస్టింగ్ తెచ్చుకునే సత్తా వీరికి ఉండటం గమనార్హం.

ఏపీఐఐసీకి ఎదురుదెబ్బ

మొదటి పేజీ తరువాయి

నిలిపివేసింది. పర్యవసానంగా ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు ఏపీఐఐసీ చేసిన ప్రయత్నాలకు ప్రస్తుతానికి బ్రేక్ పడింది. వివరాల్లోకి వెళితే.. కొడవలూరు మండలం చంద్రశేఖరపురంలో 197 ఎకరాల కమ్యూనిటీ జాయింట్ ఫార్మేషన్ స్కీం (సీజేఎఫ్‌ఎస్) భూములు రైతుల పేరిట ఉన్నాయి. ఇవి ఆర్డీఓ కేటాయించిన పట్టా భూములు కావడంతో కొనుగోళ్లు, అమ్మకాలపై నిషేధం ఉంది. ఆ భూములను అనుభవించే హక్కు మాత్రమే రైతులకు ఉంది. 1974లో ఒక్కొక్క రైతుకు ఎకరం చొప్పున భూమిని కేటాయించిన ఆర్డీఓ వారికి అనుభవ పట్టాలు అందజేశారు. 2013లో అప్పటి ఆర్డీఓ ఆ పట్టాలన్నింటినీ రద్దు చేసి ఒక్కొక్క రైతుకు 60 సెంట్ల చొప్పున మాత్రమే పొలాన్ని కేటాయించారు. సీజేఎఫ్‌ఎస్ భూమిని చట్టరీత్యా విక్రయించకూడదు. ఈ క్రమంలో ఆ భూములపై ప్రభుత్వం కన్ను పడింది. ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు కోసం వాటిని కేటాయించాలని ఆదేశించింది. దీంతో భూమిని ఏపీఐఐసీకి అప్పగించేందుకు జిల్లా అధికారులు అప్పట్లో కసరత్తు చేశారు. ఎకరం భూమికి రూ.10 లక్షల చొప్పున ధర నిర్ణయించి రైతుల నుంచి తీసుకున్నారు. విక్రయించే హక్కు లేనప్పటికీ ప్రభుత్వం ప్రత్యేక ఉత్తర్వులతో ఏపీఐఐసీకి కొనుగోలు చేసే అవకాశం కల్పించింది. ఒక్కొక్క రైతుకు 60 సెంట్లు మాత్రమే ఉండటంతో రూ.6 లక్షలు చొప్పున పరిహారం చెల్లించి ఆ భూముల్ని బలవంతంగా సేకరించారు. దీంతో ఆ రైతులంతా హైకోర్టును ఆశ్రయించారు.

ఎకరం విలువ రూ.కోటిపైనే

జాతీయ రహదారి సమీపంలోనే ఈ భూములు ఉండటంతో బహిరంగ మార్కెట్‌లో ఎకరం ధర రూ.కోటికి పైగా ఉంది. దీనికి సమీపంలోనే గల భూముల్లో కొంత కోకోకోలా కంపెనీకి ఇఫ్కో లీజుకు ఇచ్చింది. 99 ఏళ్ల కాల పరిమితితో కూడిన లీజుకు ఇచ్చి ఎకరాకు రూ.56 లక్షలు లీజు ధరగా నిర్ణయించారు. ఈ క్రమంలో అత్యధిక ధర పలుకుతున్న భూములకు రూ.10 లక్షలు ఇవ్వడం సరికాదని, భూముల విలువ పెంచాలని కొందరు రైతులు కోర్టును ఆశ్రయించారు. మరికొందరు రైతులు తమకు జీవనాధారం పోతోంది కాబట్టి ప్రత్యామ్నాయం చూపాలని.. లేదంటే అధిక ధర ఇవ్వాలని కోర్టుకు విన్నవించుకున్నారు. వాస్తవానికి ఏపీఐఐసీ ఈ ప్రాంతంలో 300 ఎకరాల భూమిని సేకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. దీనికి గాను 197 ఎకరాల సీజేఎఫ్‌ఎస్ భూములను సేకరించింది. అందులో 30 ఎకరాల భూమిలో 30 అడుగుల లోతున గ్రావెల్ తవ్వకాలు జరిగాయి. ఇదే గ్రామంలో 60 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. దానిని కూడా కేటాయించాలని ఏపీఐఐసీ ప్రభుత్వం కోరింది. కేసును విచారణకు స్వీకరించిన హైకోర్టు తొలి వాదనల అనంతరం భూములను రైతుల అధీనంలోనే ఉంచాలని ఆదేశించింది. తదుపరి విచారణను 4 వారాల తర్వాత జరుపుతామని జస్టిస్ ఎ.రామలింగేశ్వరరావు జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ ఉత్తర్వులు కేసు పూర్తయ్యే వరకు కొనసాగుతాయని స్పష్టం చేశారు. కాగా కేసులో ప్రతివాదులుగా ఉన్న ప్రభుత్వం, జిల్లా కలెక్టర్, నెల్లూరు ఆర్డీఓ, కొడవలూరు తహసీల్దార్, ఏపీఐఐసీ చైర్మన్, జోనల్ మేనేజర్‌లకు వారి వాదనలు వినిపించుకోవాలంటూ కోర్టునుంచి నోటీసులు జారీ అయ్యాయి.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

చిల్లకూరు : మండలంలోని నల్లాయగారిపాళెం వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. దొరవారిసత్రం మండలం వేణుబాకకు చెందిన సాయి, సాయికుమార్ నల్లాయగారిపాళెంలో శుక్రవారం జరిగిన వివాహానికి హాజరయ్యారు. అనంతరం వారిద్దరూ తిక్కవరం సమీపంలోని మద్యం దుకాణం వద్దకు వెళ్లి, మద్యం సేవించి తిరిగి నల్లాయగారిపాళెంకు బైక్‌పై బయలుదేరారు. చేడిమాల దాటిన తర్వాత మలుపు వద్ద బైక్‌ను అదుపు తప్పి పొలాల్లోకి దూసుకెళ్లింది. ప్రమాదంలో సాయి తీవ్రంగా గాయపడి అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. స్థానికులు వారిద్దరినీ 108లో గూడూరు ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులకు ఎలాంటి సమాచారం లేదు.



చికిత్స పొందుతున్న సాయికుమార్



అపస్మారక స్థితిలో ఉన్న సాయి

యువకుడికి గాయాలు

నెల్లూరు సిటీ : బైక్‌పై షికారు చేసేందుకు వెళ్లిన ఓ యువకుడు ప్రమాదానికి గురై గాయాల పాలైన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. నగరంలోని శెట్టిగుంట రోడ్డుకు చెందిన పుచ్చకాయల సుధాకర్‌కు తేజేష్(16) అనే కుమారుడు ఉన్నాడు. శుక్రవారం ఇంట్లో ఎవరూలేని సమయంలో తనతల్లి స్కూటీని తీసుకుని తేజేష్ షికారుకు బయలుదేరి ప్రమాదానికి గురయ్యాడు. స్థానికులు అతన్ని చికిత్స నిమిత్తం దర్గామిట్టలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్లారు. ట్రాఫిక్ ఏఎస్సై వీవీ రమణారావు కేసు నమోదు చేశారు.

ఏబీవీపీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి

- పోలీసుల లాఠీచార్జి
- అరెస్ట్‌లు, ఉద్రిక్తత



విద్యార్థులను అరెస్ట్ చేస్తున్న పోలీసులు



ఏబీవీపీ ఆధ్వర్యంలో ధర్నా చేస్తున్న విద్యార్థులు

నెల్లూరు(అర్బన్): ఆనం సోదరుల నుంచి వీఆర్సీ విద్యా సంస్థలను కాపాడాలని, కావలి జవహర్‌భారతి కళాశాలను ప్రభుత్వమే స్వాధీనం చేసుకోవాలని, ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించాలంటూ తదితర విద్యా సమస్యలపై ఏబీవీపీ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్‌ను ముట్టడించారు. కలెక్టర్ వచ్చి సమాధానం చెప్పాలంటూ విద్యార్థులు గేటు వద్ద బైఠాయించారు. పోలీసులు గేట్లు మూసేసి బందోబస్తు కల్పించారు. ఈ క్రమంలో పోలీసులకు, విద్యార్థి సంఘం నాయకులకు వాగ్వాదం జరిగింది. కొంతమంది విద్యార్థులు గేట్లు ఎక్కి కలెక్టరేట్‌లోకి చొచ్చుకుని వెళ్లేందుకు ప్రయత్నించారు. పోలీసులు లాఠీచార్జీ చేశారు. కింద పడిపోయిన ఆ సంఘం జిల్లా కన్వీనర్ కౌశిక్‌ను ఈడ్చుకెళ్లే సమయంలో అతని నుదుటికి పెద్ద గాయమైంది. ఈ క్రమంలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. పోలీసులు విద్యార్థులను ఈడ్చుకెళ్లి అరెస్టు చేసి ఒకటో నగర పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా కన్వీనర్ కౌశిక్ మాట్లాడుతూ తాము పలుమార్లు విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం కలెక్టర్‌కు వినతి పత్రాలు అందజేశామన్నారు. స్పందన లేకపోవడంతో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి పిలుపునిచ్చామన్నారు. లక్షలాది మందికి విద్యనందించిన వీఆర్సీ సంస్థలను ఆనం సోదరులు నిర్వీర్యం చేశారన్నారు. కళాశాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని కోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ అధికారులు పట్టించుకోలేదని ఆరోపించారు. ఇదే పద్ధతిలో కావలిలో నిర్వహిస్తున్న జవహర్ భారతి కళాశాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలన్నారు. 30 ఏళ్లుగా పనిచేస్తున్న వారిని ఇటీవల ఉద్యోగాల నుంచి తొలగించారని వారిని విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. విక్రమసింహపురి యూనివర్సిటీకి రూ.100 కోట్లు ప్రభుత్వం కేటాయించాలన్నారు. ఫీజు రీయింబర్స్ మెంట్, ఉపకార వేతనాల బకాయిలు వెంటనే చెల్లించాలని కోరారు.

ఎనిమిది మంది అరెస్ట్

లాఠీచార్జి చేసి ఏబీవీపీ సంఘానికి చెందిన ఎనిమిది మంది విద్యార్థులను పోలీసులు అరెస్ట్ చేసి ఒకటో నగర పోలీసు స్టేషన్‌కు తరలించారు. అనంతరం కలెక్టరేట్ అధికారులకు వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి మల్లికార్జున, సంఘటన జిల్లా కార్యదర్శి రాజేష్, విభాగ్ కార్యదర్శి జగదీష్, నాయకులు నరేష్, సాంబశివారెడ్డి, దారా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్లకు జీపీఎస్ తప్పనిసరి

- కలెక్టర్ ముత్యాలరాజు

నెల్లూరు(సెంట్రల్): ఇసుక తరలించే ట్రాక్టర్లకు జీపీఎస్ (గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్) తప్పనిసరిగా అమలు చేయాలని కలెక్టర్ ముత్యాలరాజు స్పష్టం చేశారు. నగరంలోని కలెక్టర్ బంగ్లాలో శుక్రవారం మైనింగ్, పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఇసుక ఉచితంగా ఇస్తున్నా చాలా మంది ఇతర ప్రాంతాలకు తరలించే ప్రయత్నాలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. వీటితో పాటు ఉచితంగా ఇసుక తీసుకెళ్లి అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు తెలిసిందన్నారు. వీటిని కట్టడి చేయాలంటే తప్పని సరిగా ఇసుక తోలే ప్రతి ట్రాక్టర్‌కు జీపీఎస్ ఉండాలన్నారు. ట్రాక్టర్లకు ఈ విధమైన పరికరాలు అమలు చేయించాల్సిన బాధ్యత పోలీసు, మైనింగ్ అధికారులపై ఉందన్నారు. ఎవరైనా ఏర్పాటు చేసుకోక పోతే తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సిస్టమ్ ఏర్పాటు 15 రోజుల లోపల ఏర్పాటు చేసుకోవలన్నారు. జిల్లాలో ఉన్న 28 రీచ్‌లలో ఇసుక తరలింపు ఏ విధంగా ఉందో ఎప్పుడుకప్పుడు తమకు తెలియాలన్నారు. పోలీసులు కూడా ఇసుక ట్రాక్టర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వాటి వల్ల ఎటువంటి ప్రమాదాలు రాకుండా చూడాలన్నారు. ఎస్పీ రామకృష్ణ, మైనింగ్ అధికారి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రూ.100 కోట్ల రుణాలు

నెల్లూరు(అర్బన్): స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా ప్రకటించిన రూ.100 కోట్ల రుణాలను ఈ నెలాఖరులోపు పొదుపు సభ్యులకు అందించాలని కలెక్టర్ ముత్యాలరాజు అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన తన బంగ్లాలో వెలుగు కార్యక్రమాలపై మండలాల వారీగా సమీక్షించారు. మండలాల వారీగా ఏపీఎంలు ప్రగతి చూపాలని కోరారు. అలా ప్రగతి చూపలేని ఏపీఎంలపై తరువాత జరిగే సమీక్ష సమావేశంలో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి నెలా 5వ తేదీలోపు లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేయాలన్నారు. రెవెన్యూ, హార్టీ కల్చర్ శాఖలు చేపడుతున్న మొక్కలు నాటే కార్యక్రమం పొదుపు సభ్యుల ద్వారానే నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ లావణ్యవేణి, వెలుగు, డీఆర్డీఏ ప్రాజెక్ట్ మేనేజర్లు, అసిస్టెంట్ మేనేజర్లు, ఏరియా కో–ఆర్డినేటర్లు పాల్గొన్నారు.



వెలుగు కార్యక్రమాలపై మాట్లాడుతున్న కలెక్టర్

రుణాల మంజూరుకు యాక్షన్ ప్లాన్

వివిధ కార్పొరేషన్‌ల ద్వారా రుణాలు పొందేందుకు యాక్షన్ ప్లాన్‌ను సిద్ధం చేశామని కలెక్టర్ ముత్యాలరాజు పేర్కొన్నారు. కలెక్టర్ బంగ్లాలో ఆయన ఈ మేరకు శుక్రవారం బ్యాంకర్లతో సమావేశాన్ని నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరిగేటప్పుడు బ్యాంకర్లు తప్పని సరిగా హాజరు కావాలని కోరారు. 2017–18 సంవత్సరానికి ఎస్సీలు 7,488 మందికి, ఎస్టీలకు 994 యూనిట్లు, మైనార్టీలకు 1,953 యూనిట్లు, క్రైస్తవులకు 100, బీసీ అభ్యుదయ ప్లాన్ కింద 622 , బీసీ యాక్షన్ ప్లాన్ కింద మూడువేల యూనిట్లు, బీసీ సొసైటీలకు 1,803 యూనిట్లు పంపిణీ చేస్తున్నామన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

జిల్లాలో మరింత కట్టుదిట్టమైన చర్యలు చేపట్టడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించాలని కలెక్టర్ ముత్యాలరాజు అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన తన బంగ్లాలో పోలీసు, రవాణా శాఖాధికారులతో మాట్లాడారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలు గతం కంటే బాగా తగ్గాయన్నారు. ఇంకా తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఎస్పీ పీహెచ్‌డీ రామకృష్ణ, డీటీసీ శివరాం ప్రసాద్, ఆర్టీసీ, ఆర్‌అండ్‌బీ అధికారులు పాల్గొన్నారు.

సీఎండీని కలిసిన విద్యుత్ జేఏసీ నాయకులు



సీఎండీకి వినతిపత్రం అందజేస్తున్న విద్యుత్ జేఏసీ నాయకులు

నెల్లూరు(వీఆర్సీసెంటర్) : ఆంధ్రప్రదేశ్ విద్యుత్ కాంట్రాక్ట్ ఉద్యోగులు నెల్లూరు జిల్లా ఐక్య కార్యాచరణ సమితి(జేఏసీ) శుక్రవారం ట్రాన్స్‌కో సీఎండీ హెచ్‌వై దొరను కలిశారు. ఎనిమిది జిల్లాలకు చెందిన జేఏసీ సభ్యులు తిరుపతిలోని సీఎండీ కార్యాలయం వద్ద బహిరంగ సభ నిర్వహించారు. అనంతరం సీఎండీ దొరను కలసి తెలంగాణ తరహాలో కాంట్రాక్ట్ కార్మికులను విద్యుత్ సంస్థలో విలీనం చేసి సమాన పనికి, సమాన వేతనం కల్పించేలా చూడాలని కోరారు. తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. 327 యూనియన్ జనరల్ సెక్రటరీ సీహెచ్ సాయిబాబా, వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ నాయకుడు బాలాజీ, ముస్లిం మైనార్టీ విద్యుత్ ఉద్యోగల సంఘం నాయకులు నవాజ్‌జానీ, నెల్లూరు జిల్లా విద్యుత్ కాంట్రాక్ట్ ఉద్యోగుల ఐక్యకార్యాచరణ సమితి(జేఏసీ) అధ్యక్షుడు పతంజలి, గౌరవాధ్యక్షురాలు హారతి పాల్గొన్నారు.

లెక్చరర్ పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు



ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న ఇన్‌చార్జి జేసీ వెంకటసుబ్బారెడ్డి తదితరులు

నెల్లూరు(అర్బన్): జిల్లాలోని వివిధ గురుకుల పాఠశాలల్లో కాంట్రాక్ట్ లెక్చరర్లుగా పనిచేసేందుకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు శుక్రవారం కలెక్టరేట్‌లోని ఇన్‌చార్జి జేసీ వెంకటసుబ్బారెడ్డి చాంబర్‌లో ఇంటర్వ్యూలు నిర్వహించారు. మ్యాథ్స్, సైన్స్, ఫిజిక్స్, కెమిస్ట్రి, సోషల్ తదితర 62 పోస్టులకు ఇంటర్వ్యూలు జరిగాయి. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ నైపుణ్యం ఉన్న వారిని పోస్టుల్లో నియమించేందుకు నిపుణులైన అధ్యాపకుల పర్యవేక్షణలో ఇంటర్వ్యూలు నిర్వహించామన్నారు.ఎంపికైన వారికి వెంటనే పోస్టింగ్ ఆర్డర్లు ఇస్తామన్నారు. సుమారు 150 మంది వరకు ఇంటర్వ్యూలకు హాజరయ్యాని తెలిపారు.

సామూహిక వరలక్ష్మీవ్రతం



సామూహికంగా పూజలో పాల్గొన్న మహిళలు

బుచ్చిరెడ్డిపాళెం(కోవూరు) : మండలంలోని జొన్నవాడ కామాక్షితాయి ఆలయంలో శుక్రవారం సామూహిక వరలక్ష్మీవ్రతం వైభవంగా జరిగింది. ఆలయ అర్చకులు తొలుత లక్ష్మీగణపతి పూజ నిర్వహించారు. అనంతరం వరలక్ష్మీఅమ్మవారిని ప్రత్యేక పుష్పాలతో అలంకరించారు. ప్రత్యేక పూజలు చేశారు. వరలక్ష్మీ అమ్మవారి కథను చదివి వినిపించారు. మహిళలందరూ కలశాలతో కూర్చుని, నియమ నిష్ఠలతో పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ పుట్టా సుబ్రహ్మణ్య నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం శ్రావణమాసంలో జరిగే వరలక్ష్మీవ్రతాన్ని నిర్వహించామని తెలిపారు.

సాఫ్ట్‌బాల్ జట్ల ఎంపిక రేపు

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట) : స్థానిక ఏసీ సుబ్బారెడ్డి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జిల్లా సబ్ జూనియర్ బాలబాలికల సాఫ్ట్‌బాల జట్ల ఎంపికలను ఈ నెల 20న నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు మలిరెడ్డి కోటారెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ రవికుమార్ శుక్రవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల బాలబాలికలు ఉదయం 9 గంటలకు వయస్సు ధ్రువీకరణ, ఆధార్ కార్డులతో హాజరుకావాలని పేర్కొన్నారు. ఎంపికైన క్రీడాకారులు సెప్టెంబరు 1 నుంచి ఒంగోలులో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా తరపున ప్రాతినిథ్యం వహిస్తారని తెలిపారు. వివరాలకు 99665 32777లో సంప్రదించాలని పేర్కొన్నారు.

మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులపై కేసులు

- అడిషనల్ ఎస్పీ శరత్‌బాబు



సమావేశంలో మాట్లాడుతున్న శరత్‌బాబు

నెల్లూరు సిటీ: డ్రైవింగ్ లైసెన్స్ లేని మైనర్లు వాహనాలు నడిపితే వారి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని అడిషనల్ ఎస్పీ బీ శరత్‌బాబు పేర్కొన్నారు. నగరంలోని ఉమేష్‌చంద్ర కాన్ఫరెన్స్‌హాల్లో శుక్రవారం కళాశాల యాజమాన్యం, విద్యార్థులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కళాశాలలో చదివి 18 ఏళ్ల లోపు విద్యార్థులు బైక్‌లు, కార్లు నడిపితే వారి తల్లిదండ్రులపై కేసులు నమెదు చేస్తామని హెచ్చరించారు. కళాశాల యాజమాన్యాలు విద్యార్థులు డ్రైవింగ్ లైసెన్స్‌లు లేకుండా కళాశాలకు బైక్‌లు, కార్లు వేసుకుని రాకుండా చూడాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి కౌన్సెలింగ్ ఇవ్వాలన్నారు. పోలీసు, రవాణా శాఖ అధికారులతో కళాశాలల్లో విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో సీసీఎస్ డీఎస్పీ, ఇన్‌చార్జి నగర డీఎస్పీ బాలసుందరం, ట్రాఫిక్ డీఎస్పీ రామారావు పాల్గొన్నారు.

ఆటబొమ్మల నుంచి అంతరిక్షం వరకు

■ 60 ఏళ్ల ఘన చరిత్ర కలిగిన సిరామిక్ ఇన్‌స్టిట్యూట్
■ తెలుగు రాష్ట్రాల్లో ఏకైక కళాశాల


గూడూరులోని సిరామిక్ ఇన్‌స్టిట్యూట్

గూడూరు:

చిన్న పిల్లలు ఆడుకునే బొమ్మల తయారీ నుంచి అంతరిక్ష పరిశోధనల్లో వాడే అనేక పరికరాల్లోనూ సిరామిక్ అంతర్లీనమవుతోంది. సిరామిక్ కోర్సుల ద్వారా విద్యార్థులకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో 60 ఏళ్ల క్రితం గూడూరులో సిరామిక్ ఇన్‌స్టిట్యూట్‌ను నెలకొల్పారు. తెలుగు రాష్ట్రాల్లో ఏకైక సిరామిక్ ఇన్‌స్టిట్యూట్ ఇదే కావడం విశేషం. స్వాతంత్ర్యానికి ముందు 1935లో చెన్నైలో కళాశాల ప్రారంభమైంది. అనంతరం 1951లో గూడూరు ప్రాంతంలో సిరామిక్ పరిశ్రమ ఉండటంతో దానికి అనుసంధానంగా తీసుకొచ్చారు. అనంతరం 1957లో పాలిటెక్నిక్ కళాశాలను ఏర్పాటు చేయడంతో అనుసంధానం చేశారు. 1986లో సిరామిక్ కళాశాలను వేరు చేశారు. ఈ కోర్సు మూడున్నరేళ్లు, ఏడు సెమిస్టర్లలో పూర్తవుతుంది. ఏటా పదో తరగతిలో ఉత్తీర్ణులైన వారికి మొదటి సంవత్సరంలో 60 సీట్లు ఉన్నాయి. కళాశాలలో ఐదు అధ్యాపక పోస్టులు ఉండగా, ఇద్దరు మాత్రమే పర్మనెంట్ కాగా, మరో ఇద్దరు కాంట్రాక్ట్ ప్రాతిపదికన పనిచేస్తున్నారు. ప్రస్తుతం ఈ కళాశాలలో తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు.

అభివృద్ధి అంతంతమాత్రం

అధునాతన పరికరాలను ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడంతో అదే భవనం.. అదే పరికరాలతో నేటికీ కార్యకలాపాలు సాగిస్తోంది. తెలుగు రాష్ట్రాలకు ఉన్నది ఈ ఒక్క కళాశాలే అయినా, అభివృద్ధి చేయాలనే యోచన ప్రభుత్వానికి రావడంలేదు. కళాశాలకు అనుసంధానంగా గతంలో ఎలాంటి పరిశ్రమలనూ ఏర్పాటు చేయలేదు. ఈ కోర్సు అంతర్రాష్ట్రీయంగా గుర్తింపు పొందినా.. స్థానికంగా మాత్రం ఆ స్థాయి గుర్తింపు లభించడం లేదు. ప్రస్తుతం జిల్లాలోని బూదనం టోల్‌ప్లాజా సమీపంలో ఓ పరిశ్రమ మాత్రమే వెలిసింది.

త్వరగా స్థిరపడొచ్చు



ఈ కోర్సు చేయడం ద్వారా త్వరగా స్థిరపడవచ్చు. మా జిల్లా సరిహద్దులోనే సెగ్నో సిరామిక్స్ ఉంది. కోర్సు పూర్తి చేసుకుంటే వెంటనే జాయిన్ అయిపోవచ్చని చేరా. – షాబుద్దీన్, గుంటూరు

విదేశీ అవకాశాలు కూడా వస్తాయ్



కోర్సు పూర్తయితే మా ప్రాంతంలో ఉన్న సిరామిక్ ఫ్యాక్టరీలో ఉద్యోగం వస్తుంది. విదేశాల్లో కూడా పనిచేసే అవకాశాలున్నాయ్. – రాకేష్, ప్రకాశం జిల్లా

ఉద్యోగావకాశాలు ఎక్కువ



కోర్సు చేస్తే ఉద్యోగావకాశాలు మెండుగా లభిస్తాయి. ఈ కారణంగానే ఇక్కడికి వచ్చి కోర్సులో చేరా. – భరత్, నల్లగొండ

సీట్లు భర్తీ అవుతున్నాయ్



మూడేళ్ల క్రితం సీట్లు పూర్తయ్యేవి కాదు. ప్రస్తుతం సీట్లన్నీ భర్తీ అవుతున్నాయ్. ఈ ప్రాంతంలో విద్యార్థులకు అవగాహన రావడంతో కోర్సులో చేరుతున్నారు. – నరేంద్రనాథ్‌రెడ్డి, ప్రిన్సిపల్



ఇటుకల తయారీలో విద్యార్థులు


విశేషాలంకారంలో ఆదిలక్ష్మీదేవి

కమనీయంగా ఆదిలక్ష్మీదేవి ఆస్థానసేవ

రాపూరు:

జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో కొలువైన ఆదిలక్ష్మీదేవికి శుక్రవారం అభిషేకం, ఆస్థానసేవను నిర్వహించారు. శ్రావణమాస చివరి శుక్రవారాన్ని పురస్కరించుకొని అమ్మవారికి ఉదయం ఐదు గంటలకు సుప్రభాతసేవ, 5.30కు అభిషేకం, ఆరు గంటలకు పూలంగిసేవ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఆరు గంటలకు ఆదిలక్ష్మీదేవి ఉత్సవ విగ్రహన్ని పద్మపీఠంపై ఉంచి వివిధ పుష్పాలు, ఆభరణాలతో శోభాయమానంగా అలంకరించి మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ వేదపండితుల మంత్రోచ్చారణలతో అమ్మవారి ఆలయం చుట్టూ మూడు సార్లు క్షేత్రోత్సవాన్ని నిర్వహించారు. భక్తులు భారీగా తరలివచ్చి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఉభయకర్తలుగా శశిస్వామి, సాయికుమారి వ్యవహరించారు.



నుడా పరిధిలోని ప్రాంతాలు

కావలి:

గ్రామాల్లో ఇళ్లు నిర్మించుకోవాలంటే ఇక పల్లె వాసులు చుక్కలను చూడాల్సిందే. ఇప్పటివరకు ఉన్న నిబంధనలను మరింత కఠినం చేసి నుడాకే పెత్తనం అప్పగించారు. ఫలితంగా గ్రామాల్లో ఇష్టానుసారంగా ఇళ్లు కట్టుకోవడానికి వీల్లేదు. నెల్లూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (నుడా) అనుమతి తీసుకోవాల్సిందే. ఈ నిబంధన జిల్లాలో ఉత్తరం వైపు ప్రకాశం జిల్లా సరిహద్దులో ఉన్న కావలి రూరల్ మండలం రుద్రకోట నుంచి దక్షిణం వైపు తమిళనాడు రాష్ట్ర సరిహద్దులో ఉన్న తడ మండలం పూడి వరకు నుడా పరిధిలో ఉన్న 145 గ్రామాలకు వర్తిస్తుంది. ఇంటి నిర్మాణాలకే కాకుండా భవన నిర్మాణాలు.. లేఅవుట్లకు కూడా తప్పనిసరి. ఇప్పటికే జిల్లాలోని అన్ని గ్రామాల్లో నివాసాలను జియో ట్యాగింగ్ ద్వారా కంప్యూటరీకరిస్తున్న ప్రభుత్వం భారీగా ఇంటి పన్నులు బాదడానికి రంగం సిద్ధం చేస్తోంది. ఫలితంగా 145 గ్రామాల ప్రజలు ముచ్చటపడి ఇల్లు కట్టుకోవాలంటే నుడా చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సిందే.

ఆన్‌లైన్ ద్వారా నుడాకు దరఖాస్తు

గ్రామాల్లో అనుమతుల్లేకుండా ఇళ్ల నిర్మాణాలు చేసినా, లేఅవుట్లు వేసినా గ్రామ పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేస్తారు. అనుమతుల్లేని స్థలాల్లో ఇంటి ప్లాన్లు వేసిన లైసెన్స్ ఇంజినీర్లపైనా చర్యలు తీసుకుంటారు. నుడానే ప్లాన్లు గీసే ఇంజినీర్లకు లైసెన్సులు మంజూరు చేయనుంది. ప్లాన్‌ను ఆన్‌లైన్ ద్వారా నుడాకు దరఖాస్తు చేసుకోవాలి.

పెత్తనమంతా ను...

అసలు నుడా పరిధిలో ఉన్న గ్రామాల్లో రాబోయే... పనులు చేస్తారో బాధ్యులకే తెలియదు. జిల్లాలోని ... ప్రజలకు ఉపయోగపడే బృహత్తరమైన పథకాన్ని ... లేదు. అయితే అన్ని గ్రామాలను తన గుప్పెట్లోకి... ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం గమనార్హ... ప్రాంతాల ప్రజలకు ఏ మేలు జరగకపోగా, నిబం... అడ్డంకులు సృష్టించే పరిస్థితులు నెలకొన్నాయి.


నెల్లూరు పట్టణ విద్యుత్ కార్యాలయం

■ ఇక నుంచి అనుమతి తప్పనిసరి

■ ప్రజలకు ముందు ప్రదక్షిణలే

...పల్లెల్లో నిర్మాణాలకు ...నుడా ఆంక్షలు

...రు కార్పొరేషన్
...ర్యాలయం



...చాయతీల్లో ఇంటి ప్లాన్ దాఖలు ...ే లైసెన్స్‌డ్ ఇంజినీర్లు ప్రభుత్వా ...ప్రైవేట్‌దా.. నివాసయోగ్యమైన ... వ్యాపార స్థలమా.. వ్యవసాయ ... పారిశ్రామిక ప్రాంత భూమా ...రించాలి. అనంతరం భవన ని...కి అనుమతులు కోరిన వారు ...స్థలానికి ఎలా హక్కుదారుల ... సంబంధింత డాక్యుమెంట్లను ...ాలి.

...ానికి ఉన్న రోడ్లు, వాటి కొలత ...ొందుపర్చాలి. 300 చదరపు ...పు విస్తీర్ణంలో ఉన్న ఇంటి నిర్మా...వనం ఎత్తు 10 మీటర్లకు మించ ... సంబంధిత పత్రాలను ఆన్‌లైన్లో ... చేయగానే నుడా ఆదేశాలకు ...సంబంధిత పంచాయతీ కార్యద...మతులను మంజూరు చేస్తారు. ... చదరపు మీటర్లపైన ఉన్న స్థలం

...వాదే..

... ఏడాదిన్నర కాలంలో ఏమి ...145 గ్రామాల్లో ఒక్క చోటైనా ...మలు చేస్తామని కూడా చెప్ప... తెచ్చుకొని పెత్తనం చేసేలా ...ం. నుడా ద్వారా గ్రామీణ ...ధనల పేరుతో అడుగడుగునా

...్మాణాలు చేయాలంటే నేరుగా ...అనుమతులివ్వాలి. ఒక్క నివాస ... కాకుండా వ్యాపార సంస్థలకు ... భవనాలు, కొత్తగా వేసి అమ్మ...స రియల్ ఎస్టేట్ లేఅవుట్లు, పరి...సైతం అనుమతులు పొందాల్సి ...త లేఅవుట్లో నిర్మాణానికి ప్లాట్ ...లే అవుట్ నంబర్, సర్వే నంబర్, ...ు, ప్రాంతం పేరును పొందుప...దస్తావేజుల ప్రకారం స్థల విస్తీ...న్ ప్రకారం స్థల వైశాల్యం, విని...ని స్థలం, దస్తావేజుల నంబర్, ...రం, తేదీ, సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ పేరు, డాక్యుమెంట్లను అమ్మిన వ్యక్తి, కొన్న వ్యక్తి.. ఇలా వివరాలను పొందుపర్చాలి.

మాస్టర్ ప్లాన్ లేదు.. ప్లాన్ అప్రూవల్‌కు సాఫ్ట్‌వేరే లేదు

నెల్లూరు, చిత్తూరు జిల్లాల పరిధిలో నుడా 1644.17 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉంది. జిల్లాలోని 19 మండలాల పరిధిలో ఉన్న 145 గ్రామాలతో పాటు నెల్లూరు కార్పొరేషన్, కావలి, గూడూరు, సూళ్లూరుపేట మున్సిపాల్టీలు, నాయుడుపేట నగర పంచాయితీలు ఉన్నాయి. చిత్తూరు జిల్లాలోని సత్యవేడు, వరదయ్యపాలెం మండలాల్లోని 11 గ్రామాలూ ఉన్నాయి. అయితే ఇప్పటి వరకు నుడాకు మాస్టర్‌ప్లానే లేదు. వాస్తవానికి మాస్టర్ ప్లాన్‌లో నివాస ప్రాంతాలు, రోడ్లు, ఖాళీ ప్రదేశాలు, నిర్దిష్టమైన కొలతలు, ప్రభుత్వ, ప్రైవేట్ భూములు, పారిశ్రామిక ప్రాంతాలు ఉంటాయి. ప్రణాళికబద్ధంగా పట్టణీకరణ, ప్రజలకు మెరుగైన వసతులతో పాటు పర్యావరణాన్ని వృద్ధి చేయడం నుడా లక్ష్యం. నివాసయోగ్య ప్రాంతాలుగా ప్రైవేట్, ప్రభుత్వ భూములను అభివృద్ధి చేయడం ద్వారా పట్టణీకరణకు సరికొత్త సొగసులు అద్దాలనేది లక్ష్యం. పారిశ్రామికీకరణకు దోహదపడి ఉపాధి అవకాశాల కల్పించాలి. ఇవన్నీ జరగాలంటే మాస్టర్‌ప్లాన్ తప్పనిసరి. అయితే ప్రక్రియను ఇప్పటికీ మొదలుపెట్టలేదు. ఓ కన్సల్టెన్సీకి మాస్టర్‌ప్లాన్ రూపొందించే పనిని అప్పగించాలని యత్నాలు చేయగా, వారు రూ.ఆరు కోట్లు అడిగారు. నుడా మాస్టర్‌ప్లాన్ సిద్ధం చేసిన తర్వాత కొలతలు, హద్దుల్లో స్పష్టత వస్తుంది. ఇక ప్లాన్‌ను ఆన్‌లైన్లో అప్‌లోడ్ చేసుకోవాలనేది మరో నిబంధన. అయితే అసలు నుడా వద్ద సాఫ్ట్‌వేర్ నేటికీ సిద్ధంగా లేదు. వీటిని సిద్ధం చేయకుండానే పల్లెల్లో ఇళ్లు, భవనాలను నిర్మించుకోవాలంటే అనుమతులు తప్పనిసరనే నిబంధనతో అయోమయం నెలకొంది.

నుడా పరిధిలోని గ్రామాలు

- కావలి: గౌరవరం, ఆనెమడుగు, రుద్రకోట
- జలదంకి: జమ్మలపాళెం
- బోగోలు: బిట్రగుంట, బోగోలు, అల్లిమడుగు, కోవూరుపల్లి
- దగదర్తి: దామవరం, అనంతవరం, కేకే గుంట, ఉలవపాళ్ల
- అల్లూరు: బట్రకాగొల్లు, నార్త్ ఆములూరు
- కొడవలూరు: బొడ్డువారిపాలెం, కొత్తవంగల్లు, గండవరం, యల్లాయపాళెం, అల్లూరుపాడు, నార్త్ రాజుపాళెం, రామన్నపాళెం, మానేగుంటపాడు, కొడవలూరు, గుండలమ్మపాళెం, తలమంచి
- కోవూరు: కోవూరు, లేగుంటపాడు, పాటూరు, గంగవరం, పోతిరెడ్డిపాళెం, పడుగుపాడు, ఇనమడుగు
- నెల్లూరు: దేవరపాళెం, అక్కచెరువుపాడు, మన్నవరప్పాడు, ఆమంచర్ల, దొంతాలి, కాకుపల్లి - 1, కాకుపల్లి - 2, పెనుబర్తి
- తోటపల్లిగూడూరు: చిన్నచెరుకూరు, వరిగొండ
- ముత్తుకూరు: పిడతాపోలూరు, బ్రహ్మదేవి, సర్వేపల్లి - 5, ఆముదలపాడు, వల్లూరు, పైనాంపురం, నేలటూరు, మామిడిపూడి, వల్లూరు కండ్రిగ, మోళ్లూరు, నారికేళ్లపల్లి, ఈపూరు -1 బీ, ముత్తుకూరు, కృష్ణపట్నం
- వెంకటాచలం: కుంకుంపూడి, కసుమూరు, కందలపాడు, అనికేపల్లి, నాగులవరం, కాకుటూరు, కనుపూరు - 1, కనుపూరు - 2, ఇడిమిపల్లి, సర్వేపల్లి - 1, కాంతిపల్లి, సర్వేపల్లి - 2, సర్వేపల్లి - 3, సర్వేపల్లి - 4, పుంజులూరుపాడు
- మనుబోలు: చెరుకుమూడి, ముద్దిమూడి, బండేపల్లి, అనుపల్లిపాడు, మనుబోలు, పేడూరు, కాగితాలపూరు, వెంకన్నపాళెం, గురువిందపూడి
- గూడూరు: గూడూరు తూర్పు, నేలటూరు
- చిల్లకూరు: చిల్లకూరు, తీపనూరు, ఓడూరు, బూదనం, నెలబల్లి, కడివేడు, ముత్యాలపాడు, నెక్కలకాలువ
- ఓజిలి: పెద్దపరియ, రాచపాళెం, పినపెరియపాడు, జోష్యులవారికండ్రిగ, రాజుపాళెం, వాకాటివారి కండ్రిగ, కొత్తపేట, వెంకటరెడ్డిపాళెం
- నాయుడుపేట: తిమ్మాజీకండ్రిగ (పల్లి), వడ్డిగుంట కండ్రిగ, జువ్వలపాళెం, కారుమంచివారిపల్లి, పాడూరు, వెన్నమల, మర్లపల్లి, అయ్యపరెడ్డిపాళెం, కల్లిపేడు, పండ్లూరు
- దొరవారిసత్రం: నెలబల్లి, ఏకొల్లు, తల్లంపాడు, బురదమడుగు, మావిళ్లపాడు, నేలపట్టు, అక్కరపాక, మేలుపాక, అయ్యపాళెం, మినుమలమూడి
- సూళ్లూరుపేట: నాదెళ్లవారికండ్రిగ, నూకలపాళెం, సర్వారెడ్డి కండ్రిగ, కోటపోలూరు, సామంతమల్లాం, ఆబాక, జంగాలపల్లి, కొమ్మినేనిపల్లి, మన్నేముత్తేరి, పందలగుంట, దేగలపాళెం, గోపాలరెడ్డిపాళెం, కుదిరి, కుదిరి కండ్రిగ, కుదురు చెరువు నరసింహుని గుంట
- తడ: కాదలూరు, వెండ్లూరుపాడు, మాంబట్టు, కొండూరు, పులివేంద్ర, అక్కంపేట, గొల్లలమాలువు, గ్రద్ధగుంట, అండగుందల, తడ కండ్రిగ, తడ, పూడి





కల్పవృక్ష వాహన సేవలో వెంకయ్యస్వామి

వెంకయ్యస్వామి ఆరాధనోత్సవాలు ప్రారంభం

గొలగమూడి(వెంకటాచలం):

వెంకటాచలం మండలం గొలగమూడిలోని భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి 35వ ఆరాధన మహోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం నిత్యపూజ అనంతరం గణపతి పూజ, స్వస్తివాచనం, అంకురార్పణ, దీక్షావస్త్రధారణ, కంకణధారణ, కలశస్థాపన, శిఖర సంప్రోక్షణతో ఆరాధనోత్సవాలను ప్రారంభించారు. ఉత్సవాల్లో భాగంగా తొలిరోజు సర్వభూపాల వాహనంపై వెంకయ్యస్వామిని ఆశీనులు చేసి ప్రత్యేక పుష్పాలంకరణ చేశారు. మేళతాళాలు, మంగళవాయిద్యాలతో గ్రామంలోని అన్ని వీధుల్లో ఉత్సవం నిర్వహించారు. భక్తులు పాల్గొని ఓం నారాయణ.. ఆది నారాయణ అంటూ భజనలు చేశారు. గ్రామంలోని మహిళలు కొబ్బరికాయలు కొట్టి స్వామివారిని దర్శించుకున్నారు. సర్వభూపాల వాహనసేవకు గొలగమూడి గ్రామస్తులు ఉభయకర్తలుగా వ్యవహరించారు. ఆశ్రమ ఈఓ బాలసుబ్రహ్మణ్యం పర్యవేక్షించారు.

వేడుకగా కల్పవృక్ష వాహనసేవ

కల్పవృక్ష వాహనసేవను శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. అనంతరం కళాదీప్తి డ్యాన్స్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో వెంకయ్యస్వామి విద్యాలయ చిన్నారులు శాస్త్రీయ నృత్యప్రదర్శనలతో అలరించారు.

ఆరాధనోత్సవాల్లో నేడు

వెంకయ్యస్వామి ఆరాధనోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం హనుమంతసేవను నిర్వహించనున్నారు. రాత్రి 9 గంటలకు చంద్రప్రభ వాహనసేవ జరగనుంది.



చిన్నారుల కోలాట ప్రదర్శన

పోర్టులో భారీ క్రేన్ పరికరాలు


ట్రాలీలో తరలిస్తున్న భారీ క్రేన్ పరికరాలు

ముత్తుకూరు: కృష్ణపట్నం పోర్టులో లంగరు వేసిన ఓ నౌక నుంచి భారీ క్రేన్ పరికరాలను శుక్రవారం తీసుకొచ్చారు. సుమారు 190 అడుగుల పొడవున్న క్రేన్ పరికరాలను ప్రత్యేక ట్రాలీలో పోర్టు బైపాస్‌రోడ్డులోని గ్రానైట్ యార్డు వద్దకు తరలించారు. ఈ భారీ క్రేన్ పరికరాలు జపాన్ నుంచి దిగుమతి జరిగినట్లు పోర్టు వర్గాలు తెలిపాయి. భారీ గ్రానైట్ బండలను లోడ్ చేసే నిమిత్తం ఈ క్రేన్‌ను ఉపయోగిస్తారని సమాచారం.

బంగారు సరుడు అపహరణపై ఫిర్యాదు

నెల్లూరు సిటీ : పెయింటింగ్ చేయడానికి వచ్చిన ఇద్దరు వ్యక్తులు తమ ఇంట్లో బంగారు సరుడు అపహరించారని బాధితుడు ఐదో నగర పోలీసులకు ఫిర్యాదు చేశారు. నగరంలోని బీవీనగర్‌లోని సిద్ధార్థ స్కూల్ సమీపంలో పేరుబోట్ల సత్యనారాయణ కుటుంబం ఉంది. బుధవారం ఇంట్లో పెయింటింగ్ పని కోసం సురేష్, హేమంత్ అనే ఇద్దరు వ్యక్తులు వచ్చారు. సత్యనారాయణ భార్య హ్యాండ్ బ్యాగ్‌ను బెడ్‌రూమ్‌లో ఉంచారు. అయితే బ్యాగ్‌లో పెట్టిన 48 గ్రాముల బంగారు చైన్ కనిపించ లేదు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఐదో నగర పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నెక్లెస్‌లు చోరీకి గురైనట్టు ఫిర్యాదు

నెల్లూరు సిటీ : బెడ్ రూమ్‌లో ఉంచిన తన భార్య హ్యాండ్ బ్యాగ్‌లోని రెండు బంగారు నెక్లెస్‌లు చోరీకి గురైనట్లు బాధితుడు ఐదోనగర పోలీసులకు శుక్రవారం ఫిర్యాదు చేశాడు. బీవీనగర్‌లోని మదర్‌థెరిస్సా రోడ్డులో నివాసం ఉండే భాస్కర్ తన భార్యతో కలిసి గురువారం చెన్నైలోని బంధువుల ఇంట్లో వివాహానికి హాజరై తిరిగి శుక్రవారం ఇంటికి చేరుకున్నారు. భాస్కర్ భార్య హ్యాండ్‌బ్యాగ్‌ను బెడ్‌రూమ్‌లో పెట్టింది. అయితే కొంతసేపటి తర్వాత బ్యాగును తెరిచి చూడగా అందులోని నెక్లెస్‌లు కనిపించలేదు. దీంతో భాస్కర్ తన ఇంట్లో పనిమనిషి సుప్రజపై అనుమానం ఉన్నట్లు పోలీసులకు తెలిపారు. సీఐ మంగారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్



■వేథిక్ మ్యాథ్స్, హ్యాండ్ రైటింగ్, పర్సనాలిటీ డెవలప్‌మెంట్, మెరిట్ కోర్సులు, స్కూల్స్ వ్యక్తుల కోసం ట్రైనింగ్ ఇవ్వబడును. సంప్రదించండి: సెల్: 09866784298. [N-878357]

■DDE: ఎట్టి విద్యార్హత లేకుండా 18సం॥ నిండిన వారికి ఎలిజిబిలిటి టెస్ట్ ద్వారా డైరెక్ట్‌గా డిగ్రీ మరియు ఒకే సం॥లో 10th & Inter. SVR కాలేజ్, చాకలి వీధి, నెల్లూరు. ఫోన్: 88853 36491. [NA-9689]

ADMISSIONS

■మా డైట్ కళాశాలలో 2016 – 2018 మేనేజ్‌మెంట్ సీట్లు కలవు. 2 సం॥ల ఫీజు 30,000/–. వివరాలకు సంప్రదించండి: 9494346089, 9246421544 [N-878368]

COMPUTER EDUCATION

■కంప్యూటర్ శిక్షణ: కేవలం 45రోజుల్లో నేర్చుకొని ఉద్యోగంపొందవచ్చును.కోర్సు:ఆఫీస్‌అసిస్టెంట్స్, GST Tally హార్డ్‌వేర్ & నెట్‌వర్కింగ్, తెలుగు టైపింగ్ DTP. Ph: 88013 06394. [N-878177]



■పుణ్య స్థలము అయిన కసుమూరు గిరిజనవాడ నందు ప్రభుత్వంచే హౌస్ ప్లాట్స్ అనుగుణంగా ఉన్నవని పేర్కొనుచూ ఎకరం 1కి 29,04,000/– ధర ప్రభుత్వంచే నిర్ణయింపబడిన సర్వే నెంబర్లు 4/1, 4/2, 4/3 మరియు 5/2 లలో 7 ఎకరముల పక్కా పట్టా అయిన పొలము డెవలప్‌మెంట్‌కు లేదా అమ్మబడును. ఆసక్తికల్గిన వారు వివరాలకు సంప్రదించండి : 99484 51878, 94935 41797. [NA-7164]

FLAT FOR SALE

■పొదలకూరు రోడ్డు, పద్మావతి సెంటర్‌లో ఓం శ్రీ వెంకయ్య స్వామి ఇ-హోమ్ నందు 738 Sqft. ఫ్లాట్: 302, సింగిల్ BR, కబోర్డ్, కారు పార్కింగ్‌తో ఫ్లాట్ అమ్మబడును. 9989210100 [N-878365]

PLOT FOR SALE

■చిల్డ్రన్స్ పార్క్, సింహపురి హాస్పిటల్ వెనుక ఇళ్ళ మధ్యకొని అనువైన ప్లాట్లు కలవు అం॥ 54 వేలు, విపిఆర్ కళ్యాణ మండపం వెనుక అం॥ 24 వేలకే మీ సొంతం స్పాట్ రిజిస్ట్రేషన్ 90102 13107. [N-878249]

■అం॥ 35000లకే నెల్లూరు కార్పొరేషన్‌లో ఇల్లు కట్టుకొనుటకు 20 అడు॥లలో త్రాగు నీరు, తారు రోడ్లతో DTCP ప్లాట్లు 75% బ్యాంక్‌లోనుతో Rtd. Govt.ఉద్యోగులకు రాయితీ. 7660000348 [NA-6496]

■నెల్లూరు,వెంకటాచలం,కసుమూరు,పొదలకూరు 4 లైన్ల రింగ్ రోడ్డుకి ఆనుకొని క్రికెట్ స్టేడియం, నగరవనం, సినీ స్టూడియో, ఇండస్ట్రీయల్ పార్క్ దగ్గర 1,50 వేలకే ప్లాట్JMR. Ph: 76619 29417 [NA-7178]

■ఆత్మకూర్ బస్టాండ్ నుండి 6కి.మీ. దూరంలో 4 రోడ్లు జంక్షన్‌కు, నరుకూరు సెంటర్ గేటెడ్ కమ్యూనిటీ డిటిసిపి అప్రూవ్డ్ అనుకూలమైన ధరలో. 80% బ్యాంక్ లోన్. 8008615946. [NA-7180]

■కొవ్వూరు నుండి పాటూరు మధ్య డిటిసిపి లేఅవుట్ నందు ఇళ్ళ ప్లాట్స్ అమ్మకమునకు కలవు. సంప్ర: జె.పి.ఎం. డెవలపర్స్, నెల్లూరు. 8985582342, 9985885801 [NA-7189]

■DTCP అప్రూవ్డ్ న్యూ లే అవుట్ రెడ్ హిల్స్/ ఆరణి బజార్ రోడ్, తెలుగు కాలనీ వద్ద, 600–2400 Sft. ఆఫర్ రేటు, 70% బ్యాంక్ లోను. ఫోన్: 9176659235. [H-785932]

FOR SALE

■ Restaurant For Sale. Andhra Mirchi Family Restaurant in Tirupati. Adress: D.R Mahal Road, Nearby Bus Stand & Railway station.✆ 9010500017. [T-402]



ASTROLOGY

■జరిగింది, జరగబోయేది, జరగబోతుంది, ప్రేమ, కోర్టు, కుటుంబ ఏ సమస్యలు ఉన్న ముఖం చూసి జ్యోతిష్యం చెప్పబడును. సంప్ర : రాజు కోయదొర, సిరిమల్లీ ఫ్లెక్స్ ప్రక్కన, నెల్లూరు ✆ 99599 23006 [B-0047]

■శ్రీ రాఘవేంద్ర జ్యోతిష్యాలయం. పవిత్ర క్షేత్రం కాశీలో వాక్కుసిద్ధి, మంత్రసిద్ధి పొందిన శ్రీ రాఘవేంద్ర సిద్ధాంతి గారు మీ బొటనవేలు, హస్తరేఖలు ద్వారా ఎటువంటి సమస్యలైనా శాశ్వత పరిష్కారం చూపబడును. శ్రీ రాజరాజేశ్వరి గుడి ఎదురుగా, నెల్లూరు. 96522 26193. [NA-7181]

COMPUTERS



BUSINESS OFFER

■పేపర్ & థర్మాకోల్ ప్లేట్స్, తయారు చేయు హైడ్రాలిక్ – ఆటోమెటిక్ మిషన్లు ఆఫర్ రేట్లలో అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైనది కొంటాం. శ్రీ సాయిలక్ష్మీ – 79954 35872 [R-143]

GOLD FINANCE

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 79933 17340 [B-6184]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 81421 30517 [B-6185]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 95739 44799 [B-0059]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 99088 18688 [B-513]

■Gold Netic- బంగారం బ్యాంకులో, ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి కొనబడును. మరియు మీపాత బంగారం కొనబడును. సంప్ర॥ ✆ 9642796420, 9642796421 [O-595421]

HEALTH CARE

■డిప్రెషన్, నత్తి, భయాలు, నిద్రలేమి, మెమొరి, ఏకాగ్రత, పీడకళలు, OCD, ADHO, అన్ని రకాల మానసిక, సెక్స్ సమస్యల పరిష్కారం. స్నేహ కౌన్సిలింగ్. 9346607090 [N-878233]

WEIGHT LOSS

■5 వారాలలో డైట్ లేకుండా 8–10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్ట సైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళ నొప్పులు తగ్గుతాయి. ఫోన్: 7207923770. [HA-14248]

TOURS & TRAVELS

■తేది -2/9 గోవాటూర్ 3రో.4,500/–, 10/9, 14/9,18/9కావేరి పుష్కరాలు3రో. 3,500/– (తమిళనాడు),18/9కావేరిపుష్కరాలు5రో. 5,500/– (కర్ణాటక). InfiTurism, Tirupati, 7730810126. [T-845980]



■**Wanted Teachers for LKG, UKG,** English Fluency is Must. B.V. Nagar Nellore. Cont: 91771 61737, 94901 52647. [NA-1216]

■**We are looking for** Experienced Web Designer in Java / PMP / Word Press. Attractive Remuneration will be given. Cell: 9396535599. [N-878246]

■**Wanted Computer Operators.** Computer Work. Qlf: Minimum Computer Knowledge. Sal: 6000/- to 10,000/- Any info: 9100358988. Vedayapalem (Nellore). [NA-7183]

■ **Wanted Female Telecallers,** Receptionists, Sales Executives, Advisors. Q : Degree, Min. 2 yrs Relevant Experience. ✆ 99085 42222 [B-1207]

■**Wanted Customer Relation Officer** (Female) & Marketing Executives (Male). Qlf: Inter above, Opp. Nippo, Nlr. 9000144918, 7702027498 [NA-1215]

■నెల్లూరు Nippo Center AP Online & Online Services నందు పని చేయుటకు సిబ్బంది కావలెను. జీ: 6000/– సంప్ర: 99638 25962. [N-614694]

■లేడీస్ వర్క్ చేయడంలో అనుభవజ్ఞులైన కట్టింగ్ మాస్టర్ మరియు టైలర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. సెల్: 9494700713, 8639182541. [N-847543]

■ప్రముఖ బ్యాంకింగ్ కో–ఆపరేటు సొసైటీ నందు పనిచేయుటకు ఏజెంట్స్ కావలెను. అనుభవము కల్గిన LIC,Bank,పోస్టల్ ఏజంట్స్‌కు ప్రాధాన్యత. సంప్ర:99855 61323. [N-878229]

■నెల్లూరు జిల్లా మీనాక్షి పవర్‌ప్లాంట్‌లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, సెక్యూరిటీ సూపర్‌వైజర్స్, SOలు కావలెను. 8 గం॥, మంచి జీతం + ఉచిత రూమ్స్ కలవు. 94926 34281. [N-847540]

■బొల్లినేని హాస్పిటల్ ఎదురుగా HPCL పెట్రోల్ బంకులో నైట్ షిఫ్ట్‌లో పని చేయుటకు అబ్బాయిలు కావలెను. టైమింగ్: 8 PM - 9 AM జీ : 8500/– సంప్ర: 97057 12352. [N-878168]

■ప్రముఖ ఆఫీసునందు కంప్యూటర్ ఆపరేటర్, కలక్షన్ ఎగ్జిక్యూటివ్స్, టెలీకాలర్స్, రిసెప్షనిస్ట్, హెల్పర్స్, జీతం : 8000 నుండి 10,000. వివరాలకు సంప్ర: 84639 29141. [N-878242]

■HDFC బ్యాంక్ ఆథరైజ్డ్ ఏజెన్సీ అయిన SSV Associates నందు పర్సనల్ బిజినెస్ లోన్స్ కొరకు టెలీకాలర్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. 8340900666 [N-878247]

■గ్రీన్ చిల్లి ఫ్యామిలీ రెస్టారెంట్ చిల్డ్రన్స్ పార్క్ రోడ్డు అపోలో హాస్పిటల్ దగ్గర, హోటల్ నందు పనిచేయుటకు అనుభవంకల్గిన వెయిటర్స్ కావలెను. సంప్ర: 99080 50805, 94907 64443. [N-878248]

■జాబ్ మేళా: డేటా ఎంట్రీ ఆపరేటర్స్, టెలీకాలర్స్, ఫొటోషాప్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్రదించండి: 8099944495, 9399952221. [NA-7127]

■రిలయన్స్ కమ్యునికేషన్‌కు సేల్స్ & సర్వీస్ చేయుటకు డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. రామలింగాపురం, నెల్లూరు. వివరాలకు సంప్ర : 95051 51257, 79899 69929. [NA-7176]

■బిజినెస్ ఏజెంట్స్ : అందంగా, ఆకర్షణీయంగా E/T మాట్లాడే M/Fఏజెంట్స్–10,టెలీకాలర్స్–2, టీమ్ లీడర్స్–2, అర్జెంట్‌గా కావలెను. జీతం: 7000 to 10,000/– సెల్: 83676 93824. [NA-7177]

■నెల్లూరు టౌన్‌లో ప్రముఖ సంస్థ నందు మార్కెటింగ్ చేయుటకు సూపర్‌వైజర్స్ కావలెను. అర్హత : 10th జీతం: 10000+ పెట్రోల్ అలవెన్సు. సెల్: 98660 10664. [NA-7192]

■మాఫైనాన్స్‌ఆఫీసు కావలి,కలిగిరి,వింజమూరు, కోట పరిసర ప్రాంతాలలో సేల్స్ ఎగ్జిక్యూటివ్స్‌గా పని చేయుటకు అభ్యర్థులు కావలెను. వివరాలకు సంప్ర: 76808 80218, 91006 00558. [NA-6857]

■నెల్లూరు గాంధీబొమ్మ సెంటర్‌లో ప్రముఖ షాప్ నందు పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువకులు కావలెను. ఆకర్షణీయమైన జీతం. సంప్రదించండి: 9494752811. [NA-7136]

■డ్రైవర్లు, హెల్పర్లు నెల్లూరుటౌన్‌లో ప్రముఖ వాటర్ ప్లాంట్ నందు పని చేయుటకు కావలెను. జీతం : 8000 to 10000 రూం+ భోజనం ఫ్రీ. 96186 10203, 81439 75773. [NA-7191]

■మా కంపెనీలో మేనేజర్స్‌గా పనిచేయుటకు స్త్రీ/పు॥ కావలెను. అః10th–డిగ్రీ, వః 26సం॥ లోపు, ట్రై-లో ఆకర్షణీయమైన జీతంతో పర్మినెంట్ జాబ్, వసతి కలదు. సంప్రః 73863 81737, 70364 41063 [G-597420]

■SSN డిఫెన్స్ అకాడమి & SSN ఇంజనీరింగ్ ప్రాజెక్ట్ వర్క్ చేయుటకు MBA / B.Tech M/F కావలెను. నెల్లూరు లోకల్ వారికి ప్రాధాన్యత. సంప్ర॥ ✆ 70361 51185, 99515 88535 [O-595434]

■ సిస్టమ్స్ గ్రూప్ కం॥ నందు పనిచేయుటకు 37మంది కావలెను. వ: (18–30), అ: (10th - P.G.) సంపా: 9000 – 20,000/–. Cont: రజని. 90323 23256, 73962 73787 [V-353]

■ ప్రముఖ DLSP (R) సంస్థలో పర్మినెంటుగా Job చేయుటకు 7,10, ఇంటర్, డిగ్రీ, డిప్లమా చదివిన 18–24 సం॥లోపు యువకులు కావలెను. నోఫీజు, రూంఫ్రీ ✆ 9553527209. [T-863176]

■ హైదరాబాద్‌లో 5*హోటల్స్‌లో సర్వీస్‌బాయ్స్, హెల్పర్స్ కావలెను.జీ॥12 + రూం+ భోజనం సౌకర్యం: సాత్విక(ఎ)ప్రైజెస్ రెజిమెంటల్ బజార్,Sec. Ph: 9030276056, 9010365443 [H-693395]

■Immediatly Joining-ప్రముఖరెస్టారెంట్ నందు పనిచేయుటకుఅనుభవంకల్గినManager కావలెను. అనుభవం బట్టి జీతం + ఇన్‌సెంటివ్ ఇవ్వబడును. మీ బయోడేటాను marsth2eat@gmail.com కు పంపగలరు. సెల్ : 90008 51238. [N-878173]

■DTH-Hub లో పని చేయుటకు టెక్నీషియన్ జీతం : (10 నుండి 12 వేలు) టెలీకాలర్స్ (జీతం 5 నుండి 8 వేలు) కావలెను. విజయమహల్ గేట్ బాక్స్‌టైప్ బ్రిడ్జి దగ్గర మారుతి సర్వీస్ స్టేషన్ ఎదురుగా నెల్లూరు. సంప్ర: 99894 95688. [NA-20]

లక్ష్యాన్ని చేరుకునేనా?

- రోజుకు 200 మందికి ఎంఆర్ వ్యాక్సినేషన్
- ఆపై యాప్‌లో సమాచారం అప్‌లోడ్
- సిబ్బంది కొరతతో తప్పని ఇబ్బందులు

నెల్లూరు(బారకాసు) : సిబ్బంది కొరతతో మీజిల్స్ రూబెల్లా వ్యాక్సినేషన్ ఏఎన్‌ఎంలకు తలకుమించిన భారమైంది. తట్టు, రూబెల్లా వ్యాధుల నివారణకు ఆగస్టు–1వ తేదీ నుంచి వ్యాక్సినేషన్‌ను ప్రారంభించింది ప్రభుత్వం. తొమ్మిది నెలల నుంచి 15ఏళ్లలోపు చిన్నారులకు ఈ వ్యాక్సిన్ తప్పని సరిగా వేయించాలి. అయితే ఏఎన్‌ఎంలు మాత్రం ప్రభుత్వం నిర్దేశించిన టార్గెట్ ఏలా పూర్తి చేయాలో తెలియక తలలు పట్టుకుంటున్నారు. జిల్లా వ్యాప్తంగా 7.23లక్షల మంది పిల్లలకు వ్యాక్సిన్ వేయాల్సి ఉంది. వీరిలో కొందరు పాఠశాలల్లో ఉంటే మరికొందరు బడిబయట ఉన్నారు. ఇప్పటి వరకు అధికారిక లెక్కల ప్రకారం 4,03,543(55.8శాతం) మంది పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. ఆదివారాలు, ఇతర సెలవు దినాలు మినహాయిస్తే మిగిలిన వారందరికీ సెప్టెంబర్ 8వ తేదీలోపు ఎంఆర్ వ్యాక్సిన్ వేయాలి. అయితే ఎట్టి పరిస్థితుల్లోనూ టార్గెట్ పూర్తి చేయలేమని కొందరు ఏఎన్‌ఎంలు చెబుతున్నారు.

తీవ్ర ఒత్తిడిలో వ్యాక్సినేషన్ కార్యక్రమం

ప్రతి ఏఎన్‌ఎం రోజుకు 200మంది పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ వేయాలి. వ్యాక్సిన్‌కు సంబంధించి ఒక్కో ఏఎన్‌ఎం 20వైల్స్ తీసుకెళ్తారు. ఒక దానిలో 5ఎం.ఎల్ చొప్పున వ్యాక్సిన్ పౌడర్ కలుపుకుంటారు. ప్రతి చిన్నారికి 0.5 ఎం.ఎల్ వ్యాక్సిన్ వేయాలి. ఈ వ్యాక్సిన్ వేశాక 30నిమిషాల పాటు అక్కడే వైద్యుల పర్యవేక్షణలో ఉంచుకోవాలి. ఆ వ్యాక్సిన్ వైల్స్‌ను తెరచి ఒక సారి కలిపాక 4 గంటలలోపు వేయాలి. ఆపైన ఆ వ్యాక్సిన్ పనిచేయదు. అలా ఒక గ్రామంలోని స్కూల్లో 17మంది పిల్లలు ఉన్న సందర్భాల్లో మొదటి సారి మిశ్రమం చేసిన వ్యాక్సిన్‌ను 10 మంది పిల్లలకు వేస్తారు. రెండో పర్యాయం కలిపిన వ్యాక్సిన్ ఏడుగురికి వేశాక మరో ముగ్గురికి సరిపడా మిగిలి ఉంటుంది. అటువంటప్పుడు ఏఎన్‌ఎం తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు. నాలుగు గంటల లోపు వ్యాక్సిన్‌ను పిల్లలకు వేయాలి. అందుకోసం పక్క ఊరికి హడావిడిగా పరుగులు తీయాల్సిన పరిస్థితి. ఈ క్రమంలో ఏఒక్క ఏఎన్‌ఎం ఒత్తిడికి గురై నిర్లక్ష్యం చేసినా ప్రమాదమేనని వైద్యులు చెబుతున్నారు. ఇలాంటి కార్యక్రమాల్లో ఒత్తిడిని అధిగమించాలంటే ఖాళీగా ఉన్న ఏఎన్‌ఎం, వైద్యుల పోస్టులను భర్తీ చేయాల్సిన అవసరం ఉంది.

అప్‌లోడింగ్ అదనపు పని

పిల్లలకు వ్యాక్సిన్ వేయటానికి ఇబ్బంది లేదని, ఆ తరువాత నిర్వహించాల్సిన విధులే ఇబ్బందికరంగా మారుతున్నాయని డాక్టర్లు, ఏఎన్‌ఎంలు చెబుతున్నారు. జిల్లా వ్యాప్తంగా 14సామాజిక ఆరోగ్య కేంద్రాలు, 75ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 477సబ్‌సెంటర్లు, 12ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాలు(అర్బన్ హెల్త్ సెంటర్లు) ఉన్నాయి. ప్రతి సబ్‌సెంటర్‌లో ఇద్దరేసి ఏఎన్‌ఎంలు తప్పనిసరి. అనేక సబ్‌సెంటర్లలో ఒక్కరే విధులు నిర్వహించే పరిస్థితి ఉంది. ఏఎన్‌ఎంకు సపోర్టుగా ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు ఉంటారు. ఎంఆర్ వ్యాక్సిన్ వేశాక ప్రతి ఒక్కరి పూర్తి వివరాలు బీఎంహెచ్‌వీటి యాప్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంది. ఇలా ఒకరికి 10నిమిషాల సమయం పడుతోంది. మారుమూల గ్రామాల్లో నెట్ సిగ్నల్ అందకపోతే అర గంట, గంట సమయం కూడా పడుతున్నట్లు తెలిసింది.



ఓ ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థికి ఎంఆర్ వ్యాక్సిన్ వేస్తున్న ఏఎన్‌ఎం

ఎంఆర్ వ్యాక్సిన్‌కు ప్రత్యేక యాప్

- ప్రతి ఏఎన్‌ఎంకు ఒక పాస్‌వర్డ్

నెల్లూరు(అర్బన్): ఎంఆర్ వ్యాక్సినేషన్‌కు సంబంధించి ప్రభుత్వం ప్రత్యేక యాప్‌ను విడుదల చేసిందని డైరెక్టర్ ఆఫ్ హెల్త్ అరుణ కుమారి , కుటుంబ ఆరోగ్య సంక్షేమ శాఖ అధికారులు తెలిపారు. ఈ మేరకు విజయవాడ నుంచి శుక్రవారం కలెక్టరేట్‌లో వైద్య శాఖ జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ యాప్‌ను ప్రతి ఏఎన్‌ఎం డౌన్‌లోడ్ చేసుకుని తన పరిధిలోని చిన్నారులు, స్కూల్, అంగన్‌వాడీ విద్యార్థుల వివరాలను నమోదు చేయాలని కోరారు. ఇందుకోసం ప్రతి ఏఎన్‌ఎంకు ఒక పాస్‌వర్డ్ ఇస్తున్నట్లు తెలిపారు. దీని ఉద్దేశ్యం ఎంఆర్ వ్యాక్సినేషన్ పక్కాగా వందశాతం పూర్తిచేయడమేనన్నారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో డీఎంహెచ్‌ఓ డాక్టర్ వరసుందరం, ప్రోగ్రామింగ్ ఆఫీసర్లు డాక్టర్ సుబ్బరాజు, స్టాటిస్టికల్ అధికారి రఫీ తదితరులు పాల్గొన్నారు.

కనీస పింఛను రూ.6వేలు ఇవ్వాలి



సంఘం జీవితకాల అధ్యక్షుడు దశరథరామిరెడ్డిని సన్మానిస్తున్న సభ్యులు

నెల్లూరు(బృందావనం): విశ్రాంత, పార్ట్‌టైమ్ గ్రామ రెవెన్యూ అధికారులకు ప్రభుత్వం నుంచి కనీస పింఛను రూ.6వేలు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రిటైర్డ్, పార్టుటైమ్ విలేజ్ రెవెన్యూ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డీవీ సుబ్బారావు కోరారు. స్థానిక పురమందిరం ప్రాంగణంలోని వర్ధమాన సమాజంలో శుక్రవారం రాష్ట్ర సంఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వీఏఓలు, పార్ట్‌టైం వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శుల మరణానంతరం వారి కుటుంబ సభ్యులకు, జీఓ నంబరు 10 ప్రకారం నెలకు రూ.2వేలు పింఛను ఇస్తున్నారన్నారు. అయితే ఈ మొత్తాన్ని రూ.6వేలకు పెంచాలని కోరారు. తనవంతు తోడ్పాటు అందించిన రాష్ట్ర రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లుకు ధన్యవాదాలు తెలిపారు. దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కావాలంటే సంఘం మరింత బలోపేతం కావాలన్నారు. ఈ సందర్భంగా సంఘం జీవితకాల అధ్యక్షుడు దేవళ్ల దశరథరామిరెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కేవీ రమణ, ప్రకాశం జిల్లా అధ్యక్షుడు కె.వెంకటస్వామి, సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దూడల వెంకయ్య, మలిశెట్టి రామ్మూర్తి పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శి అక్రమాలపై విచారణ



మాట్లాడుతున్న డీఎల్‌పీఓ శ్రీనివాసరావు

కోవూరు : కోవూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం కావలి డీఎల్‌పీఓ శ్రీనివాసరావు విచారణ చేపట్టారు. ఇటీవల పంచాయతీ కార్యదర్శి ఎన్.మురళీమోహన్‌పై ఏసీబీ అధికారులు కేసు నమోదు చేశారు. దీనికి సంబంధించి మురళీమోహన్ కోవూరులో పనిచేసిన కాలంలో ఎన్ని బిల్డింగ్ ప్లాన్‌లకు అప్రూవల్ ఇచ్చారు, వారి నుంచి ఎంత నగదు వసూలు చేశారన్న విషయంపై బహిరంగ విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుగురు మాత్రమే విచారణలో వివరాలు వెల్లడించినట్లు తెలిపారు. ఇందుకు సంబంధించి 150 మందికి నోటీసులు జారీచేసినట్లు తెలిపారు. శనివారం కూడా విచారణ జరగనుందన్నారు.

గృహహింసపై ఫిర్యాదు

పొదలకూరు(సర్వేపల్లి) : భర్త రెండో పెళ్లి చేసుకుని కాపురం పెట్టి, గృహహింసకు పాల్పడుతున్నాడని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు శుక్రవారం కేసునమోదు చేశారు. ఎస్సై అల్లూరు జగత్ సింగ్ కథనం మేరకు.. పొదలకూరు రామ్‌నగర్ గేటు సెంటరుకు చెందిన కరీంబాషాకు చేజర్లకు చెందిన ఎస్‌కే రషీదాకు వివాహమైంది. ఈ క్రమంలో కరీంబాషా తన మాజీ భార్య షబ్నాను తిరిగి తీసుకు వచ్చి కాపురం చేస్తున్నాడు. ఇదేమని ప్రశ్నించిన రషీదాను గృహహింసకు గురిచేస్తుండటంతో బాధితురాలు భర్తతో పాటు బంధువులు నూర్‌బాషా, దౌలత్, మస్తానమ్మ, ఖాదర్‌సాహెబ్‌లపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.

నర్సారెడ్డి కాలనీలో..

పొదలకూరు పట్టణం నర్సారెడ్డి కాలనీకు చెందిన బి.నాగభూషణమ్మకు రాపూరు మండలం జోరేపల్లి గ్రామానికి చెందిన రామసుబ్బయ్యకు వివాహమైంది. అయితే రామసుబ్బయ్య మరో మహిళలను వివాహమాడటంతో నాగభూషణమ్మ శుక్రవారం మరిది ప్రసాద్, అత్త రమణమ్మ, భర్త గృహహింసకు పాల్పడుతున్నట్లు పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఎస్సై జగత్‌సింగ్ కేసునమోదు చేశారు.

విచారణకు క్రికెట్ బెట్టింగ్ రాయుళ్లు

గూడూరు: పట్టణంలో క్రికెట్ బెట్టింగ్‌లకు పాలఎడుతున్న కొందరిని శుక్రవారం రాత్రి అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు గూడూరు 1వ నగర ఎస్సై ఎ.సుధాకర్ తెలిపారు. వీరిని పూర్తి స్థాయిలో విచారించి, బెట్టింగ్‌లకు పాల్పడుతున్న మరికొందరిని అదుపులోకి తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

పోలీస్ వ్యవస్థలో సాంకేతికత అవసరం

ఎస్పీ పీహెచ్‌డీ రామకృష్ణ



జ్ఞాపికను అందుకుంటున్న ఎస్పీ రామకృష్ణ

వెంకటగిరి, వెంకటగిరిరూరల్: పోలీస్ వ్యవస్థలో సాంకేతికత అవసరమని ఎస్పీ పీహెచ్‌డీ రామకృష్ణ పేర్కొన్నారు. మండలంలోని వల్లివేడు సమీపంలోని 9వ బెటాలియన్‌లో 258 మంది ఆర్మ్‌డ్ కానిస్టేబుళ్లకు శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలోనే టెక్నికల్ పోలీసింగ్‌లో ఏపీ మొదటిస్థానంలో ఉందని తెలిపారు. విజయవాడ సిటీ, విశాఖపట్నం సిటీ, రూరల్ పరిధిలో విధులకు ఎంపికైన కానిస్టేబుళ్లకు ఇక్కడ శిక్షణ ఇవ్వడం హర్షణీయమన్నారు. అంతకు ముందు ఎస్పీకి బెటాలియన్ కమాండెంట్ ఎల్ఎస్ పాత్రుడు ఘన స్వాగతం పలికారు. అనంతరం జ్ఞాపికను అందజేశారు. అడిషనల్ కమాండెంట్ రామారావు, అసిస్టెంట్ కమాండెంట్ పీఎన్‌పీ ప్రసాద్, డీఎస్పీలు ఎల్‌వీ శ్రీనివాసరావు, ఎస్.అరీఫుల్లా తదితరులు పాల్గొన్నారు.

ఎర్రచందనం టాస్క్‌ఫోర్స్‌తో సత్ఫలితాలు

ఎర్రచందనం అక్రమరవాణాను అరికట్టేందుకు ప్రయోగాత్మకంగా కూంబింగ్, టాస్క్‌ఫోర్స్ బృందాలు ఏర్పాటు చేయడంతో సత్ఫలితాలు సాధించినట్లు ఎస్పీ పీహెచ్‌డీ రామకృష్ణ పేర్కొన్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌ను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భం గా ట్లాడుతూ ఓఎస్‌డీ, ఇద్దరు సీఐలు, ఇంటలిజెన్స్, నేరవిచారణ, పరిశోధన, సాంకేతిక పరిజ్ఞానం కలిగిన విభాగాల నుంచి 30 మంది కానిస్టేబుళ్లతో కూడిన టాస్క్‌ఫోర్స్ బృందం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకూ చెన్నై తదితర ప్రాంతాల్లో నేపాల్, చైనా దేశాలకు చెందిన స్మగ్లర్‌లతో పాటు స్థానికంగా 12 కేసులతో సంబంధం ఉన్న 118 మంది స్మగ్లర్లను అరెస్టు చేశామని తెలిపారు. బెట్టింగ్ కేసులతో సంబంధం ఉన్న వారిని విడిచిపెట్టబోమన్నారు. వెంకటగిరి గ్రామశక్తి పోలేరమ్మజాతరకు హాజరయ్యే భక్తుల భద్రతకు చేపట్టాల్సిన చర్యలపై అధ్యయనం చేస్తామన్నారు. వెంకటగిరి పోలీస్‌స్టేషన్‌లో సిబ్బంది ఖాళీలను భర్తీ చేసి, రూరల్‌పోలీస్‌స్టేషన్ ఏర్పాటుపై ఉన్నతాధికారులకు నివేదిక పంపుతామని తెలియజేశారు. వెంకటగిరి సీఐ శ్రీనివాసరావు, ఎస్సై కొండపనాయుడు, డక్కిలి, బాలాయపల్లి ఎస్సైలు పాల్గొన్నారు.

108 వాహనంలో ప్రసవం

కావలిరూరల్ : కాన్పుకోసం వెళ్తున్న గర్భిణి 108వాహనంలోనే ప్రసవించిన ఘటన కావలిలో శుక్రవారం చోటు చేసుకుంది. వివరాల మేరకు.. కావలి రూరల్ మండలం చెన్నాయపాళెం పంచాయతీ మూలం పాడుకు చెందిన పద్మ గర్భిణి. ఆమెకు పురుటి నొప్పులు రావడంతో 108 వాహనంలో కావలి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్తున్నారు. మార్గ మధ్యలో నొప్పులు అధికమవడంతో వాహనాన్ని దారిలోనే నిలిపివేశారు. దీంతో ఈఎంటీ వెంకటేశ్వర్లు సెంట్రల్ ఆఫీస్‌లో ఉండే ఎమర్జెన్సీ వైద్యులైన ఈఆర్‌సీపీని ఫోన్ ద్వారా సంప్రదించారు. వారి సూచనలతో సురక్షిత ప్రసవం చేశారు.

టీడీపీ, బీజేపీ దొందూ దొందే!

డీసీసీ అధ్యక్షుడు పనబాక కృష్ణయ్య



మాట్లాడుతున్న డీసీసీ అధ్యక్షుడు కృష్ణయ్య

మర్రిపాడు(ఆత్మకూరు): కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ ప్రజాసమస్యల పరిష్కారంలో దొందూ దొందేనని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పనబాక కృష్ణయ్య విమర్శించారు. శుక్రవారం మర్రిపాడులో ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాలనలో ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. కాంగ్రెస్ హయాంలో ఆత్మకూరును అన్ని విధాల అభివృద్ధి చేసినట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో ప్రతి ఇంటికి అభివృద్ధి కార్యక్రమాలు చేరినట్లు పేర్కొన్నారు. సుమారు రూ.3వేల కోట్ల నిధులు నియోజకవర్గానికి మంజూరు చేసినట్లు తెలిపారు. మర్రిపాడు మండలానికి, సోమశిల హైలెవల్ కాలువ ద్వారా సాగు, తాగునీరు అందించేందుకు రూ.1560 కోట్లు, నెల్లూరు – ముంబాయి జాతీయ రహదారి, ఆత్మకూరులో 100 పడకల ఆసుపత్రి, పలు కళాశాలలు కాంగ్రెస్ హయాంలోనే మంజూరైనట్లు పేర్కొన్నారు. 2014 ఎన్నికల్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అబద్ధపు వాగ్దానాలతో గద్దెనెక్కి ప్రజల సంక్షేమాన్ని విస్మరించారని మండిపడ్డారు. 37 నెలలు అధికారంలో ఉన్నా ఇంత వరకు కనీసం ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ఉపాధ్యక్షుడు చేవూరు దేవకుమార్‌రెడ్డి, ఉదయగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి చంచలబాబుయాదవ్, మాట్లాడుతూ ఉదయగిరి పసుపు కుంభకోణంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు రైతుల పేర్లతో రూ.23 కోట్ల నిధులను దోచుకు తిన్నారని, 19 మందిని నిందితులుగా గుర్తించినప్పటికీ వారిపై చర్యలు తీసుకోకపోవడం సమంజసం కాదన్నారు.

గుండెపోటుతో మృతి చెందిన వ్యక్తి గుర్తింపు

నెల్లూరు సిటీ : సైకిల్‌పై వెళ్తూ గుండెపోటుతో బుధవారం రాత్రి మృతి చెందిన వ్యక్తి నాగేశ్వరరావుగా శుక్రవారం పోలీసులు గుర్తించారు. నగరంలోని శ్రీనివాసనగర్‌కు చెందిన గండికోట నాగేశ్వరరావు (52) బుధవారం రాత్రి నాగేశ్వరరావు జీనిగలవీధిలో సైకిల్‌పై వెళ్తూ గుండెపోటుతో అక్కడికక్కడే మృతి చెందాడు. నాగేశ్వరరావు ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు గాలిస్తున్నారు. శుక్రవారం పలు పత్రికల్లో వచ్చిన వార్తలు ఆధారంగా పోలీసులను సంప్రదించారు. దీంతో మృతదేహాన్ని శుక్రవారం కుటుంబ సభ్యులకు అందజేశారు.

అధికారుల దృష్టికి సమస్యలు


సమావేశంలో సమస్యలపై చర్చిస్తున్న నేతలు

నెల్లూరు (టౌన్) : నగరంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని టీడీపీ నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి తెలిపారు. జిల్లా టీడీపీ కార్యాలయంలో శుక్రవారం నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి, జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి కమిటీ చైర్మన్ చాట్ల నరసింహారావు, తెలుగు మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లపాక అనురాధతో కలిసి నగర నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. సెప్టెంబరు 1 నుంచి ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో నాయకులు ధర్మవరపు సుబ్బారావు, దేవరాల సుబ్రహ్మణ్యం, కార్పొరేటర్లు ఎం.మధు, పొత్తూరు శైలజ, ఉచ్చిభువనేశ్వరిప్రసాద్ పాల్గొన్నారు.

కిరోసిన్ లబ్ధిదారుల వివరాలు సేకరించండి


మాట్లాడుతున్న తహసీల్దార్ ఎం.నరసింహులు

నెల్లూరు (వేదాయపాళెం) : వచ్చే నెల నుంచి పూరిగుడిసెల్లో నివసించే రేషన్‌కార్డుదారులకు కిరోసిన్ పంపిణీ చేయనున్న నేపథ్యంలో లబ్ధిదారుల వివరాలు సేకరించాల్సిందిగా తహసీల్దార్ ఎం.నరసింహులు డీలర్లను ఆదేశించారు. నగరంలోని ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం ఆయన డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ డీలర్లు రేషన్ షాపుల నిర్వహణ విషయంలో నిబంధనలు పాటించాలన్నారు. డీడీలు కట్టినా కట్టలేదని చెబుతున్నారని, కొందరు డీలర్లు అసహనం వ్యక్తం చేశారు. సివిల్ సప్లయీస్ అధికారి లక్ష్మీనారాయణరెడ్డి మాట్లాడుతూ బకాయిలు ఉన్నవారు మాత్రమే కట్టాలని, డీలర్లందరూ ఆందోళన పడాల్సిన అవసరం లేదన్నారు. సీఎస్‌డీటీ ప్రసాద్, రూరల్, అర్బన్ డీలర్లు సమావేశంలో పాల్గొన్నారు.

కోఆప్టెక్స్ చేనేత వస్త్రాలపై 30 రాయితీ


జ్యోతిప్రజ్వలన చేస్తున్న వసంతకుమారి

నెల్లూరు (దర్గామిట్ట) : తమిళనాడు ప్రభుత్వ చేనేత సహకార సంస్థ నెల్లూరులోని ప్రభుత్వ రంగ కోఆప్టెక్స్‌లో అన్ని రకాల చేనేత వస్త్రాలపై 30 శాతం రాయితీతో అందిస్తున్నట్లు కొడవలూరు ఎంఈఓ వసంతకుమారి చెప్పారు. శుక్రవారం కోఆప్టెక్స్‌లో ఆమె సేల్స్ ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ అన్ని రకాల కంచి పట్టుచీరలు, ఆరణి సాఫ్ట్ సిల్క్స్, సేలం, కాటన్ చీరలు, ఆర్గానిక్ చీరలు, పంచెలు, లుంగీలు, దుప్పట్లు, టవల్స్, డ్రస్ మెటీరియల్స్, రెడీమేడ్ షర్ట్స్ అందుబాటులో లభిస్తాయన్నారు. ఈ అవకాశాన్ని నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కోఆప్టెక్స్ డిప్యూటీ రీజనల్ మేనేజర్ కె.చంద్రశేఖర్, మేనేజరు బెంజిరాజు పాల్గొన్నారు.

నాకు న్యాయం చేయండి

నెల్లూరు (దర్గామిట్ట) : 20 ఏళ్లుగా ప్రభుత్వ అనాధీన భూమిని ఎంతో ఖర్చు పెట్టుకుని సాగులోకి తెచ్చుకుంటే.. కొందరు ఆక్రమించి ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండల కేంద్రం సంగం గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు కంచెం రమణయ్య ఆవేదన వ్యక్తం చేశాడు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామంలో సర్వే నంబర్ 447లో ప్రభుత్వ అనాధీన భూమిని వ్యవసాయానికి అనుగుణంగా మార్చుకొని జీవనం సాగిస్తున్నామన్నారు. గ్రామానికి చెందిన కల్లూరు ప్రసాద్, గుమ్మలపాటి మస్తాన్ ఆక్రమించి తమపై దాడికి యత్నించారన్నారు. పోలీసులకు ఫిర్యాదు చేశామని, వారు పట్టించుకోలేదన్నారు.

చినుకు పడితే చిత్తడే


జనార్దన్‌రెడ్డికాలనీలో ప్రధానరోడ్డు పరిస్థితి

నెల్లూరు (వీఆర్సీ సెంటర్) : నగరంలోని 53, 54 డివిజన్లలోని అంతర్గత రోడ్ల పరిస్థితి అధ్వానంగా తయారైంది. ఈ ప్రాంతాల్లో చినుకు పడితే చిత్తడిగా తయారవుతున్నాయి. గత కొన్ని నెలల నుంచి ఈ డివిజన్ల పరిధిలోని వెంకటేశ్వరపురం, గాంధీగిరిజన కాలనీ, అంబేద్కర్ కాలనీ, వాటర్ ట్యాంకు, ఇస్లాంపేట, జనార్దన్‌రెడ్డికాలనీ ప్రాంతాల్లో ఎల్‌అండ్‌టీ కంపెనీ అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేస్తున్నారు. ఈ పనుల కోసం రోడ్లన్నింటినీ తవ్వేయడంతో గుంతల మయంగా మారిపోయాయి. బాగున్న సిమెంటు రోడ్లను తవ్వి వాటిని పూడ్చకుండా వదిలివేయడంతో అధ్వానంగా తయారయ్యాయి. బుధ, గురువారాల్లో కురిసిన వర్షానికే ఈ ప్రాంతంలోని రోడ్లన్నీ అస్తవ్యస్తంగా మారిపోయాయి. దీంతో పాదచారులు, ద్విచక్ర వాహనదారులు, ఆటోలో ప్రయాణించేందుకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాయి. రోడ్లపై బురద నిలిచిపోవడంతో వాహనాలు ఈ బురదలో ఇరుక్కుపోతున్నాయి. ఎంతో సౌకర్యంగా ఉన్న రోడ్లన్నీ ఈ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పుణ్యమా అని నాశనం అయిపోయాయి. గుంతలు తవ్వి వాటిని పూడ్చక పోవడంతో రోడ్ల పరిస్థితి ఇలా తయారైందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

మూడు నెలలుగా బాధలు పడుతున్నాం



జనార్దన్‌రెడ్డికాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పేరుతో తవ్వుతున్న గుంతల కారణంగా ప్రధాన సెంటర్లలో వాహనాలు తిరిగే పరిస్థితి లేదు. రోడ్లను నాశనం చేయడంతో నెలల రోజుల నుంచి మా బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయి. తవ్విన గుంతలను పూడ్చివేస్తే ఎలాంటి సమస్యలు ఉండవు.

– మల్లికార్జునరెడ్డి, స్థానికుడు

రోడ్లు, పైపులైన్ నాశనం అయ్యాయి :



53, 54 డివిజన్ల పరిధిలో గుంతలు తవ్వేసి రోడ్లను నాశనం చేస్తున్నారు. గుంతలు తవ్వేటప్పుడు తాగునీటి పైపులైన్ పగల గొట్టడంతో కొన్ని రోజులు పాటు నీరు రాక ఇబ్బందులు పడాల్సి వస్తోంది. బాగున్న రోడ్లు నాశనం కావడం, పైపులైన్లు పగలగొట్టడంతో ప్రజలకు అవస్థలు తప్ప ఒరిగిందేమీలేదు.

– ఎస్‌కే షరీఫ్, స్థానికుడు

బుజబుజనెల్లూరు దాహార్తి తీర్చుతాం

• కార్పొరేషన్ కమిషనర్ ఢిల్లీరావు


బుజబుజనెల్లూరులోని న్యాకాలనీలో చర్చిస్తున్న కమిషనర్ ఢిల్లీరావు తదితరులు

నెల్లూరు (పొగతోట) : నగరంలోనే అతి పెద్ద 26వ డివిజన్ బుజబుజ నెల్లూరులోని పలు ప్రాంతాల్లో ప్రజల దాహార్తిని తీర్చేందుకు శాశ్వత చర్యలు చేపట్టినట్టు నగర పాలక సంస్థ కమిషనర్ ఢిల్లీరావు తెలిపారు. ఆయన శుక్రవారం ఉదయం ఆకస్మికంగా డివిజన్‌లో పలు ప్రాంతాలను తనిఖీ చేశారు. కార్పొరేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న మినరల్ వాటర్ ప్లాంట్‌ను పరిశీలించారు. ప్లాంటు నిర్వహణ తీరుపై ప్రజలను ప్రశ్నించారు. నూతనంగా అక్కడికి సమీపంలో భగత్‌సింగ్ కాలనీలో నిర్మిస్తున్న వాటర్ ట్యాంక్‌ను, శ్రీరామ్‌నగర్, మిట్టమీద, వికలాంగుల కాలనీ తదితర కాలనీల్లో జరుగుతున్న పైపులైన్ పనులను పరిశీలించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ కొన్నేళ్లుగా బుజబుజ నెల్లూరులోని కాలనీలకు ప్రతి రోజు ట్రాక్టర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నామన్నారు. అయినా ప్రజలకు అప్పుడప్పుడు నీటి సమస్య వచ్చేదన్నారు. నగరం నుంచి ఇక్కడికి నూతన పైపులైన్లు, వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టామన్నారు. ఈ నెలాఖరుకు పూర్తి స్థాయిలో ప్రతి రోజు ప్రజలకు నీటిని సరఫరా చేస్తామన్నారు. పలు వీధులను పరిశీలించిన ఆయన రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట కార్పొరేషన్ ఉద్యోగులు ఉన్నారు.

రైతులను ఆదుకోవాలని ధర్నా



ధర్నా చేస్తున్న రైతు సంఘం కార్యకర్తలు

నెల్లూరు (అర్బన్) : వరుస కరువులతో అల్లాడుతున్న రైతులను ఆదుకోవాలంటూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నెల్లూరు జిల్లా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం పలువురు రైతులు కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి.సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో వర్షాభావం వల్ల రైతులు వేసిన పంట తిరిగి రాక గతేడాది తీవ్రంగా నష్టపోయారన్నారు. ఈ ఏడాది అదను దాటి పోతున్నా వర్షాలు లేక 35 మండలాలకు పైగా కరువుతో అల్లాడిపోతున్నాయన్నారు. అష్టకష్టాలు పడి కొన్ని పంటలు పండించినా గిట్టుబాటు ధర లేక రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. డాక్టర్ స్వామినాథన్ కమిటీ సిఫార్సులను అమలు చేయాలన్నారు. ఈ సందర్భంగా పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రంను డీఆర్వో వెంకటసుబ్బయ్యకు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు రావుల వెంకయ్య, పి.లీలాకృష్ణయ్య, బలిజేపల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఫోర్జరీ కేసులో వ్యక్తి అరెస్ట్

నెల్లూరు సిటీ : ఇంటి స్థలం డాక్యుమెంట్లను ఫోర్జరీ చేసిన కేసులో ఓ వ్యక్తిని బాలాజీనగర్ పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. పోలీసుల సమాచారం మేరకు.. నగరంలోని ఫత్తేఖాన్‌పేటలో అల్లం నరేంద్రయాదవ్, అనుపమ దంపతులు నివసిస్తున్నారు. అల్లం నరేంద్ర రెండేళ్ల క్రితం హత్యకు గురయ్యారు. నరేంద్రయాదవ్‌కు బాలాజీనగర్ పుట్టవీధిలో ఓ స్థలం ఉంది. ఈ స్థలాన్ని నరేంద్ర తండ్రి శ్రీనందయ్య బాలాజీనగర్‌లోని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం అధికారులతో కుమ్మక్కై ఫోర్జరీ డాక్యుమెంట్లను సృష్టించి స్థలాన్ని సొంతం చేసుకునేందుకు ప్రయత్నించారు. నరేంద్రయాదవ్ భార్య అనుపమ న్యాయం కోసం కోర్టును ఆశ్రయించింది. కోర్టు బాలాజీనగర్ పోలీసులకు కేసు బదిలీ చేసి విచారించాలని చెప్పింది. దీంతో సీఐ సంగమేశ్వరరావు కేసు నమోదు చేసిఫోర్జరీ జరిగిందని నిర్ధారించుకున్న పోలీసులు శుక్రవారం శ్రీనందయ్య ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపారు.

10 మంది పేకాట రాయుళ్ల అరెస్ట్

నెల్లూరు సిటీ : పేకాట స్థావరంపై శుక్రవారం పోలీసులు దాడి చేసి 10 మందిని అరెస్ట్ చేశారు. నగరంలోని బాలాజీనగర్ వెంకటరామాపురం 1వ వీధిలో ఓ రియల్ ఎస్టేట్ కార్యాలయం మిద్దెపై కొందరు కొంత కాలంగా స్థావరం ఏర్పాటు చేసుకుని పేకాట ఆడుతున్నారు. సమాచారం అందుకున్న బాలాజీనగర్ పోలీసులు పేకాట స్థావరంపై దాడి చేసి మల్లికార్జునరెడ్డి, కందల రవి, ప్రసాద్ రావు, రామయ్య, సునీల్‌కుమార్, కోటేశ్వరరావు, వేణుగోపాల్, మధుసూదన్‌రావు, రమేష్, బాలు రత్నారెడ్డిలను అదుపులోకి తీసుకున్నారు.

మెగా రక్తదానం రేపు

నెల్లూరు (బృందావనం) : నటుడు చిరంజీవి సినీరంగ ప్రవేశం చేసి 40 ఏళ్లు అయిన సందర్భంగా ఆదివారం చిరంజీవి అభిమానుల ఆధ్వర్యంలో మెగా రక్తదానశిబిరం నిర్వహించనున్నామని చిరంజీవి యువత జిల్లా అధ్యక్షుడు కొట్టే వెంకటేశ్వర్లు తెలిపారు. మినీబైపాస్‌రోడ్డులోని మహేశ్వరి, పరమేశ్వరి కళ్యాణమండపంలో శుక్రవారం చిరంజీవి యువత, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఐఆర్‌సీఎస్ బ్లడ్‌బ్యాంక్ కన్వీనర్ సుబ్బారావు, డాక్టర్ దీప్తి, రెడ్‌క్రాస్ నెల్లూరు చైర్మన్ ఏవీ సుబ్రహ్మణ్యం, చిరంజీవి యువత జాతీయ, రాష్ట్ర, జిల్లా, నగర నాయకులు పి.చంద్రశేఖర్‌రెడ్డి, వై.రవికుమార్, కె.కృష్ణారెడ్డి, సభ్యులు పాల్గొన్నారు. తొలుత వరుణ్‌తేజ్ అభిమానులు కేక్‌కట్ చేశారు.

కర్ణాటక నీటి చౌర్యాన్ని అడ్డుకోవాలి

నెల్లూరు (అర్బన్) : ఆల్మట్టి డ్యాం పూర్తిగా నిండినప్పటికీ నీటిని దిగువ రాష్ట్రాలకు విడుదల చేయకుండా కర్ణాటక చేస్తున్న నీటి చౌర్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకోవాలని బీజేపీ డిమాండ్ చేసింది. ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మిడతల రమేష్, పలువురు నాయకులతో కలిసి శుక్రవారం డీఆర్వో వెంకటసుబ్బయ్యకు వినతి పత్రం అందజేశా రు. మిడతల మాట్లాడుతూ కృష్ణా పరివాహక ప్రాంతాల్లో వర్షాలు కురిసి ఆల్మట్టి, నారాయణపూర్ డ్యాంలు నిండాయన్నారు. నీటిని ఎత్తిపోతల ద్వారా తమ రాష్ట్రంలోని చెరువులను నింపుకుంటూ కిందకు చుక్క నీటిని కూడా విడుదల చేయలేదన్నారు.

మహారాష్ట్రకు విద్యుత్ .. ఆంధ్రకు నీరు

మహారాష్ట్ర ప్రభుత్వం కృష్ణా బేసిన్‌లో కోయిడా డ్యాం నుంచి 105 టీఎంసీల నీటిని వినియోగించి 1960 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తోందని తెలిపారు. ఈ నీటిని సముద్రంలోకి విడుదల చేస్తున్నారన్నారు. మన రాష్ట్రంలో మిగులు విద్యుత్ ఉన్నందున మహారాష్ట్రకు సరఫరా చేసి అక్కడ నుంచి నీటిని ఆంధ్రప్రదేశ్‌కు రప్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు.

సాక్షి
శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు |
శనివారం | ఆగస్టు | 19 | 2017

Portal Updates:
www.sakshieducation.com
➔ ANU: LL.B. (3 & 5 Years) April 2017 Regular Exam Results
➔ Executive PG Programme in Management 2018 at IIM Bangalore
➔ IBPS PO/MT 2017 Prelims Material, Online Practice Tests

విద్య
శ్రద్ధావాన్ లభతే జ్ఞానం

Sakshi Vidya Online Edition www.sakshieducation.com/Vidya.aspx
Send your Feedback to..sakshieducation@gmail.com

సీబీఎఫ్‌సీ నూతన చైర్మన్‌గా నియమితులైందెవరు?



ఎన్. విజయేందర్‌రెడ్డి
సబ్జెక్టు నిపుణులు,
హైదరాబాద్.

మాదిరి ప్రశ్నలు

1. ఐక్యరాజ్య సమితి సాధారణ సభ నూతన అధ్యక్షుడిగా ఎవరు ఎన్నికయ్యారు? (ఆయన 2017 సెప్టెంబర్‌లో బాధ్యతలు చేపట్టనున్నారు)
1) మిరోస్లావ్ లాజ్ కాక్ (స్లొవేకియా)
2) జాన్ కానన్ (చెక్ రిపబ్లిక్)
3) హారీ హోల్కేరీ (ఫిన్లాండ్)
4) రజాలీ ఇస్మాయిల్ (మలేసియా)

2. 2017 ఆగస్టు 11న సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ) నూతన చైర్మన్‌గా ఎవరు నియమితులయ్యారు?
1) నరేంద్ర కోహ్లీ 2) ప్రసూన్ జోషి
3) శ్యాం బెనగల్ 4) వివేక్ అగ్నిహోత్రి

3. 2017 జూన్‌లో ప్రసార భారతి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈవో)గా ఎవరు నియమితులయ్యారు?
1) రాజీవ్ సింగ్ 2) సునీల్ అలఘ్
3) శశిశేఖర్ వెంపటి
4) అశోక్ కుమార్ టాండన్

4. 2017 జూన్ 2న నిర్వహించిన సెయింట్ పీటర్స్‌బర్గ్ ఇంటర్నేషనల్ ఎకనమిక్ ఫోరమ్‌కు అతిథి దేశంగా కింది వాటిలో దేన్ని ఆహ్వానించారు?
1) అమెరికా 2) జపాన్
3) భారత్ 4) సింగపూర్

5. 2017 జూలై 1న టెడ్రోస్ అధనోమ్ గెబ్రేసస్ ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆయన ఏ దేశానికి చెందినవారు?
1) నైజీరియా 2) ఇథియోపియా
3) ఈజిప్ట్ 4) అల్జీరియా

6. 2017 మేలో ఫోర్బ్స్ మేగజైన్ విడుదల చేసిన టాప్ టెన్ గ్లోబల్ కన్స్యూమర్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీల జాబితాలో స్థానం దక్కించుకున్న ఏకైక భారతీయ కంపెనీ ఏది?
1) రిలయన్స్ కేపిటల్
2) ఇండియా బుల్స్ 3) హెచ్‌డీఎఫ్‌సీ
4) బజాజ్ కేపిటల్

7. ఫోర్బ్స్ టాప్‌టెన్ గ్లోబల్ కన్స్యూమర్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీల జాబితాలో అగ్రస్థానం దక్కించుకున్న కంపెనీ?
1) అమెరికన్ ఎక్స్‌ప్రెస్
2) వీసా 3) మాస్టర్ కార్డ్
4) కేపిటల్ వన్ ఫైనాన్షియల్

8. భారత్‌లో అత్యంత పొడవైన ధోలా–సాదియా వంతెనను (9.15 కి.మీ.) ఏ నదిపై నిర్మించారు?
1) గంగ 2) గోదావరి
3) నర్మద 4) బ్రహ్మపుత్ర

9. ఏటా ఏప్రిల్ 24వ తేదీని ఏ దినంగా నిర్వహిస్తారు?
1) జాతీయ బాలికా శిశు దినోత్సవం
2) సివిల్ సర్వీసెస్ దినోత్సవం
3) జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం
4) జాతీయ సాంకేతిక దినోత్సవం

10. 2017 మేలో 'డేన్ డేవిడ్ పురస్కారం' ఏ భారతీయ శాస్త్రవేత్తకు లభించింది?
1) శ్రీనివాస్ కులకర్ణి
2) సందీప్ చక్రబర్తి
3) సోమ్‌నాథ్ భరద్వాజ్
4) తను పద్మనాభన్

11. 2017 మేలో ఇరాన్ అధ్యక్షుడిగా రెండోసారి ఎవరు ఎన్నికయ్యారు?
1) ఇబ్రహీం రైసీ 2) అహ్మదీ నెజాద్
3) హసన్ రౌహానీ 4) అబ్దుల్ హమీద్

12. ఐక్యరాజ్యసమితి 2011-2020 దశాబ్దాన్ని ఏ విధంగా గుర్తించింది?
1) అక్షరాస్యత దశాబ్ది
2) జీవ వైవిధ్య దశాబ్ది
3) పేదరిక నిర్మూలన దశాబ్ది
4) నిరాయుధీకరణ దశాబ్ది

13. కేవలం ఐదు రోజుల వ్యవధిలో ప్రపంచంలోనే ఎత్తైన ఎవరెస్ట్ శిఖరాన్ని రెండుసార్లు అధిరోహించిన తొలి మహిళగా చరిత్ర సృష్టించిన పర్వతారోహకురాలు ఎవరు?
1) అరుణిమా సిన్హా 2) బచేంద్రి పాల్
3) సంతోష్ యాదవ్ 4) అన్షు జంసేన్‌పా

14. 2017 మేలో కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) వెల్లడించిన గణాంకాల ప్రకారం ఆదాయ వృద్ధిరేటులో అగ్రస్థానంలో నిలిచిన రాష్ట్రం?
1) గుజరాత్ 2) పశ్చిమబెంగాల్
3) ఆంధ్రప్రదేశ్ 4) తెలంగాణ

15. 44వ జీ 7 సదస్సును 2018లో ఏ దేశంలో నిర్వహిస్తారు?
1) ఫ్రాన్స్ 2) జర్మనీ
3) కెనడా 4) జపాన్



జనరల్ స్టడీస్
జీకే & కరెంట్ అఫైర్స్
ప్రత్యేకం

16. సూపర్ కాప్‌గా పేరొందిన కేపీఎస్ గిల్ ఇటీవల మరణించారు. ఆయన ఏ రాష్ట్ర మాజీ డీజీపీ?
1) రాజస్థాన్ 2) జమ్ము–కశ్మీర్
3) హరియాణా 4) పంజాబ్

17. అమెరికాలో అప్పీళ్ల కోర్టు న్యాయమూర్తిగా ఇటీవల నియమితుడైన భారతీయ అమెరికన్ ఎవరు?
1) రో ఖన్నా 2) రాజా కృష్ణమూర్తి
3) అమూల్ థాపర్
4) వివేక్ మూర్తి

18. హిందూ మహాసముద్రంలో చాగోస్ దీవులపై ఏ రెండు దేశాల మధ్య దీర్ఘకాలికంగా ఆధిపత్య పోరు కొనసాగుతోంది?
1) చైనా, జపాన్
2) మాల్దీవులు, ఫ్రాన్స్
3) శ్రీలంక, ఫ్రాన్స్ 4) మారిషస్, యూకే

19. 2017 మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో భారత్‌లో అత్యంత లాభదాయక ప్రభుత్వ రంగ సంస్థ ఏది?
1) ఐఓసీ 2) ఓఎన్‌జీసీ
3) హెచ్‌పీసీఎల్ 4) బీపీసీఎల్

20. 2016-17లో ప్రైవేట్ రంగ కంపెనీల్లో అత్యధిక లాభదాయక కంపెనీ ఏది?
1) టీసీఎస్ 2) రిలయన్స్ ఇండస్ట్రీస్
3) విప్రో 4) ఇన్ఫోసిస్

21. జామియా మిలియా ఇస్లామియా విశ్వవిద్యాలయం తొలి మహిళా చాన్స్‌లర్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?
1) సునయన సింగ్ 2) మీరా కుమార్
3) నజ్మా హెప్తుల్లా 4) మీనాక్షి లేఖి

22. జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్ చైర్మన్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?
1) రాంశంకర్ కథేరియా
2) ఎల్. మురుగన్ 3) కె. రాములు
4) యోగేంద్ర పాశ్వాన్

23. మరియానో రజోయ్ ఏ దేశ ప్రధాని?
1) ఫ్రాన్స్ 2) ఇటలీ
3) స్పెయిన్ 4) ఇజ్రాయెల్

24. గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని ఏ హైకోర్టు సూచించింది?
1) కేరళ హైకోర్టు
2) అలహాబాద్ హైకోర్టు
3) గుజరాత్ హైకోర్టు
4) రాజస్థాన్ హైకోర్టు

25. 70వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రతిష్ఠాత్మక 'పామ్ డీ ఓర్' పురస్కారాన్ని 'ది స్క్వేర్' చిత్రం గెలుచుకుంది. ఈ సినిమా ఏ దేశానికి చెందింది?
1) ఇరాన్ 2) దక్షిణ కొరియా
3) స్వీడన్ 4) పోలాండ్

26. 2016-17లో స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) ఎంత శాతంగా నమోదైంది?
1) 7.1 2) 7.5
3) 8.1 4) 8.2

27. 2017 జూన్ 1న పారిస్ వాతావరణ ఒప్పందం నుంచి వైదొలగుతున్నట్లు ప్రకటించిన దేశం ఏది?
1) చైనా 2) అమెరికా
3) జర్మనీ 4) మెక్సికో

28. తమిళనాడులో కుడంకుళం అణు విద్యుత్ ఉత్పత్తి కేంద్రంలోని 5, 6 యూనిట్ల నిర్మాణానికి ఇటీవల ఏ దేశం అంగీకరించింది?
1) ఫ్రాన్స్ 2) యూకే
3) జపాన్ 4) రష్యా

29. ఏ దేశ ప్రధాని అధికార నివాస భవనాన్ని 'మంకోలా ప్యాలెస్' అని పిలుస్తారు?
1) కెనడా 2) అర్జెంటీనా
3) ఐస్‌లాండ్ 4) స్పెయిన్

30. 2017 జూన్ 1న 18వ భారత్ – రష్యా వార్షిక సదస్సును రష్యాలోని ఏ నగరంలో నిర్వహించారు?
1) మాస్కో 2) వ్లాదివోస్తాక్
3) సెయింట్ పీటర్స్‌బర్గ్
4) ఎకాతెరిన్‌బర్గ్

31. 2018 డిసెంబర్‌లో ఐక్యరాజ్య సమితి వాతావరణ మార్పు సదస్సును ఏ దేశంలో నిర్వహిస్తారు?
1) పోలాండ్ 2) దక్షిణాఫ్రికా
3) కొలంబియా 4) పెరూ

32. అమెరికాలో నిర్వహించిన 2017 స్క్రిప్స్ నేషనల్ స్పెల్లింగ్‌బీ పోటీల్లో విజేతగా నిలిచిన భారత సంతతికి చెందిన బాలిక?
1) శ్రీనిధి గోపాల్ 2) అనన్య వినయ్
3) కావ్య శివశంకర్
4) మీరా దెథియా

33. 2017 మేలో మాస్కో గ్రాండ్ ప్రి చెస్ టోర్నమెంట్‌ను గెలుచుకున్న క్రీడాకారుడెవరు?
1) పెంటేల హరికృష్ణ (భారత్)
2) పీటర్ స్విడ్లర్ (రష్యా)
3) అనీష్ గిరి (నెదర్లాండ్స్)
4) డింగ్ లీరెన్ (చైనా)

34. 2017 ఫెడరేషన్ కప్ ఫుట్‌బాల్ టైటిల్‌ను ఏ జట్టు గెలుచుకుంది?
1) బెంగళూరు ఎఫ్‌సీ
2) మోహన్ బాగాన్
3) చర్చిల్ బ్రదర్స్ 4) చెన్నై సిటీ

35. 2017 మేలో నాలుగు దేశాల వన్డే టోర్నీలో ఏ దేశ మహిళా క్రికెట్ జట్టు విజేతగా నిలిచింది?
1) దక్షిణాఫ్రికా 2) ఇంగ్లండ్
3) భారత్ 4) ఆస్ట్రేలియా

36. 2017 సంవత్సరానికి 'సియట్ ఇంటర్నేషనల్ క్రికెట్ ఆఫ్ ది ఇయర్' అవార్డు గెలుచుకున్న భారత క్రీడాకారుడెవరు?
1) విరాట్ కోహ్లీ
2) రవిచంద్రన్ అశ్విన్
3) రవీంద్ర జడేజా 4) చెతేశ్వర్ పుజార

37. 2017 మేలో మాల్దీవుల్లో నిర్వహించిన దక్షిణాసియా బాస్కెట్‌బాల్ చాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచిన జట్టు?
1) నేపాల్ 2) భారత్
3) బంగ్లాదేశ్ 4) శ్రీలంక

38. 2017 మేలో మొనాకో గ్రాండ్ ప్రి ఫార్ములా వన్ టైటిల్‌ను ఎవరు గెలుచుకున్నారు?
1) సెబాస్టియన్ వెటెల్
2) కిమీ రైకోనెన్
3) లూయిస్ హామిల్టన్
4) నికో రోస్‌బర్గ్

39. 2017 సుదిర్మన్ కప్ బ్యాడ్మింటన్ మిక్స్‌డ్ టీమ్ చాంపియన్‌షిప్ విజేత?
1) చైనా 2) ఇండోనేసియా
3) దక్షిణ కొరియా 4) భారత్

40. స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసిన పృథ్వీ–2 క్షిపణిని ఇటీవల భారత సైన్యం విజయవంతంగా పరీక్షించింది. ఈ క్షిపణి ఎన్ని కిలోమీటర్ల పరిధిలోని లక్ష్యాలను ఛేదించగలదు?
1) 350 కి.మీ. 2) 500 కి.మీ.
3) 700 కి.మీ. 4) 290 కి.మీ.

సమాధానాలు

1) 1	2) 2	3) 3	4) 3	5) 2
6) 3	7) 1	8) 4	9) 3	10) 1
11) 3	12) 2	13) 4	14) 4	15) 3
16) 4	17) 3	18) 4	19) 1	20) 2
21) 3	22) 1	23) 3	24) 4	25) 3
26) 1	27) 2	28) 4	29) 4	30) 3
31) 1	32) 2	33) 4	34) 1	35) 3
36) 2	37) 2	38) 1	39) 3	40) 1

స్వతంత్ర భారత తొలి మంత్రి వర్గం

ఇటీవల భారత్ 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకొంది. ఈ సందర్భంగా స్వతంత్ర భారత్‌లో తొలి కేబినెట్ మంత్రులు, వారు నిర్వహించిన శాఖలను పరిశీలిద్దాం.

1947 ఆగస్టు 15న జవహర్‌లాల్ నెహ్రూ ప్రధానిగా 14 మందితో కూడిన కేబినెట్ ఏర్పడింది.

జవహర్ లాల్ నెహ్రూ: ప్రధానమంత్రి, విదేశీ వ్యవహారాలు, కామన్వెల్త్ వ్యవహారాలు, శాస్త్రీయ పరిశోధన
సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్: ఉపప్రధాని, హోం, సమాచార ప్రసార శాఖ, రాష్ట్రాలు
రాజేంద్రప్రసాద్: ఆహారం, వ్యవసాయ శాఖ
మౌలానా అబుల్ కలాం ఆజాద్: విద్యాశాఖ
జాన్ మతాయ్: రైల్వే, రవాణా శాఖ
సర్దార్ బల్దేవ్ సింగ్: రక్షణ శాఖ
జగ్జీవన్ రామ్: కార్మిక శాఖ
సి.హెచ్. బాబా – వాణిజ్యం
రఫీ అహ్మద్ కిద్వాయ్: కమ్యూనికేషన్స్
రాజ్‌కుమారి అమృత్ కౌర్: ఆరోగ్యం
బి.ఆర్. అంబేద్కర్: న్యాయశాఖ
ఆర్.కె. షణ్ముఖం చెట్టి: ఆర్థిక శాఖ
శ్యామప్రసాద్ ముఖర్జీ: పరిశ్రమలు
ఎన్.వి. గాడ్గిల్: గనులు, ఇంధనం

The synonym of Evidence is:



K. Lalitha Bai
Subject Expert

MODEL QUESTIONS

Directions (Q.No. 1 - 5): Read each sentence to find out whether there is any grammatical mistake /error in it. The error, if any, will be in one part of the sentence, mark the number of that part with error as your answer. If there is 'No error', mark (5) as your answer.

1. The arbitrary manner in which the Radcliffe Award drew up (1)/ the border lead to confusion and chaos (2)/ in determining what would be India (3)/ and what would be Pakistan. (4)/ No error (5)

2. The Central government has asked all firms to sell (1)/ Smartphone handsets in the country to share details of the processes they follow (2)/ to ensure there is no possibility (3)/ of data thefts or leakages from their devices. (4)/ No error (5)

3. The students of Tamil Nadu feel that the recent ordinance of the State government (1)/ to exempt Tamil Nadu from NEET this year (2)/ was merely political bargaining chip (3)/ which would affect the lives and careers. (4)/ No error (5)

4. The most frightening aspect of malnutrition (1)/ is that it was likely (2)/ to cause permanent damage (3)/ to the brain. (4)/ No error (5)

5. This summary highlight (1)/ some information (2)/ already included (3)/ in the prospectus. (4)/ No error (5)

Directions (Q.No. 6-10): Rearrange the following six sentences (A), (B), (C), (D), (E) and (F) in a proper sequence to form a meaningful paragraph and then answer the questions given below.

A) Five minutes from the Golden Temple, the Town Hall now houses the memories and history of the life and times that scarred two nations as they were born.

B) In the massively disruptive event that was the splitting of India and Pakistan in 1947.

C) August 17, 2017, is when the Museum begins its formal existence, for it is 70 years to the date that the process of partition was announced in 1947, rendering millions homeless and nationless overnight.

D) A strange amnesia and loss and lack of memory appear to be partly addressed by the Partition Museum, now formally open in Amritsar.

E) The trauma has diminished in memory for newer generations of Indians and Pakistanis even as it continues to be a life changing, nightmare inducing thought for those who lived through it.

F) Eighteen million lives were disrupted, people died, women were raped, plundered, displaced, and in many cases, dehumanized.

6. What is the FIRST sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

7. What is the THIRD sentence after rearrangement?
1) A 2) B 3) C 4) E 5) F

8. What is the FOURTH sentence after rearrangement?
1) A 2) B 3) D 4) E 5) F

9. What is the FIFTH sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

10. What is the LAST sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

Directions (Q.No 11-15): Each question below has a blank/ two blanks, each blank indicating that something has been omitted. Choose the word/ set of words from the five options for each blank that best fits the meaning of the sentence as a whole.

11. The ____ of the museum have now received ____documents.
1) curators, ample
2) caretakers, deficit
3) warden, surplus
4) steward, additional
5) guardian, extra

12. A parade of prominent Republicans and US ally Britain also ____ Trump, leaving him increasingly ____after his comments on Tuesday.
1) censure; remote
2) chided; lonely
3) scolded; inaccessible
4) reproach; secluded
5) rebuked; isolated

13. He would face ____ action for ____ in anti-party activities if he goes ahead with his protest.
1) stern, inviting
2) disciplinary; indulging
3) rigorous; propagating
4) violent; performing
5) necessary; getting

14. The Indian Medical Association has sent a three-member team to ____the BRD hospital ____and submit a report.
1) probe; irregularity
2) examine; victims
3) investigate; fatalities
4) inspect; loss
5) study; wounds

15. The speaker ____ his presentation by narrating jokes.





1) invigorated 2) vitalized
3) fatigued 4) exhausted
5) delivered

Directions (Q.No. 16 - 20) Read the following passage carefully and answer the questions given below it. Certain words have been printed in bold to help you locate them while answering some of the questions.

Given the widespread acceptance of the image of the ocean depths as **serene** and undisturbed, it is surprising that researchers initially greeted the **evidence** for powerful deep-sea storms and dynamic currents with disbelief. The earliest arguments in support of the **existence** of such powerful deep-sea currents were based on models of ocean circulation derived from hydrodynamic theory. Because the density of cold water is greater than that of warm water, cold water tends to sink. Thus, near the poles, the chilly water sinks, in theory, this sinking should create powerful, regular deep-sea currents flowing from the poles toward the warm equatorial regions.

16. The topic narrated in the passage is about ____
1) Ocean circulation
2) Corroboration
3) Deep sea currents
4) Theory of dynamics
5) Oceanography

17. Which statement is true according to the passage?
a) Deep-sea storms and dynamic currents came as a rude shock to the researchers.
b) Earlier arguments in support were ruled out.
1) Only a 2) Only b
3) Both a & b 4) Neither a nor b
5) Either a or b

18. The synonym of Evidence is:
1) Induction 2) Seduction
3) Procrastination 4) Stimulation 5) Confirmation

19. The antonym of Serene is:
1) Bustling 2) Tranquil
3) Pristine 4) Immaculate
5) Content

20. The antonym of Existence is:
1) Reality 2) Survival
3) Continuation
4) Extinction 5) Fossil

Directions: (Q.No. 21- 25) Which of the phrases (1), (2), (3), and (4) given below each sentence should replace the phrase underlined in the sentence to make it grammatically correct? If there is no error mark (5) No correction required as your answer.

21. Devotees of Salman <u>Rushdie's maintained that his writing has</u> all the qualities found in the highest order of Indian writers.
1) Rushdie's maintained that his writing have
2) Rushdie's maintained that his writing had
3) Rushdie maintained that his writing has
4) Rushdie maintained that his writing had
5) No correction required

22. Drinking milk enriched with vitamin D may significantly <u>reduce the risk of rickets and also aid for</u> sufferers of heart disease.
1) reduce risk of rickets and aid for
2) reduces the risk of rickets and also aid for
3) reduce the risk of rickets and aid
4) reduce the risk of rickets and aid for
5) No correction required

23. Many of these environmentalists proclaim <u>to save nothing less than</u> the planet itself.
1) to save nothing lesser than
2) that they are saving nothing lesser than
3) to save nothing less
4) that they save nothing less than
5) No correction required

24. Generally, in the fine print of insurance documents <u>lies the clauses that make a fool</u> out of the gullible consumer.
1) lies the clause that make a fool
2) lie the clauses that makes a fool
3) lie the clauses that make a fool
4) lies the clauses that makes fools
5) No correction required

25. The expedition did not enter the Himalayas because it believed that <u>to do it endangers</u> the team and might cause fatal injuries.
1) doing so would endanger
2) to do it is endangering
3) doing is endanger
4) doing it endangers
5) No correction required

Directions (Q.No. 26-35): In the following passage there are blanks, each of which has been numbered. These numbers are printed below the passage and against each, five words/ phrases are suggested, one of which fits the blank appropriately. Find out the appropriate word/ phrase in each case and mark your answer.

The Union Cabinet has ___ (26) a new policy for expanding and___ (27) metro rail services in cities across India. This is the first such policy document ____(28) by the Centre ___ (29) metro rail operations began in Delhi in 2002. The 14-page document approved on Wednesday has seven key points, of which the ___ (30) significant is the one on funding pattern. The policy gives a ___(31) boost to private players by making private participation __(32) for all the three funding options - be it a public-private partnership (PPP) model with central ___(33) under the Viability Gap Funding scheme of the Finance Ministry, a grant ___(34) the Centre under which 10% of the project cost would be given as a lump sum, or a 50:50 ___(35) sharing model between the Central and State governments.

26. 1) approved 2) accepted
3) standard 4) agreed
5) official

27. 1) adapting 2) regulating
3) flexible 4) variable
5) changing

28. 1) prepared 2) arranged
3) equipped 4) organized
5) ready

29. 1) while 2) for 3) as
4) since 5) from

30. 1) many 2) most 3) much
4) very 5) all

29. 1) robust 2) tough 3) big
4) strong 5) healthy

32. 1) binding 2) enforced
3) forced 4) compelling
5) mandatory

33. 1) assurance 2) supervision
3) prejudice 4) assistance
5) forceful


34. 1) of 2) for 3) with
4) from 5) since

35. 1) partner 2) equity
3) associate 4) pair
5) just

KEY

1) 2	2) 1	3) 3	4) 2	5) 1
6) 4	7) 2	8) 4	9) 1	10) 3
11) 1	12) 5	13) 2	14) 3	15) 1
16) 3	17) 1	18) 5	19) 1	20) 4
21) 4	22) 3	23) 4	24) 3	25) 1
26) 1	27) 2	28) 1	29) 4	30) 2
31) 3	32) 5	33) 4	34) 4	35) 2


ఈ రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి





ఇక్కడ వస్తున్న వ్యక్తి పౌండ్ నుండి బయటకు వచ్చే దారి చూపండి.

కింద ఇచ్చిన బొమ్మను రెండవ భాగం పూరించండి.



నాన్నా చెప్పవా?

శనిగ్రహపు వలయాలు ఎంత మందంగా ఉంటాయి?



మన సౌరమండలంలో భూమి తరువాత చాలా అందంగా కనిపించే గ్రహం శనిగ్రహమని కొందరు అంటుంటారు. ఈ గ్రహపు అందమంతా దీని వలయాల్లోనే ఉంది అనడంలో సందేహం లేదు. సౌరమండలంలో రెండవ అతి పెద్ద గ్రహమైన శని సూర్యుడి నుంచి సుమారు 887 కోట్ల మైళ్ల దూరంలో ఉంది. ఇది సూర్యుడి చుట్టూ ఒక పరిభ్రమణం పూర్తిచేయడానికి 291/2 సంవత్సరాల సమయం తీసుకుంటుంది. ఈ గ్రహపు వ్యాసం74,000 మైళ్లు. అది మన భూమి వ్యాసంకన్నా 9 రెట్లు ఎక్కువ. 95 భూగోళాల ద్రవ్యరాశితో ఉండే ఈ మహా గ్రహానికి సైజుకి తగినట్లుగానే 60కి పైగా ఉపగ్రహాలు కూడా ఉన్నాయి. శని గ్రహం చుట్టూ ఈ ఉపగ్రహాలేగాక ... ఓ చిన్న గులకరాయి సైజు మొదలుకొని ఓ పెద్ద ఇల్లంత సైజు దాకా ఉండే లక్షలాది శకలాలు కూడా పరిభ్రమిస్తూ ఉన్నాయి. గిర గిరా తిరుగుతూ ఉండే ఈ శకలాలన్నీ కలసి మనకు అందమైన వలయాల్లాగా కనిపిస్తుంటాయి. శని గ్రహం చుట్టూ కనిపించే ఈ వలయాల్లోని ఖగోళ శకలాలు అడ్డంగా 1,70,500 మైళ్లదాకా వ్యాపించి ఉంటే, నిలువుగా కేవలం 10 మైళ్ల మందంతో మాత్రమే ఉన్నాయి. గతంలో ఎన్నడో శని గ్రహానికి చెందిన ఉపగ్రహాల్లో రెండు గాని, లేదాఅంతకన్నా ఎక్కువగాని పరస్పరం ఢీ కొట్టుకోవడం వల్ల ఈ శకలాలు రూపొంది ఉండవచ్చని శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు.

మీకు తెలుసా?



ఢాకా నగరంలో చదరపు కిలోమీటర్‌కు 44,500 జనసాంద్రత ఉంటుంది. ఈ భూమిపై అత్యంత రద్దీగా ఉండే నగరం ఢాకా



ఈజిప్టుకన్నా సూడాన్‌లో ఎక్కువ పిరమిడ్‌లు ఉన్నాయి



ఆస్తిని కాపాడుకోవడంకోసం ఎవరినైనా చంపడానికి టెక్సాస్‌లో చట్టం అనుమతిస్తుంది

గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పక్కన ఇచ్చిన గళ్లలో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.


root	k	r	l	i	z	a	r	d	z
hike	r	n	e	k	c	i	h	c	g
nail	e	d	q	a	h	i	z	z	n
lizard	k	a	x	e	s	z	k	d	o
donkey	c	x	m	e	c	t	n	o	y
crayon	a	s	s	k	a	o	a	n	a
chicken	r	r	u	i	n	o	i	k	r
cracker	c	e	w	h	w	r	l	e	c
	k	f	o	r	x	q	u	y	d

దారి చూపండి

క్యారట్ లోపలి నుంచి గేటు బయటికి రావడానికి అక్కడ ఉన్న మూడు దారుల్లో నుండి ఏ దారిలో రావాలో దారి చూపండి.



అంకెలు కలపండి.. రంగులు వేయండి



సొమ్ము తీసుకుని చక్కబెట్టేశాడు

- ఎస్సీ కార్పొరేషన్‌లో వెలుగులోకి రూ.కోటి స్కాం
- జిల్లా కలెక్టర్‌కు నివేదిక ఇచ్చిన ఈడీ
- కుంభకోణానికి పాల్పడిన అధికారికి 'చైర్మన్' అండ



నెల్లూరులోని ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయం

నెల్లూరు(సెంట్రల్) : దీపం ఉండగానే ఇళ్లు చక్క బెట్టుకోవాలనే ప్రయత్నం చేశాడు గతంలో ఎస్సీ కార్పొరేషన్‌లో పనిచేసిన ఓ ఉన్నతాధికారి. రుణాల మంజూరుకోసం ఏర్పాటుచేసిన కమిటీ అప్రూవల్ లేకుండా అనర్హులకు యథేచ్ఛగా రుణాలిచ్చేశారు. రూ.కోటి స్కాంపై తాజాగా విచారణ చేపట్టిన అధికారి కలెక్టర్‌కు నివేదిక సమర్పించారు.

ఏం జరిగిందంటే..?

ఎస్సీ కార్పొరేషన్‌కు 2016–17 సంవత్సరానికి బ్యాంకులకు సంబంధం లేకుండా ఎన్ఎస్ఎఫ్‌డీసీ రుణాలు రూ.3 కోట్లు కేటాయించారు. 110 మంది లబ్ధిదారులకు రుణాలివ్వాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చాయి. జిల్లాలో ఐదు మంది ఉన్నతాధికారులతో కూడిన కమిటీ ఉంటుంది. ఈ కమిటీ అర్హులను గుర్తించి సంతకాలు చేసిన తర్వాత లబ్ధిదారులను రుణాలివ్వాలి. అయితే అప్పుడు ఈడీ (ఎఫ్ఏసీ)గా పనిచేసిన అధికారి కమిటీ అప్రూవల్ లేకుండా రూ.86 లక్షలు, మరో రూపంలో సుమారు రూ.14 లక్షల రుణాలు దరఖాస్తుదారుల్లో పలువురికి కేటాయించారు. దీనికి గానూ రుణగ్రహీత నుంచి భారీగానే వసూళ్లు చేసినట్లు సమాచారం. కార్పొరేషన్‌లో పనిచేసే ఇద్దరు సిబ్బంది రుణాలు తీసుకున్న వారికి ఉన్నతాధికారికి మధ్య వారధిగా వ్యవహించినట్లు తెలిసింది.

నివేదిక అందజేత

పలువురు దళిత నాయకులు పేదల దళితులకు దక్కాల్సిన నిధులు అర్హత లేని వారికి ఇచ్చారని ఆందోళన బాటపట్టారు. ఇటీవల కార్పొరేషన్ ఈడీగా బాధ్యతలు చేపట్టిన అంబేడ్కర్ దృష్టికి ఈ విషయం రావడంతో ఆయన పలు అంశాలపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టారు. దీంతో ఈ వ్యవహారం బయటకు వచ్చింది. దీనిపై వివరాలు సేకరించి జిల్లా కలెక్టర్‌కు ఇచ్చినట్లు సమాచారం.

ఆయన అండ చూసుకుని..

రుణాలిచ్చిన పాత అధికారికి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ జూపూడి ప్రభాకర్ అండదండలు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. గతంలో చైర్మన్ నెల్లూరుకు వచ్చినప్పుడల్లా ఖర్చులు అధికారే చూసుకునేవాడని, ఆర్అండ్‌బీ అతిథిగృహంలో కాకుండా ఖరీదైన హోటల్‌లో ఆయన్ను ఉంచి మర్యాదలు చేసేవారని చెబుతున్నారు. ఇప్పటికే ఈ వ్యవహారం నుంచి బయటపడేందుకు చైర్మన్ ద్వారా అధికారి ముమ్మరం ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది. ఈ క్రమంలోనే కార్యాలయంలో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాల రికార్డులను సైతం తొలగించినట్లు విమర్శలున్నాయి.

రాష్ట్రస్థాయి షాట్‌పుట్ పోటీలకు డక్కిలి విద్యార్థి



ప్రసాద్‌తో పీడీ జగదీష్

డక్కిలి(వెంకటగిరి) : అనంతపురం జిల్లాలో త్వరలో జరిగే రాష్ట్రస్థాయి షాట్‌పుట్ పోటీలకు డక్కిలి జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థి ఎన్.వెంకటప్రసాద్ (9వ తరగతి) ఎంపికయ్యాడు. రెండు రోజుల క్రితం నెల్లూరులో జరిగిన జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ మీట్‌లో ప్రసాద్ పాల్గొని జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచినట్లు శుక్రవారం పాఠశాల పీడీ జగదీష్ వెల్లడించారు. ప్రసాద్‌ను ఆయన, ఉపాధ్యాయులు అభినందించారు.

వృద్ధురాలిపై వరాహాల దాడి



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బీబీజాన్



బీబీజాన్‌పై దాడి చేస్తున్న పందులు

కావలి రూరల్ : వృద్ధురాలిపై వరాహాల గుంపు దాడిచేసి తీవ్రంగా గాయపరిచిన ఘటన కావలిలో శుక్రవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. పట్టణంలోని వైకుంఠపురం ప్రాంతానికి చెందిన షేక్ బీబీజాన్ అనే వృద్ధురాలు ఇళ్లల్లో పనులు చేసుకుని జీవిస్తోంది. శుక్రవారం ఉదయం అయ్యప్పస్వామి గుడి పక్క వీధిలో నడిచి వెళ్తుండగా ఓ పందుల గుంపు ఆమెపై దాడి చేసింది. రెండు పందులు ఆమెను రోడ్డుపై ఈడ్చుకుంటూ వెళ్లాయి. స్థానికులు గుర్తించి పందులను తరిమివేశారు. తీవ్రంగా గాయపడిన ఆమెను 108 వాహనంలో ఏరియా ఆస్పత్రికి తరలించారు. పందుల దాడిలో బీబీజాన్ వీపు, మొహంపై గాయాలయ్యాయి. బాధితురాలు కోలుకుంటోందని వైద్యులు తెలిపారు.

అంతర్జాతీయ పోటీలకు దివ్యాంగుడి ఎంపిక



తల్లిదండ్రులతో లక్ష్మయ్య (ఫైల్)

నాయుడుపేటటౌన్(సూళ్లూరుపేట) : నేపాల్ రాజధాని ఖాట్మాండ్‌లో అక్టోబర్ 28 నుంచి 30వ తేదీ వరకు నిర్వహించనున్న దివ్యాంగుల అంతర్జాతీయ పారా అథ్లెటిక్స్‌కు భారత్ తరపున ఆడేందుకు నాయుడుపేటకు చెందిన క్రీడాకారుడు మోమిడి లక్ష్మయ్య ఎంపికయ్యాడు. రైల్వే శాఖలో గూడూరులో ఎలక్ట్రికల్ విభాగంలో హెల్పర్‌గా లక్ష్మయ్య పనిచేస్తున్నారు. ఫిబ్రవరిలో హైదరాబాద్‌లోని జీఎంసీ బాలయోగి స్టేడియంలో జరిగిన పారా మాస్టర్ అథ్లెటిక్స్‌లో 100, 200 మీటర్ల ఈవెంట్లలో బంగారు పతాకాలను సాధించాడు. ఈ క్రమంలో ఎస్‌డబ్ల్యూఏఆర్‌సీ (సౌత్ వెస్ట్ ఆసియా అసోసియేషన్స్ రీజినల్ కంట్రీస్) సంస్థ ద్వారా ఖాట్మాండ్‌లో నిర్వహించనున్న పోటీలకు ఎంపికయ్యాడు.

సమాజ సేవకులను ప్రభుత్వాలు ప్రోత్సహించాలి

ప్రముఖ జానపద గేయకారుడు గోరేటి వెంకన్న

వెంకటాచలం(సర్వేపల్లి) : సమాజ సేవకులకు ప్రభుత్వాలు గుర్తింపు కలిగిన అవార్డులు అందజేసి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ప్రముఖ జానపద గేయకారుడు, ప్రజాకవి గోరేటి వెంకన్న అన్నారు. మండలంలోని గొలగమూడిలో ఉన్న విశాలాక్షి వృద్ధాశ్రమ ప్రాంగణంలో వేద సంస్కృత పాఠశాల నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా వృద్ధాశ్రమాన్ని సందర్శించి వృద్ధులతో మాట్లాడారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సంస్కృత భాషను పాశ్చాత్య దేశాల్లో గౌరవిస్తున్నారని తెలిపారు. వేద సంస్కృత పాఠశాలను ప్రారంభించి పేద విద్యార్థులకు చదువు చెప్పించాలనే ఆలోచన చేయడం అభినందనీయమన్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు, స్త్రీలు బాగున్న సమాజమే గొప్ప సమాజమన్నారు. దాతల సహకారంతో 126 మంది వృద్ధులకు సేవచేయడం ప్రశంసనీయమన్నారు. వృద్ధాశ్రమ నిర్వాహకుడు కె.రత్నం తదితరులు పాల్గొన్నారు.



వేద సంస్కృతి పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న గోరేటి వెంకన్న



వెంకన్నను సన్మానిస్తున్న దృశ్యం

ఆత్మీయ సన్మానం

నెల్లూరు(బృందావనం) : నెల్లూరులోని పురమందిరంలో శుక్రవారం రాత్రి కోసూరు రత్నం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విశాలాక్షి వృద్ధాశ్రమం 13వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గోరేటి వెంకన్నకు ఆత్మీయ పురస్కారాన్ని అందజేశారు. కార్యక్రమానికి 25కళాసంఘాల గౌరవ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోటల్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు అమరావతి కృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు. వెంకన్న మాట్లాడుతూ విలువలతో కూడిన జీవితం ప్రతి మనిషికి అవసరమఅన్నారు. తనకు 35 సంవత్సరాల క్రితం అర్థశాస్త్రం బోధించిన గురువు, దేశంలో రాజకీయ విలువలు కలిగిన అతికొద్ది మంది ప్రజాప్రతినిధుల్లో ఒకరైన సీపీఎం సీనియర్ నాయకులు జక్కా వెంకయ్య చేతుల మీదుగా అందుకున్న సన్మానంతో నాకు ఏ అవార్డులు, సన్మానాలు సమానం కావన్నారు. నెల్లూరుతో ఎంతో అనుబంధం ఉందని చెప్పుకొచ్చారు. ఉన్నతమైన విలువలతో జీవితాన్ని గడిపిన పుచ్చలపల్లి సుందరయ్యకు భారతరత్న పురస్కారం అందజేయాలన్నారు. జక్కా వెంకయ్య, షేక్ రియాజ్, పి.లిజిఫ్లొరెన్స్‌లను ఘనంగా సత్కరించారు. విమలాకృష్ణబృందంచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో ప్రముఖ కవి, సాహితీ విమర్శకుడు సీనియర్ జర్నలిస్ట్ బిక్కి కృష్ణ, నవలా రచయిత, సినీదర్శకుడు ప్రభాకర్‌జైని, గుండెవ్యాధి నిపుణులు డాక్టర్ సీహెచ్.శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

రైతులకు ఉపయోగపడే పనులు చేయాలి

ఓజిలి(సూళ్లూరుపేట): ఉపాధి హామీ పథకంలో గ్రామీణ ప్రాంతాల్లోని రైతులకు ఉపయోగపడే పనులను చేయాలని ఎన్ఆర్ ఈజీఎస్ రాష్ట్ర డైరెక్టర్ సురంద్రబాబు అన్నారు. ఓజిలి మండలంలోని రాచపాళెంలో ఫారంపాండ్స్, చెరువు పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కరువు మండలాల్లో వంద రోజుల పని దినాలను 150 రోజులకు పెంచామన్నారు. కూలీలకు బ్యాంకుల ద్వారా చెల్లింపులు చేస్తున్నామన్నారు. ఏపీఓ చిన్నయ్య, ఈసీ ఖలీల్‌బాషా పాల్గొన్నారు.

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు | శనివారం | ఆగస్టు | 19 | 2017
సాక్షి

ఆటబొమ్మల నుంచి అంతరిక్షం వరకు

- 60 ఏళ్ల ఘన చరిత్ర కలిగిన సిరామిక్ ఇన్‌స్టిట్యూట్
- తెలుగు రాష్ట్రాల్లో ఏకైక కళాశాల


గూడూరులోని సిరామిక్ ఇన్‌స్టిట్యూట్


గూడూరు:

చిన్న పిల్లలు ఆడుకునే బొమ్మల తయారీ నుంచి అంతరిక్ష పరిశోధనల్లో వాడే అనేక పరికరాల్లోనూ సిరామిక్ అంతర్లీనమవుతోంది. సిరామిక్ కోర్సుల ద్వారా విద్యార్థులకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో 60 ఏళ్ల క్రితం గూడూరులో సిరామిక్ ఇన్‌స్టిట్యూట్‌ను నెలకొల్పారు. తెలుగు రాష్ట్రాల్లో ఏకైక సిరామిక్ ఇన్‌స్టిట్యూట్ ఇదే కావడం విశేషం. స్వాతంత్య్రానికి ముందు 1935లో చెన్నైలో కళాశాల ప్రారంభమైంది. అనంతరం 1951లో గూడూరు ప్రాంతంలో సిరామిక్ పరిశ్రమ ఉండటంతో దానికి అనుసంధానంగా తీసుకొచ్చారు. అనంతరం 1957లో పాలిటెక్నిక్ కళాశాలను ఏర్పాటు చేయడంతో అనుసంధానం చేశారు. 1986లో సిరామిక్ కళాశాలను వేరు చేశారు. ఈ కోర్సు మూడున్నరేళ్లు, ఏడు సెమిస్టర్లలో పూర్తవుతుంది. ఏటా పదో తరగతిలో ఉత్తీర్ణులైన వారికి మొదటి సంవత్సరంలో 60 సీట్లు ఉన్నాయి. కళాశాలలో ఐదు అధ్యాపక పోస్టులు ఉండగా, ఇద్దరు మాత్రమే పర్మనెంట్ కాగా, మరో ఇద్దరు కాంట్రాక్ట్ ప్రాతిపదికన పనిచేస్తున్నారు. ప్రస్తుతం ఈ కళాశాలలో తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు.

అభివృద్ధి అంతంతమాత్రం

అధునాతన పరికరాలను ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడంతో అదే భవనం.. అదే పరికరాలతో నేటికీ కార్యకలాపాలు సాగిస్తోంది. తెలుగు రాష్ట్రాలకు ఉన్నది ఈ ఒక్క కళాశాలే అయినా, అభివృద్ధి చేయాలనే యోచన ప్రభుత్వానికి రావడంలేదు. కళాశాలకు అనుసంధానంగా గతంలో ఎలాంటి పరిశ్రమలనూ ఏర్పాటు చేయలేదు. ఈ కోర్సు అంతర్రాష్ట్రీయంగా గుర్తింపు పొందినా.. స్థానికంగా మాత్రం ఆ స్థాయి గుర్తింపు లభించడం లేదు. ప్రస్తుతం జిల్లాలోని బూదనం టోల్‌ప్లాజా సమీపంలో ఓ పరిశ్రమ మాత్రమే వెలిసింది.

త్వరగా స్థిరపడొచ్చు



ఈ కోర్సు చేయడం ద్వారా త్వరగా స్థిరపడవచ్చు. మా జిల్లా సరిహద్దులోనే సెగ్నో సిరామిక్స్ ఉంది. కోర్సు పూర్తి చేసుకుంటే వెంటనే జాయిన్ అయిపోవచ్చని చేరా. – షాబుద్దీన్, గుంటూరు

విదేశీ అవకాశాలు కూడా వస్తాయ్



కోర్సు పూర్తయితే మా ప్రాంతంలో ఉన్న సిరామిక్ ఫ్యాక్టరీలో ఉద్యోగం వస్తుంది. విదేశాల్లో కూడా పనిచేసే అవకాశాలున్నాయ్. – రాకేష్, ప్రకాశం జిల్లా

ఉద్యోగావకాశాలు ఎక్కువ



కోర్సు చేస్తే ఉద్యోగావకాశాలు మెండుగా లభిస్తాయి. ఈ కారణంగానే ఇక్కడికి వచ్చి కోర్సులో చేరా. – భరత్, నల్లగొండ

సీట్లు భర్తీ అవుతున్నాయ్



మూడేళ్ల క్రితం సీట్లు పూర్తయ్యేవి కాదు. ప్రస్తుతం సీట్లన్నీ భర్తీ అవుతున్నాయ్. ఈ ప్రాంతంలో విద్యార్థులకు అవగాహన రావడంతో కోర్సులో చేరుతున్నారు. – నరేంద్రనాథ్‌రెడ్డి, ప్రిన్సిపల్


ఇటుకల తయారీలో విద్యార్థులు


విశేషాలంకారంలో ఆదిలక్ష్మీదేవి


కమనీయంగా ఆదిలక్ష్మీదేవి ఆస్థానసేవ

రాపూరు:

జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో కొలువైన ఆదిలక్ష్మీదేవికి శుక్రవారం అభిషేకం, ఆస్థానసేవను నిర్వహించారు. శ్రావణమాస చివరి శుక్రవారాన్ని పురస్కరించుకొని అమ్మవారికి ఉదయం ఐదు గంటలకు సుప్రభాతసేవ, 5.30కు అభిషేకం, ఆరు గంటలకు పూలంగిసేవ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఆరు గంటలకు ఆదిలక్ష్మీదేవి ఉత్సవ విగ్రహన్ని పద్మపీఠంపై ఉంచి వివిధ పుష్పాలు, ఆభరణాలతో శోభాయమానంగా అలంకరించి మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ వేదపండితుల మంత్రోచ్చారణలతో అమ్మవారి ఆలయం చుట్టూ మూడు సార్లు క్షేత్రోత్సవాన్ని నిర్వహించారు. భక్తులు భారీగా తరలివచ్చి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఉభయకర్తలుగా శశిస్వామి, సాయికుమారి వ్యవహరించారు.

పల్లెల్లో నిర్మాణాలకు నుడా ఆంక్షలు

- ఇక నుంచి అనుమతి తప్పనిసరి
- ప్రజలకు మున్ముందు ప్రదక్షిణలే



నుడా పరిధిలోని ప్రాంతాలు


నెల్లూరు కార్పొరేషన్ కార్యాలయం

కావలి:

గ్రామాల్లో ఇళ్లు నిర్మించుకోవాలంటే ఇక పల్లె వాసులు చుక్కలను చూడాల్సిందే. ఇప్పటివరకు ఉన్న నిబంధనలను మరింత కఠినం చేసి నుడాకే పెత్తనం అప్పగించారు. ఫలితంగా గ్రామాల్లో ఇష్టానుసారంగా ఇళ్లు కట్టుకోవడానికి వీల్లేదు. నెల్లూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (నుడా) అనుమతి తీసుకోవాల్సిందే. ఈ నిబంధన జిల్లాలో ఉత్తరం వైపు ప్రకాశం జిల్లా సరిహద్దులో ఉన్న కావలి రూరల్ మండలం రుద్రకోట నుంచి దక్షిణం వైపు తమిళనాడు రాష్ట్ర సరిహద్దులో ఉన్న తడ మండలం పూడి వరకు నుడా పరిధిలో ఉన్న 145 గ్రామాలకు వర్తిస్తుంది. ఇంటి నిర్మాణాలకే కాకుండా భవన నిర్మాణాలు.. లేఅవుట్లకు కూడా తప్పనిసరి. ఇప్పటికే జిల్లాలోని అన్ని గ్రామాల్లో నివాసాలను జియో ట్యాగింగ్ ద్వారా కంప్యూటరీకరిస్తున్న ప్రభుత్వం భారీగా ఇంటి పన్నులు బాదడానికి రంగం సిద్ధం చేస్తోంది. ఫలితంగా 145 గ్రామాల ప్రజలు ముచ్చటపడి ఇల్లు కట్టుకోవాలంటే నుడా చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సిందే.

ఆన్‌లైన్ ద్వారా నుడాకు దరఖాస్తు

గ్రామాల్లో అనుమతుల్లేకుండా ఇళ్ల నిర్మాణాలు చేసినా, లేఅవుట్లు వేసినా గ్రామ పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేస్తారు. అనుమతుల్లేని స్థలాల్లో ఇంటి ప్లాన్లు వేసిన లైసెన్స్ ఇంజినీర్లపైనా చర్యలు తీసుకుంటారు. నుడానే ప్లాన్లు గీసే ఇంజినీర్లకు లైసెన్సులు మంజూరు చేయనుంది. ప్లాన్‌ను ఆన్‌లైన్ ద్వారా నుడాకు దరఖాస్తు చేసుకోవాలి.

- పంచాయతీల్లో ఇంటి ప్లాన్ దాఖలు చేయగానే లైసెన్స్‌డ్ ఇంజినీర్లు ప్రభుత్వానిదా.. ప్రైవేట్‌దా.. నివాసయోగ్యమైన స్థలమా, వ్యాపార స్థలమా.. వ్యవసాయ భూమా, పారిశ్రామిక ప్రాంత భూమా నని విచారించాలి. అనంతరం భవన నిర్మాణానికి అనుమతులు కోరిన వారు సదరు స్థలానికి ఎలా హక్కుదారులయ్యారో సంబంధింత డాక్యుమెంట్లను జతచేయాలి.
- స్థలానికి ఉన్న రోడ్లు, వాటి కొలతలను పొందుపర్చాలి. 300 చదరపు మీటర్లలోపు విస్తీర్ణంలో ఉన్న ఇంటి నిర్మాణానికి భవనం ఎత్తు 10 మీటర్లకు మించకూడదు. సంబంధిత పత్రాలను ఆన్‌లైన్లో అప్‌లోడ్ చేయగానే నుడా ఆదేశాలకు లోబడి సంబంధిత పంచాయతీ కార్యదర్శి అనుమతులను మంజూరు చేస్తారు.
- 300 చదరపు మీటర్లపైన ఉన్న స్థలంలో నిర్మాణాలు చేయాలంటే నేరుగా నుడానే అనుమతులివ్వాలి. ఒక్క నివాస గృహాలే కాకుండా వ్యాపార సంస్థలకు చెందిన భవనాలు, కొత్తగా వేసి అమ్మకాలు చేసే రియల్ ఎస్టేట్ లేఅవుట్లు, పరిశ్రమలు సైతం అనుమతులు పొందాల్సిందే. పాత లేఅవుట్లో నిర్మాణానికి ప్లాట్ నంబర్, లే అవుట్ నంబర్, సర్వే నంబర్, వీధి పేరు, ప్రాంతం పేరును పొందుపర్చాలి. దస్తావేజుల ప్రకారం స్థల విస్తీర్ణం, ప్లాన్ ప్రకారం స్థల వైశాల్యం, వినియోగించని స్థలం, దస్తావేజుల నంబర్, సంవత్సరం, తేదీ, సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ పేరు, డాక్యుమెంట్లను అమ్మిన వ్యక్తి, కొన్న వ్యక్తి.. ఇలా వివరాలను పొందుపర్చాలి.

మాస్టర్ ప్లాన్ లేదు.. ప్లాన్ అప్రూవల్‌కు సాఫ్ట్‌వేరే లేదు

నెల్లూరు, చిత్తూరు జిల్లాల పరిధిలో నుడా 1644.17 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉంది. జిల్లాలోని 19 మండలాల పరిధిలో ఉన్న 145 గ్రామాలతో పాటు నెల్లూరు కార్పొరేషన్, కావలి, గూడూరు, సూళ్లూరుపేట మున్సిపాల్టీలు, నాయుడుపేట నగర పంచాయితీలు ఉన్నాయి. చిత్తూరు జిల్లాలోని సత్యవేడు, వరదయ్యపాలెం మండలాల్లోని 11 గ్రామాలూ ఉన్నాయి. అయితే ఇప్పటి వరకు నుడాకు మాస్టర్‌ప్లానే లేదు. వాస్తవానికి మాస్టర్ ప్లాన్‌లో నివాస ప్రాంతాలు, రోడ్లు, ఖాళీ ప్రదేశాలు, నిర్దిష్టమైన కొలతలు, ప్రభుత్వ, ప్రైవేట్ భూములు, పారిశ్రామిక ప్రాంతాలు ఉంటాయి. ప్రణాళికబద్ధంగా పట్టణీకరణ, ప్రజలకు మెరుగైన వసతులతో పాటు పర్యావరణాన్ని వృద్ధి చేయడం నుడా లక్ష్యం. నివాసయోగ్య ప్రాంతాలుగా ప్రైవేట్, ప్రభుత్వ భూములను అభివృద్ధి చేయడం ద్వారా పట్టణీకరణకు సరికొత్త సొగసులు అద్దాలనేది లక్ష్యం. పారిశ్రామికీకరణకు దోహదపడి ఉపాధి అవకాశాల కల్పించాలి. ఇవన్నీ జరగాలంటే మాస్టర్‌ప్లాన్ తప్పనిసరి. అయితే ప్రక్రియను ఇప్పటికీ మొదలుపెట్టలేదు. ఓ కన్సల్టెన్సీకి మాస్టర్‌ప్లాన్ రూపొందించే పనిని అప్పగించాలని యత్నాలు చేయగా, వారు రూ.ఆరు కోట్లు అడిగారు. నుడా మాస్టర్‌ప్లాన్ సిద్ధం చేసిన తర్వాత కొలతలు, హద్దుల్లో స్పష్టత వస్తుంది. ఇక ప్లాన్‌ను ఆన్‌లైన్లో అప్‌లోడ్ చేసుకోవాలనేది మరో నిబంధన. అయితే అసలు నుడా వద్ద సాఫ్ట్‌వేర్ నేటికీ సిద్ధంగా లేదు. వీటిని సిద్ధం చేయకుండానే పల్లెల్లో ఇళ్లు, భవనాలను నిర్మించుకోవాలంటే అనుమతులు తప్పనిసరనే నిబంధనతో అయోమయం నెలకొంది.

పెత్తనమంతా నుడాదే..

అసలు నుడా పరిధిలో ఉన్న గ్రామాల్లో రాబోయే ఏడాదిన్నర కాలంలో ఏమి పనులు చేస్తారో బాధ్యులకే తెలియదు. జిల్లాలోని 145 గ్రామాల్లో ఒక్క చోటైనా ప్రజలకు ఉపయోగపడే బృహత్తరమైన పథకాన్ని అమలు చేస్తామని కూడా చెప్పలేదు. అయితే అన్ని గ్రామాలను తన గుప్పెట్లోకి తెచ్చుకొని పెత్తనం చేసేలా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం గమనార్హం. నుడా ద్వారా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఏ మేలు జరగకపోగా, నిబంధనల పేరుతో అడుగడుగునా అడ్డంకులు సృష్టించే పరిస్థితులు నెలకొన్నాయి.


నెల్లూరు పట్టణ విద్యుత్ కార్యాలయం

నుడా పరిధిలోని గ్రామాలు

- కావలి: గౌరవరం, ఆనెమడుగు, రుద్రకోట
- జలదంకి: జమ్మలపాళెం
- బోగోలు: బిట్రగుంట, బోగోలు, అల్లిమడుగు, కోవూరుపల్లి
- దగదర్తి: దామవరం, అనంతవరం, కేకే గుంట, ఉలవపాళ్ల
- అల్లూరు: బట్రకాగొల్లు, నార్త్ ఆములూరు
- కొడవలూరు: బొడ్డువారిపాలెం, కొత్తవంగల్లు, గండవరం, యల్లాయపాళెం, అల్లూరుపాడు, నార్త్ రాజుపాళెం, రామన్నపాళెం, మానేగుంటపాడు, కొడవలూరు, గుండలమ్మపాళెం, తలమంచి
- కోవూరు: కోవూరు, లేగుంటపాడు, పాటూరు, గంగవరం, పోతిరెడ్డిపాళెం, పడుగుపాడు, ఇనమడుగు
- నెల్లూరు: దేవరపాళెం, అక్కచెరువుపాడు, మన్నవరప్పాడు, ఆమంచర్ల, దొంతాలి, కాకుపల్లి - 1, కాకుపల్లి - 2, పెనుబర్తి
- తోటపల్లిగూడూరు: చిన్నచెరుకూరు, వరిగొండ
- ముత్తుకూరు: పిడతాపోలూరు, బ్రహ్మదేవి, సర్వేపల్లి - 5, ఆముదలపాడు, వల్లూరు, పైనాంపురం, నేలటూరు, మామిడిపూడి, వల్లూరు కండ్రిగ, మోళ్లూరు, నారికేళ్లపల్లి, ఈపూరు -1 బీ, ముత్తుకూరు, కృష్ణపట్నం
- వెంకటాచలం: కుంకుంపూడి, కసుమూరు, కందలపాడు, అనికేపల్లి, నాగులవరం, కాకుటూరు, కనుపూరు - 1, కనుపూరు - 2, ఇడిమిపల్లి, సర్వేపల్లి - 1, కాంతిపల్లి, సర్వేపల్లి - 2, సర్వేపల్లి - 3, సర్వేపల్లి - 4, పుంజులూరుపాడు
- మనుబోలు: చెరుకుమూడి, ముద్దిమూడి, బండేపల్లి, అనుపల్లిపాడు, మనుబోలు, పేడూరు, కాగితాలపూరు, వెంకన్నపాళెం, గురువిందపూడి
- గూడూరు: గూడూరు తూర్పు, నేలటూరు
- చిల్లకూరు: చిల్లకూరు, తీపనూరు, ఓడూరు, బూదనం, నెలబల్లి, కడివేడు, ముత్యాలపాడు, నెక్కలకాలువ
- ఓజిలి: పెద్దపరియ, రాచపాళెం, పినపెరియపాడు, జోష్యులవారికండ్రిగ, రాజుపాళెం, వాకాటివారి కండ్రిగ, కొత్తపేట, వెంకటరెడ్డిపాళెం
- నాయుడుపేట: తిమ్మాజీకండ్రిగ (పల్లి), వడ్డిగుంట కండ్రిగ, జువ్వలపాళెం, కారుమంచివారిపల్లి, పాడూరు, వెన్నమల, మర్లపల్లి, అయ్యపరెడ్డిపాళెం, కల్లిపేడు, పండ్లూరు
- దొరవారిసత్రం: నెలబల్లి, ఏకొల్లు, తల్లంపాడు, బురదమడుగు, మావిళ్లపాడు, నేలపట్టు, అక్కరపాక, మేలుపాక, అయ్యపాళెం, మినుమలమూడి
- సూళ్లూరుపేట: నాదెళ్లవారికండ్రిగ, నూకలపాళెం, సర్వారెడ్డి కండ్రిగ, కోటపోలూరు, సామంతమల్లాం, ఆబాక, జంగాలపల్లి, కొమ్మినేనిపల్లి, మన్నేముత్తేరి, పందలగుంట, దేగలపాళెం, గోపాలరెడ్డిపాళెం, కుదిరి, కుదిరి కండ్రిగ, కుదురు చెరువు నరసింహుని గుంట
- తడ: కాదలూరు, వెండ్లూరుపాడు, మాంబట్టు, కొండూరు, పులివేంద్ర, అక్కంపేట, గొల్లలమాలువు, గ్రద్ధగుంట, అండగుండల, తడ కండ్రిగ, తడ, పూడి




కల్పవృక్ష వాహన సేవలో వెంకయ్యస్వామి

వెంకయ్యస్వామి ఆరాధనోత్సవాలు ప్రారంభం

గొలగమూడి(వెంకటాచలం):

వెంకటాచలం మండలం గొలగమూడిలోని భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి 35వ ఆరాధన మహోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం నిత్యపూజ అనంతరం గణపతి పూజ, స్వస్తివాచనం, అంకురార్పణ, దీక్షావస్త్రధారణ, కంకణధారణ, కలశస్థాపన, శిఖర సంప్రోక్షణతో ఆరాధనోత్సవాలను ప్రారంభించారు. ఉత్సవాల్లో భాగంగా తొలిరోజు సర్వభూపాల వాహనంపై వెంకయ్యస్వామిని ఆశీనులు చేసి ప్రత్యేక పుష్పాలంకరణ చేశారు. మేళతాళాలు, మంగళవాయిద్యాలతో గ్రామంలోని అన్ని వీధుల్లో ఉత్సవం నిర్వహించారు. భక్తులు పాల్గొని ఓం నారాయణ.. ఆది నారాయణ అంటూ భజనలు చేశారు. గ్రామంలోని మహిళలు కొబ్బరికాయలు కొట్టి స్వామివారిని దర్శించుకున్నారు. సర్వభూపాల వాహనసేవకు గొలగమూడి గ్రామస్తులు ఉభయకర్తలుగా వ్యవహరించారు. ఆశ్రమ ఈఓ బాలసుబ్రహ్మణ్యం పర్యవేక్షించారు.

వేడుకగా కల్పవృక్ష వాహనసేవ

కల్పవృక్ష వాహనసేవను శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. అనంతరం కళాదీప్తి డ్యాన్స్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో వెంకయ్యస్వామి విద్యాలయ చిన్నారులు శాస్త్రీయ నృత్యప్రదర్శనలతో అలరించారు.

ఆరాధనోత్సవాల్లో నేడు

వెంకయ్యస్వామి ఆరాధనోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం హనుమంతసేవను నిర్వహించనున్నారు. రాత్రి 9 గంటలకు చంద్రప్రభ వాహనసేవ జరగనుంది.


చిన్నారుల కోలాట ప్రదర్శన